ఆంధ్రజ్యోతి
కర్నూలు 16
ఆదివారం 27 ఆగస్టు 2017

జోరు వాన



రాజోలి ఆనకట్ట వద్ద ఉధృతి

జిల్లాలో శుక్ర, శనివారాల్లో భారీ వర్షం కురిసింది. అత్యధికంగా అవుకులో 20 సెం.మీ, చాగలమర్రిలో 15 సెం.మీ. వర్షం కురిసింది. నల్లమల తీర గ్రామాల్లోని వంకలు, వాగులు ఉధృతంగా ప్రవహించాయి. చెరువులకు నీరు చేరడంతో స్వల్పకాలిక పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. చాగలమర్రి, రుద్రవరం తదితర మండలాల్లో వరి, మొక్కజొన్న తదితర పంటలు నీట మునగడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈ సీజన్‌లో తొలిసారి రాజోలి ఆనకట్ట పొర్లి ప్రవహించింది. 16

అప్రమత్తంగా ఉండండి

జిల్లాకు భారీ వర్ష సూచన

కలెక్టర్ సత్యనారాయణ 14



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జేసీ, ఎస్పీ

- ఇప్పుడు రికార్డు స్థాయిలో 79.13 శాతం.. నాడు ఇద్దరు, నేడు 15 మంది పోటీ
- ఉత్కంఠ రేపుతున్న నేటి ఉప ఎన్నికలో 79.13 శాతం పోలింగ్ 7
- రేపు పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్.. ఏర్పాట్లు చేసిన ఎన్నికల అధికారులు

అప్పుడు 36.42 మాత్రమే

తొలి ఉప ఎన్నిక పోలింగ్ శాతమిది



1959లో నంద్యాల ఉప ఎన్నిక వచ్చింది. ఇద్దరే పోటీ చేశారు. అప్పుడు నా వయస్సు సుమారు 24 ఏళ్లు. తొలిసారి ఓటు వేశాను. ఆనాడు ఇంత హడావిడి లేదు. ఎవరు పోటీ చేశారో చాలా మందికి తెలియదు. పోటీ చేసిన అభ్యర్థులను కూడా చాలా మంది చూడలేదు.

- బీజే మార్క్(82), నంద్యాల

పకడ్బందీగా నిర్వహించాలి

- అనుమతి పత్రాలు ఉంటేనే లెక్కింపు గదిలోకి..
- ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకూడదు 6
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్ ఆదేశం
- కలెక్టర్, ఎస్పీ, ఆర్వోతో వీడియోకాన్ఫరెన్స్

జయ గణనాయకా..!



నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ కల్యాణమండపంలోని రత్న గణపతి

గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వినాయకచవితిని పురస్కరించుకుని విగ్రహాలు నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. కర్నూలు, ఆదోని, నంద్యాల తదితర పట్టణాల్లో వివిధ రూపాల్లో ఉన్న గణనాథులు ఆకట్టుకుంటున్నారు. శ్రీశైలంలో మృత్తికా గణపతికి పూజలు చేశారు. కర్నూలులో సెప్టెంబరు 2న నిమజ్జనోత్సవం ఉంటుంది.

వివరాలు 14లో..
మరిన్ని ఫొటోలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

నిమజ్జనానికి నీరివ్వలేం

7

చేతులెత్తేసిన జలవనరులశాఖ

కేసీకి నీరివ్వాలని ప్రభుత్వానికి లేఖ

తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్ర బాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



భారీ జెండాలతో అట్టహాసంగా...

వేర్వేరు ఘటనల్లో
విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

జిల్లాలో వేర్వేరు ఘటనల్లో విద్యుదాఘాతానికి ముగ్గురు బలయ్యారు. పత్తికొండ మండలంలో ఓ మహి ళ నీళ్ల మోటర్ ఆన్‌చేయబోయి షాక్‌కు గురై చనిపో యింది. శిరువెళ్ల మండలంలో పొలంలో మోటార్ వేసేం దుకు వెళ్లి మరొకరు, చిప్పగిరి మండలంలో తెగిపడిన విద్యుత్ వైరు తగిలి ఇంకొకరు మృత్యువాతపడ్డారు.

పత్తికొండటౌన్: వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న ఓ వివాహిత ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందారు. ఈ సంఘటన పత్తికొండ మం డలంలో జరిగింది. దేవనబండ గ్రామానికి చెందిన మల్లిక (27) ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చారు. అనంతరం కొళాయికి నీళ్లు వస్తున్నాయని మోటర్ ఆన్‌చేయడంతో విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆదోని ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. మల్లికకు భర్త శ్రీనివాసులు, ఇద్దరు పిల్లలు ఉన్నారు.


కుమ్మరి ప్రసాద్ (ఫైల్)

శిరివెళ్ల మండలంలో..

శిరివెళ్ల మండలం గంగవరానికి చెందిన కుమ్మరి ప్రసాద్ (18) విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. వరి పొలంలో మోటార్ వేసేందుకు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో వెళ్లాడు. రెండు రోజులుగా వర్షం కురుస్తుండటంతో మోటర్ స్విచ్ ఆన్ చేయడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. ప్రసాద్ పది వరకు చదువుకొని తండ్రికి వ్యవసాయ పనుల్లో చేదోడుగా ఉండేవాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందటంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడి తండ్రి ధనుంజయుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

చిప్పగిరి మండలంలో..

చిప్పగిరి: మండల పరిధిలోని నగరడోన గ్రామానికి చెందిన నాగేష్, రత్నమ్మల కుమారుడు రఘు (23) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గాదిలింగ అనే రైతు పొలంలో కొత్తగా వేసిన బోరుకు రఘు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి తన పొలానికి బయల్దేరాడు. మార్గ మధ్యంలో పక్కనే తెగిపోయిన విద్యుత్ తీగ తగిలి షాక్‌కు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ మస్తాన్‌వలి ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ మస్తాన్‌వలీ శుక్రవారం తెలిపారు.


విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రఘు

రైలు కింద పడి ప్లంబర్ ఆత్మహత్య

కర్నూలు: నగరంలో నేతాజీ థియేటర్ సమీపంలో రైలు కింద పడి సల్కాపురం హరి(35) ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఉన్న వివరాల ఆధారంగా బంధువులకు సమాచారం ఇచ్చారు. బుధవారపేటకు చెందిన హరి ప్లంబర్‌గా పనిచేసేవాడు. కొద్దికాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. కల్లుకు బానిసయ్యాడు. జీవితం పై విరక్తిచెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హరికి భార్య లక్ష్మీదేవి, కూతురు, ముగ్గురు కుమారులు ఉన్నారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పేకాటరాయుళ్ల అరెస్టు..
రూ.1.54 లక్షలు స్వాధీనం


పేకాటరాయుళ్లతో ఎస్‌ఐలు, పోలీసులు

చాగలమర్రి: మండల కేంద్రంలోని చింతలచెరువు గ్రామ రహదారిలోని ఓ ఇంటిపై దాడి చేసి 14 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.1.54 లక్షలను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. దాడుల్లో ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి, సీఐ దస్తగిరిబాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో
పండుగలు జరుపుకోండి: ఎస్పీ

కర్నూలు: గణేష్ నిమజ్జనం, బక్రీదు పండుగలను ప్రశాం త వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ గోపినాథ్ జెట్టి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహా ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు పోలీసులు అమలు చేసే నిబంధనలు, సూచనలు పాటించి సహకరించాలన్నారు. విగ్రహ మంట పాల దగ్గర విద్యుత్తు అలంకరణలో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ట్రాఫిక్‌కు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విగ్రహాలను చూడటానికి వచ్చే మహి ళలకు, భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. నిమజ్జనానికి అన్ని శాఖల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు, వెలుగోడు, ఆత్మకూరు లో 27న నిమజ్జనం జరుగుతుందన్నారు. బనగానపల్లెలో 28న, ఆదోని, నంద్యాలలో 29న నిమజ్జనం జరుగుతుం దన్నారు. సెప్టెంబర్ 2న కర్నూలులో నిమజ్జనం జరుగు తోందని, అదే రోజు బక్రీద్ పండుగ ఉంటుందన్నారు. ఇరువర్గాల మనోభావాలు దెబ్బ తినకుండా ప్రజలంతా కలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జన ఘాట్లకు చిన్న పిల్లలు, వృద్ధులు, మద్యం తాగి వచ్చిన వారిని దూరంగా ఉంచాలన్నారు. నంద్యాల, ఆదోని ప్రాంతాలలో నిమజ్జనానికి ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ప్రార్థన మందిరాల దగ్గర లౌడ్ స్పీకర్లు, డ్యాన్సులతో ఇతరులకు ఇబ్బంది కలిగించరాదన్నారు. 9 రోజుల పాటు విగ్రహాల దగ్గర 24 గంటలు ఒక వ్యక్తి ఉండి పర్యవేక్షించుకునే బాధ్యత విగ్రహ నిర్వాహకులదేన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు పి.షేక్ షావలి, ఐ.వెంకటేష్, డీఎస్పీలు జె.బాబు ప్రసాద్, డివి రమణమూర్తి, సిఐలు ములకన్న, క్రిష్ణయ్య, డేగల ప్రభాకర్, నాగారాజారావు ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

అభిరుచి మధుపై హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

నంద్యాల (నూనెపల్లె): టీడీపీ నాయకుడు అభిరుచి మధుపై జరిగిన హత్యాయత్నాం కేసులో పోలీసులు ముగ్గుర్ని అరెస్టు చేశారు. గురువారం నంద్యాలలోని సూరజ్ హోటల్ సమీపంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి, అనుచరులు టీడీపీ నాయకుడు అభిరుచి మధుపై దాడి, హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అభిరుచి మధు ఫిర్యాదు మేరకు స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డితో పాటు ఎనిమిది మందిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ఏ-3 నిందితుడు ఆదిరెడ్డి, ఏ-6 నిందితుడు జాకీర్ ఉసేన్, ఏ-8 నిందితుడు చంద్రాయుడును శుక్రవారం రాత్రి టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. మిగతా నిందితులను కూడా అరెస్టు చేస్తామని టూటౌన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.


అరెస్టయిన నిందితులు

'సీఎంకు మంచి బుద్ధి ప్రసాదించండి'

నంద్యాల (ఎడ్యుకేషన్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు వినాయ కునికి వినతిపత్రం అందజేశారు. శనివారం మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రుడు మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ లను చంద్రబాబునాయుడు ఏ ఒక్కటీ నెరవేర్చలేదని అ న్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాల ర్‌షిప్‌ను విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్ర భుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రియాజ్, మోహన్, నాగేష్, అలి, రమణారెడ్డి, నాయక్ పాల్గొన్నారు.

మహానంది మండలంలో 7 సెం.మీ వర్షం

● నీట మునిగిన పంటలు ● చెరువులో చేరిన వరద నీరు

నంద్యాల టౌన్: మహానంది మండలంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షంతో కాలువలు, వంకలు పోటెత్తాయి. నల్లమల అడవుల్లో కురిసిన భారీ వర్షంవల్ల పాలేరు వంక పూర్తి స్థాయి వరదనీటితో ప్రవహిం చింది. గత రెండు రోజులుగా మహానంది మండలంలో 7 సెంటీమీటర్ల వర్షం కురిసిం ది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు కురిసి వర్షాల్లో భారీ వర్షంగా నమోదైంది. పాలేరు వంక పరిసర ప్రాంతంతోపాటు ఇతర ప్రాం తాలు వరద నీటిలో మునిగాయి. కాలువల ద్వారా వచ్చిన వర్షపు నీటితో చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మహానంది మండలంలో కురిసిన భారీ వర్షం వల్ల పాలేరు వంక, సన్యాసి వంక, దోరివంక, పిల్లకాలువ, ఇంజుమాని వంక లు, రాళ్ల వంకలు పొంగిపొర్లాయి. అత్యధికంగా మండలంలో సాగు చేసిన వరి, పసుపు, అరటి, మొక్కజొన్న, మినుము పంటలు నీట మునిగాయి. మహానంది మండల పరిధిలోని మొక్కజొన్న 1200 ఎకరాలు, పసుపు 2 వేల ఎకరాలు, అరటి 4 వేల ఎకరాలకుపైగా నీటిలో మునిగాయి. మినుము 70 ఎక రాలు వరద నీటితో మునిగాయి. దీంతో మినుము, మొక్కజొన్న, అరటి పంటలు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడింది.



చెరువులో జలకళ

చెరువుల్లో జలకళ: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వల్ల మండలంలోని చెరువులు జలకళ సంతరించుకున్నాయి. దీంతో రైతుల్లో ఆనందం నెలకొన్నది. ఇంత వరకు చుక్కనీరు లేని చెరువులు సగానికిపైగా నిండాయి. మండలంలోని తమ్మడపల్లె, బొల్లవరం, గోపవరం, నందిపల్లె, పుట్టుపల్లె, గొల్లవాని కుంట చెరువులు సగానికిపైగా నిండాయి.



భారీ వర్షంతో చెరువులకు జలకళ

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వల్ల చెరువుల్లోకి వర్షపు నీరు చేరుతున్నది. చెరువులకు సగానికి పైగా నీరు రావడంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. బోరుబావుల్లో నీటి మట్టం పెరిగి బోరు, బావుల్లో సాగుకు అనుకూలంగా ఉంటుంది.

- నాగరాజు, రైతు

చాలా సంతోషంగా ఉంది

ఈ సంవత్సరంలో కురిసిన వర్షాల్లో ఇది భారీ వర్షం. ఈ వర్షం వల్ల చెరువుల్లో నీరు చేరడంతో పాటు, బోరు, బావుల్లో నీటి మట్టం పెరుగుతోంది. ఇంకొక్క వర్షం పడితే చెరువులు నిండుతాయి.

- దస్తగిరి, రైతు



29న గణేష్ నిమజ్జనం

గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు, భద్రత

నిమజ్జన ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి



సమీక్షిస్తున్న ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి

నంద్యాల: గణేష్ విగ్రహాలు ఈ నెల 29వ తేదీన నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివా రం ఆర్డీవో కార్యాలయంలో గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులతో స మీక్ష నిర్వహించారు. ఆర్డీవో రాంసు దర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఎస్పీ రవిప్రకాశ్, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయ ణరావు, కేసీ కెనాల్ డీఈ చిన్నపురెడ్డి, ట్రాన్స్‌కో ఏడీఈ నాగరాజు, ఎక్సైజ్ శాఖ సీఐ జయరామ్ నాయుడు, ఎస్‌కే పయాజుద్దీన్, ఎంవీఐ రమణ, ఆర్‌అండ్‌బీ ఈఈ రాజేంద్ర య్య, నంద్యాల, ఆళ్లగడ్డ ఎంపీడీవోలు, తహ సీల్దార్లు పాల్గొన్నారు. ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని అన్నా రు. గణేష్ ఘాట్ వద్ద 29వ తేదీ ఉదయం 11 గంటలకు మొదటి విగ్రహం నిమజ్జనం చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు ని మజ్జనానికి అనువుగా క్రైన్ ఏర్పాటుకు చర్య లు తీసుకోవాలని, అందుకు తగ్గట్టుగా చెరువు కట్ట వద్ద పనులు చేయాలని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు 12 మంది గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని, ఆర్‌అండ్‌బీ అధి కారులు బారికేట్లు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శానిటేషన్, దీపాల ఏర్పాటు, తాగునీరు, నిమజ్జన ప్రాం తంలో షామియానాలు ఏర్పాటు చేయాల న్నారు. ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సు లను నిమజ్జనం వద్ద ఎలాంటి ఆటంకం లేకుండా సిబ్బందిని ఉంచి చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికా రులు ఫైరింజన్లు సిద్ధంగా ఉంచి సిబ్బందితో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ట్రాన్స్ కో అధికారులు వినాయక ఘాట్ వద్ద ఏర్పా టు చేయాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో రెవెన్యూ సిబ్బంది ఉండి పరిశీలించేలా తహసీల్దార్లు చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. ఇన్‌చార్జి డీఎస్పీ రవిప్రకాశ్ మాట్లాడుతూ ప్రశాంత వాతావర ణంలో నిమజ్జన ఉత్సవం జరిగేలా భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు నెరవాటి అమర్‌నాథ్, అలువాల సత్యనారాయణ, నిమ్మకాయల సుధాకర్, కె.మాదవరావు, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

నంద్యాల పెద్దమార్కెట్‌లో కూరగాయల ధరలు

బంగాళాదుంప	20
క్యాబేజీ	30
క్యారెట్	50
పచ్చిమిర్చి	30
బీన్స్	40
కాకరకాయలు	40
బెండకాయలు	20
బీట్రూట్	50
వంకాయలు	50
టమోటాలు	30
దొండకాయలు	20
మట్టికాయలు	30
చిక్కుడుకాయలు	30
బీరకాయలు	30
ముల్లంగి	50
ఉల్లిగడ్డలు	30

నంద్యాలలో సినిమాలు..

ప్రతాప్	: నేనే రాజు నేనే మంత్రి
మినీ ప్రతాప్	: ఫిదా
సంగీత్	: గ్రీన్‌కార్డు
రామనాథ్	: గౌతమ్‌నంద
అభిరామ్	: వాసుకి
నిధి	: మాయామహల్
ఖలీల్	: లై
రాజ్	: దండుపాళెం -2

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి'

బండిఆత్మకూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాల ని రేంజ్ అధికారి ప్రవీణ్ సూచించారు. శనివా రం మండలంలో సంతజూటూరు హైస్కూల్ లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజ్ అ ధికారి మాట్లాడుతూ భావితరాల కోసం మొ క్కలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంలో డ్యాన్స్‌లు నిషేధం

నంద్యాల టౌన్: మహానంది మండలం లో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జన కార్యక్ర మంలో రికార్డు డ్యాన్స్‌లు నిషేధించినట్లు ఎస్ఐ పెద్దయ్యనాయుడు తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో వినాయక నిమజ్జనంపై గ్రా మస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో ప్రతిష్ఠించిన 62 వినాయక విగ్రహాలు సాయంత్రం 6 గంటల్లోగా నిమజ్జనం చేయా లన్నారు. తెలుగుగంగలో నీరు లేనందున గ్రా మాల్లో అనుకూలతను బట్టి నిమజ్జనం చే యాలన్నారు. విద్యుత్ సమస్యలు లేకుండా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వినా యక నిమజ్జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాణ్యం: మండలంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాల నిమజ్జనానికి మూడు రోజులే వ్యవధి కేటాయించినట్లు ఎస్ఐ చిరం జీవి శనివారం తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌తో పాటు ఓట్ల లెక్కింపు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటల్లోగా మండలంలో ప్ర తిష్ఠించిన 64 వినాయక విగ్రహాలను నిమ జ్జనం చేయాలన్నారు.

ఉత్సవాలు సమయంలో ఏదైనా సంఘటనలు చోటుచేసుకుంటే పొల్గొనిటికి ఉంటుందన్నారు. ఈ సంద కమిటీ నిర్వాహ కులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వ హించుకోవాలని కోరారు.

బాలరాజు మృతికి ఏరాసే కారణం

జడ్పీటీసీ నారాయణమ్మ

పాణ్యం: గడివేముల జడ్పీటీసీ బాల రాజు మృతికి పరోక్షంగా టీడీపీ ఇన్‌చార్జి ఏరాసు ప్రతాపరెడ్డి కారణమని పాణ్యం జడ్పీ టీసీ నారాయణమ్మ శనివారం ఒక ప్రకటన లో ఆరోపించారు. జడ్పీటీసీగా బాలరాజు గె లుపొంది మూడేళ్లయినా ఒక్క పని కూడా ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై గుండె పోటుతో మృతి చెందారన్నారు. పార్టీ, ప్రభు త్వ కార్యక్రమాల్లో జడ్పీటీసీలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. అభివృద్ధి పనుల నాణ్య తను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లు పోలీసుల ద్వారా బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఏరాసు దృష్టికి తీసుకువెళ్లినా ప ట్టించుకోవడంలేదని అన్నారు. పిన్నాపురంలో తొమ్మిది చెక్‌డ్యాంలు మంజూరు కాగా రెండు పనులు ఇద్దరు కార్యకర్తలకు ఇచ్చి మిగిలిన పనులు ఇతర మండలాల నాయకులకు ఇ వ్వడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సమస్యను సీఎం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

'సేవానిరతిని అలవర్చుకోవాలి'



నంద్యాలలో మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డాక్టర్ దస్తగిరి

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థి దశ నుంచే సేవానిరతిని అలవర్చుకోవాలని మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హాలీమా అన్నారు. శనివారం పాఠశాలలో మదర్ థెరి స్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ దస్తగిరి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. మదర్ థెరిస్సా చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళి అర్పించా రు. మదర్ థెరిస్సా జీవిత చరిత్ర, ఆమె చేసి న సేవా నిరతి గురించి విద్యార్థులకు వివరిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నంద్యాల టౌన్: ప్రపంచ మానవాళి శాంతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీ యురాలు మదర్ థెరిస్సా అని మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి అన్నారు. శనివారం స్థానిక మదర్ యూత్ కార్యాల యంలో మదర్ థెరిస్సా 107వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం అనాథలు, అభాగ్యులకు సేవ చేసిన మహా సేవకురాలని అన్నారు. కార్యక్రమంలో పన్నెంగి వెంకటరమణ, శేఖర్, భూపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గడివేముల: మండలంలోని బిలకలగూ డూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మదర్ థెరిస్సా 108వ జయంతిని బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన టీ చర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కు మార్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేశార న్నారు. భారత దేశంలో దళితవాడల్లో నివసి స్తూ కుష్ఠు, క్షయ వ్యాధి రోగులకు సేవ చేశా రని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా మహిళా కార్యదర్శి మంజుల వాణి, ఉపాధ్యాయులు లింగయ్య, హజ్జు తుల్లా, రమేష్, భగవాన్ పాల్గొన్నారు.

నేటి నుంచి పశువైద్య శిబిరాలు

నంద్యాల రూరల్: నంద్యాల మండలంలో ఆదివారం నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యుడు లోకేష్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పశువుల యజమానులు, రైతులు తమ పశువులకు ఆయా గ్రామాల్లోని పశువైద్య శాలలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో గాలికుంటు, గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించి మందులు ఇస్తారన్నారు. 30 రోజులపాటు జరిగే పశు వైద్య శిబిరాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం మండలంలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 పశువులకు వైద్యం చేసి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ లోకేష్ తెలిపారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

నంద్యాల (కల్చరల్): నంద్యాల వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాడవాడలా గణపతి విగ్రహాలను శుక్రవారం ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా పర్యావరణ రహితంగా సంజీవనగర్ రామాలయంలో నెలకొల్పిన విద్యా ప్రధాన గణపతి, బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో నెలకొల్పిన రత్నాగణపతి, సంజీవనగర్‌లో భవనాశి వాసు ఇంట్లో ప్రతిష్టించిన మట్టి గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం సంజీవనగర్ రామాలయంలోని వినాయక చవితి వేడుకలకు ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరిరెడ్డి, డాక్టర్ రవికృష్ణ, ఏవీ సుబ్బారెడ్డి, డాక్టర్ పోచా బ్రహ్మానందరెడ్డి హాజరై మొదట పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎస్ సూరయ్య, దేవరశెట్టి శ్రీనివాసులు, అర్చకులు యడవల్లి కార్తికేయశర్మ, బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో అంజనీకుమార్ ఆచారత్వమున కశెట్టి కృష్ణమూర్తి నారాయణ కుమార్, కశెట్టి చంద్రశేఖర్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 29వ తేదీ గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణేష్ కేంద్ర సమితి తెలిపింది.


బండిఆత్మకూరు మండలం పెద్దదేవళాపురంలో వినాయకుడికి పూజలు చేస్తున్న చిన్నారులు, భక్తులు

వాడవాడలా ఉండ్రాలయ్య

నంద్యాల టౌన్: వాడవాడల్లో ఉండ్రాలయ్య వెలిశాడు. పల్లెల్లో పందిర్ల సందడి నెలకొన్నది. పట్టణాల్లో పందిర్లు ఆకర్షణీయంగా మారాయి. విద్యుత్ అలంకరణతో వినాయక విగ్రహాలు శోభిల్లుతున్నాయి. వినాయక ఉత్సవాలకు భారీగా ఖర్చు పెరిగినప్పటికీ కోలహాలంగా మారాయి. పిల్లలు, పెద్దలు వారికి తగిన విధంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో 300పైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వినాయకుని విగ్రహాలు మహోత్సవానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఖర్చు భారీగా పెరిగింది.

గడివేముల: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం, సాయంత్రం వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడివేముల మండలంలో 45 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

బండిఆత్మకూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని వాడవాడలా వినాయక విగ్రహాలు కొలువు దీరాయి. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీర్చారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి మండల వ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

రూ.4 కోట్లతో పునీత ఆరోగ్యమాత ఆలయం

రేపు ఆలయ ప్రతిష్ఠ



పునీత ఆరోగ్యమాత ప్రతిమ, నూతన ఆలయం

నంద్యాల: నంద్యాల పట్టణంలోని డేనియల్‌పురం గేటు వద్ద నూతనంగా రూ.4 కోట్ల వ్యయంతో పునీత ఆరోగ్యమాత ఆలయాన్ని నిర్మించారు. విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ బోరెడ్డి మర్రెడ్డి, సహాయక గురువు రెవరెండ్ ఫాదర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రతిష్టోత్సవానికి కర్నూలు మేత్రాసన పీఠాధిపతి పూల ఆంథోని, ఆంధ్ర, తెలంగాణా అతి మేత్రాసన పీఠాధిపతి తుమ్మబాల, విశాఖపట్నం మేత్రాసనులు మల్లవరపు ప్రకాశ్, టీసీబీసీ పీఠాధిపతిచే నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పునీత ఆరోగ్యమాత నూతన ఆలయ ప్రతిష్టోత్సవ కార్యక్రమానికి కుల, వర్ణ, వర్గ బేధాలు లేకుండా ప్రజలందరూ హాజరై ఆరోగ్య మాత దీవెనలు పొందాలని ఫాదర్ బోరెడ్డి మర్రెడ్డి కోరారు.

మిద్దె కూలి మహిళకు గాయాలు

బండిఆత్మకూరు: మండలంలోని సంతజూటూరు గ్రామంలో పరమేశ్వరయ్య అనే వ్యక్తి మట్టిమిద్దె శుక్రవారం ఉదయం కూలిపోయింది. ఆ సమయంలో పరమేశ్వరయ్య భార్య జయంతి ఇంట్లోనే ఉంది. మిద్దె కూలిన ఘటనలో ఆమెకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బంధువులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. సుమారు రూ. 2లక్షల మేర ఆస్థినష్టం సంభవించి ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.


వర్షం దెబ్బతో కూలిన ఇల్లు

‘చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి’

బండిఆత్మకూరు: ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని నంద్యాల మూడో అదనపు జిల్లా జడ్జి ఎస్. ఇంతియాజ్ అహమ్మద్ అన్నారు. శనివారం మండలంలోని బి.కోడూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనవసరమైన గొడవల్లో తలదూర్చి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. ఆస్తుల విషయంలో గొడవలు పడకుండా న్యాయస్థానాలను ఆశ్రయించి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే న్యాయ విజ్ఞాన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాబాఫకృద్దీన్, లీగల్ బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎస్ఐ విష్ణునారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్


శ్రీదేవి తయారు చేసిన కంచి కామాక్షిదేవి, గణపతి విగ్రహాలు

జీవామృత గణపతి

పాణ్యం: ఆవుపేడతో తయారు చేసిన కంచి కామాక్షిదేవి, బాలగణపతి ప్రతిమలు ప్రశంశలు పొందుతోంది. నంద్యాల అనకలపేటకు చెందిన పి.శ్రీదేవి గత కొన్నేళ్లుగా పర్యావరణానికి హాని లేని గణపతి ప్రతిమలను తయారు చేసి నిమజ్జనం చేస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా కంచికామాక్షి, బాల గణపతి, గోమాత ప్రతిమలను ఆవుపేడతో తయారుచేసి పలువురి ప్రశంశలు పొందుతోంది. గత ఏడాది తయారు చేసిన వేదవ్యాస గణపతి ప్రతిమకు ప్రథమ బహుమతి లభించినట్లు ఆమె తెలిపారు.

బాక్సింగ్ పోటీల్లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ


పతకాలు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు

నంద్యాల (ఎడ్యుకేషన్): జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ రమ్యారెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. ఈనెల 24వ తేదీన బనగానపల్లెలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సీనియర్స్ విభాగంలో భరత్‌కుమార్, శ్రీకాంత్ బంగారు పతకాలు, అఖిల్, దీరజ్‌రెడ్డి, లింగేశ్వరరెడ్డి వెండి పతకాలు, ఉసేన్, అరవింద్, మనోహర్, అనీల్ కుమార్‌రెడ్డి, నాగచంద్రశేఖర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, శివకుమార్ కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని చెప్పారు. జూనియర్స్ విభాగంలో పవన్‌కళ్యాణ్, ఫరూక్ ఉసేన్, వినీత్, విజయ్‌నరసింహులు బంగారు పథకాలు సాధించారన్నారు. హరినాథ్‌రెడ్డి, జగదీష్, సంతోష్ వెండి పతకాలు, సుదర్శన్, క్రిష్ణమోహన్‌రెడ్డి, శివకృష్ణ, తరుణ్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వ్యక్తిగత పతకాలతో పాటు ఓవరాల్ చాంఫియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన కోచ్ మహేష్‌ను కరస్పాండెంట్ రమ్యారెడ్డి, విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు సుధాకర్ అభినందించారు.

‘డేరా బాబాను శిక్షించాలి’

నంద్యాల టౌన్: డేరాబాబాను శిక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్తార్‌బాషా అన్నారు. డేరాబాబాకు సీబీఐ కోర్టు విధించిన శిక్ష అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. డేరాబాబా శిష్యులు, అనుచరులు చేస్తున్న ఆగడాలను పోలీసులు అణచి వేయాలన్నారు. డేరాబాబా అనుచరులు చేసిన హింస వలన 35 మంది మృతి చెందారని, వందలాది మందికి గాయాలైనట్లు తెలిపారు. డేరా బాబా ఇద్దరు అమ్మాయిలపై అత్యాచారాలకు పాల్పడటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించండి

కౌంటింగ్ ఆఫీసర్ల శిక్షణలో కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): రేపు(సోమవారం) జరగబోయే నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ కౌంటింగ్ ఆఫీసర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కౌంటింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఆఫీసర్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను అధికారాలు సమర్ధవంగా నిర్వహించారని.. అలాగే ఈ నెల 28వ తేదీన నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇంత వరకు జరిగిన ప్రక్రియ కంటే ఓట్ల లెక్కింపే కీలకమన్నారు. 28వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఓట్ల లెక్కింపు 14 టేబుళ్లలో 19 రౌండ్లలో ముగుస్తోందన్నారు. అధికారులు ఎలాంటి అవకతవకలు లేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అలాంటి ఓట్ల లెక్కింపులో పాల్గొనాలని అన్నారు. మొదటి అరగంటలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ వద్ద లెక్కిస్తారన్నారు. అనంతరం బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్‌ల కౌంటింగ్‌లో తీసుకోరని... కేవలం కంట్రోల్ యూనిట్ ఏవీఎంను మాత్రమే ఓట్ల లెక్కింపునకు వినియోగిస్తామన్నారు. ఈ కంట్రోల్ యూనిట్ ఏవీఎంను ఏ విధంగా వినియోగించాలి.. ఓటు రహస్యానికి అవలంబించాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ కౌంటింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించకూడదన్నారు. ఏ క్షణంలోనైనా ఓటు రహస్యాన్ని బయట పెట్టకూడదని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపులో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అధికారులు సహకరించాలని ఆయన సూచించారు. కర్నూలు, నంద్యాల ఆర్డీవోలు ఉసేన్‌సాహెబ్, ఓబులేసు, సీపీవో ఆనంద్ నాయక్, జెడ్పీ సీఈవో ఈశ్వర్, 20 మంది కౌంటింగ్ ఆఫీసర్లు, 20 మంది అసిస్టెంట్ కౌంటింగ్ అధికారులు, మరో 20 మంది సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించాలి

- అనుమతి పత్రాలు ఉంటేనే లెక్కింపు గదిలోకి అనుమతించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ ఆదేశం
- కలెక్టర్, ఎస్పీ, ఆర్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ ఎన్నికల అధికారులకు ఆదేశించారు. శనివారం ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టీ, నంద్యాల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్నవెంకటేష్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై సమీక్షించారు. నంద్యాల ఆర్‌డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా భన్వర్‌లాల్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే భద్రత ఏర్పాట్లపై ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. లెక్కింపు సందర్భంగా ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్‌వో ప్రసన్న వెంకటేష్‌ను ఆదేశించారు. ఈ ప్రక్రియకు నిధులు సరిపోనట్లయితే ఇంకా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఓట్ల లెక్కింపు గదిలోకి అనుమతి పత్రాలు ఉన్నవారిని మాత్రమే వెళ్లనివ్వాలని ఆదేశించారు. కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలిపారు. రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఒక్కో టేబుల్ వద్ద ఎంపీడీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ల స్థాయి అధికారులను ఏర్పాటు చేశామని తెలిపారు.

కౌంటింగ్‌కు భారీ బందోబస్తు: ఎస్పీ

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల కౌంటింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గోపినాథ్‌జెట్టి తెలిపారు. కౌంటింగ్‌కు అడిషనల్ ఎస్పీ, ఐదుగురు డీఎస్పీలు, 17 మంది సీఐలు, 38 మంది ఎస్‌ఐలు, 74 మంది ఏఎస్ ఐలు, 260 మంది కానిస్టేబుళ్లు, 44 సెక్షన్ల ఏఆర్ సి బ్బంది, 10 స్పెషల్ పార్టీలు, ఒక కంపెనీ సీఆర్‌పీఎఫ్ దళం, ఐదు ప్లటూన్ల ఏపీఎస్‌పీ దళం ఏర్పాటు చేశామన్నారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు, మొబైల్ పార్టీలు స్ట్రైకింగ్ ఫోర్స్‌తో గట్టి నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.

ఒకే తేదీ.. అన్నదమ్ముల పుట్టిన రోజు

● రెండేళ్లు ఎడంతో ఆగస్టు 27న పుట్టిన విద్యాసాగర్, మణికంఠ

ఆత్మకూరు: వారిద్దరూ అన్నదమ్ములు. పెద్దకుమారుడు విద్యాసాగర్ ఎంబీఏ చదువుతున్నాడు. మణికంఠ బీటెక్ చదువుతున్నాడు. వీరిద్దరి పుట్టిన రోజు ఆగస్టు 28. ప్రతి ఏటా ఈ రోజు అన్నదమ్ములు పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటారు. ఆదివారం సంతోషంగా బర్త్‌డే జరుపుకోనున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన వ్యాపారి పాలాది విజేయుడు, రేణుక దంపతుల కుమారులు వీరు. 1994 ఆగస్టు 28వ తేదిన పెద్ద కుమారుడు విద్యాసాగర్ ఆత్మకూరు పట్టణంలోని రమాదేవి ఆసుపత్రిలో జన్మించాడు. రెండో కుమారుడు నాగమణికంఠ కూడా అదే ఆసుపత్రిలో 1996 ఆగస్టు 28న జన్మించాడు. రెండేళ్ల వ్యవధిలో ఒకే తేదీన ఇద్దరు పిల్లలు పుట్టడం, వారి బర్త్ డే కలిసి ఒకే రోజు జరపడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు అంటున్నారు.



ఒకే తేదీలో జన్మించిన సోదరులు విద్యాసాగర్, మణికంఠ

మద్యం దుకాణాలు బంద్ చేయండి: కలెక్టర్



కర్నూలు(కల్చరల్): జిల్లాలో గణేష్ నిమజ్జనోత్సవం ఉన్న రోజున మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఎస్. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబరు 2న కర్నూలులో నిమజ్జనోత్సవం ఉన్నందున సెప్టెంబరు 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబరు 3 ఉదయం 6 గంటల వరకు కర్నూలు టౌన్, కల్లూరులోని మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 29న ఆదోని, నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, సున్నిపెంటలలో నిమజ్జనోత్సవం ఉన్నందున ఈ నెల 28న ఉదయం 6 గంటల నుంచి ఈ నెల 30న ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. ఈ నెల 28న వెల్దుర్తి, బేతంచెర్ల, బనగానపల్లెలలో నిమజ్జనోత్సవం ఉన్నందున 28న ఉదయం 6 గంటల నుంచి 29న ఉదయం 6 గంటలకు మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. జిల్లాలో 27 న నిమజ్జనోత్సవం సందర్భంగా 27న ఉదయం 6 గంటల నుంచి 28న ఉదయం 6 గంటల వరకు దుకాణాలు బంద్ పాటించాలని ఆయన ఆదేశించారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు


ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఆర్వో

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దీనికి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలను భద్రత ఏర్పాట్లకు ఉపయోగిస్తున్నామని, పట్టణంలో 30 పోలీస్ యాక్టుతో పాటు 144 సెక్షన్ విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలు, కార్యకర్తలు గుంపులు గానీ, నలుగురు కలిసి తిరగడం కానీ చేయకూడదని వారు హెచ్చరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అనుమతి లేకుండా ఊరేగింపులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిమజ్జనానికి నీరివ్వలేం

- టీబీ డ్యాం నుంచి 2 టీఎంసీలు వస్తేనే..
- లేదంటే తుంగభద్ర మడుగుల్లో వదలాల్సిందే
- కేసీకి నీరివ్వాలని ప్రభుత్వాని లేఖ రాశాం
- జలవనరుల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్

కర్నూలు(అగ్రికల్చర్): గణేష్ నిమజ్జనానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో నీళ్లివ్వలేమని జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశా రు. ఎల్లెల్సీ నుంచి అరకొరగా వస్తున్న నీటిని కర్నూలు ఎస్ఎస్ ట్యాంకులో నింపుకొని తాగునీటికి పొదుపుగా వాడుకుంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో నిమజ్జనానికి నీళ్లిచ్చే అవకాశం లేదని ఎస్ఈ చంద్రశేఖర్‌రావు శనివారం తెలిపారు. టీబీ డ్యాం నుం చి 2 టీఎంసీల నీరు విడుదల చేయించాలని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి లేఖ సమర్పించామని, మరోమారు శనివారం లేఖ పంపించామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని గణేష్ నిమజ్జనం నిర్వాహకులకు తెలిపామని అన్నారు.

రెండు వేల విగ్రహాలు..

కర్నూలు నగరంలో ఏటా దాదాపు 2 వేల విగ్రహాలను వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం చేస్తారు. తెలుగురాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంత భారీ సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేసేది కర్నూలులోనే అని గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిష్టన్న తెలిపారు. కేసీ కెనాల్ ఘాట్ వద్ద నిమజ్జనం రెండు రోజులపాటు సాగుతుంది. ఈ నెల 25న గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. వచ్చేనెల 2వ తేదీన భారీ ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేస్తారు.

ఈ సారి గడ్డుపరిస్థితి తప్పదా..?

ఈ ఏడాది నిమజ్జనం కష్టాలు తీరాలంటే ఉన్నది ఒక్కటే మార్గం. సెప్టెంబరు 2వ తేదీలోగా భారీ వర్షాలు కురిసి వాగులు, వంకలు, చెరువులకు నీరు చేరాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవు. జిల్లాలోని ప్రధాన జలాశయాలు, చెరువుల్లో ప్రస్తుతం నీళ్లు లేవు. నగర ప్రజలకు తాగునీటిని అందించడానికి జలవనరుల శాఖ ఇంజనీర్లు అష్టకష్టాలు పడుతున్నారు. గాజులదిన్నె జలాశయంలో ఉన్న కాసిన్ని నీళ్లతోనే నగరవాసుల గొంతు తడుపుతున్నారు. సుంకేసుల జలాశయం ఒట్టిపోయింది. ఈ జలాశయంలో తగినన్ని నీళ్లుంటేనే కేసీ కాల్వకు విడుదల చేసి నిమజ్జనానికి వినియోగించవచ్చు. 2012లో ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో కేసీ కెనాల్‌లో ఇసుక సంచులను పేర్చి వినాయక ఘాట్ వద్ద నీటి మట్టాన్ని పెంచి నిమజ్జనం నిర్వహించారు. గత సంవత్సరం నీటి సమస్య ఉన్నా.. నిమజ్జనం సమయానికి భారీ వర్షాలు కురిశాయి. దీంతో కేసీ కాల్వకు సమృద్ధిగా నీరొచ్చింది.

తుంగభద్ర మడుగులే శరణ్యం..

వర్షాలు రాకుంటే కేసీ కెనాల్‌కు నీళ్లు వచ్చే అవకాశం లేదు. కేసీ కెనాల్‌లో కనీసం 800 క్యూసెక్కులు ప్రవహిస్తేనే విగ్రహాల నిమజ్జనానికి వీలవుతుంది. తుంగభద్ర నది మడుగుల్లో విగ్రహాలను వదలడం తప్ప మరో దారి లేదని జలవనరుల శాఖ ఇంజనీర్లు అంటున్నారు.

రెండు టీఎంసీలు విడుదల చేస్తే సమస్య తీరినట్లే..

కేసీ కెనాల్ వాటాలో రెండు టీఎంసీల నీటిని తుంగభద్ర జలాశయం నుంచి విడుదల చేయించేందుకు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని ఒప్పిస్తే సమస్య పరిష్కారమౌతుందని జలవనరుల అధికారులు అభిప్రాయపడ్తున్నారు. అయితే ఇటీవల నిర్వహించిన టీబీ బోర్డు సమావేశంలో నిర్ణయం అడ్డంకి కానుంది. డ్యాంలో ఇప్పుడున్న నీటిని మూడు రాష్ట్రాల వారు తాగునీటి అవసరాలకు తప్ప వినియోగించరాదని తీర్మానించారు.

యాగం చేశాం వరుణుడు కరుణిస్తాడు

గతంలో కూడా ఇటువంటి సమస్యలు ఎదురయ్యాయి. వరుణుడు కరుణించాడు. వినాయక నిమజ్జనం ఎటు వంటి సమస్యలేకుండా నిర్వహించాం. ఈ సారీ సవ్యంగా జరిగిపోతుంది. ఆందోళన అవసరం లేదు. వరుణ యాగం చేశాం. వర్షాలు తప్పక కురుస్తాయి. నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించి ఇటీవల కమిటీ సమావేశం జరిపాం. అన్ని విషయాలు చర్చించి నిర్ణయం తీసుకున్నాం. నిమజ్జనం వినాయక ఘాట్‌లోనే జరుగుతుంది. ఇక్కడైతేనే అన్ని వసతులున్నాయి. మరోచోట నిర్వహించడం కష్టం.

- కిష్టన్న, గణేష్ ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్

రెండు టీఎంసీలు వస్తేనే గట్టెక్కుతాం..

తుంగభద్ర డ్యాం నుంచి రెండు టీఎంసీల నీరు విడుదలైతే తప్ప గణేష్ నిమజ్జనం, తాగునీటి సమస్య నుంచి గట్టెక్కుతాం. లేకుంటే కష్టం. ఇప్పటికే కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని నీటి కోసం అభ్యర్థించాం. మళ్లీ శనివారం లెటరు పెట్టాం. అనుమతి వస్తుందని ఆశిస్తున్నాం.

- చంద్రశేఖర్, జలవనరుల శాఖ ఎస్ఈ

అప్పుడు 36.42 %

- తొలి ఉప ఎన్నిక పోలింగ్ శాతమిది
- ఇప్పుడు రికార్డు స్థాయిలో 79.13 శాతం
- నాడు ఇద్దరు, నేడు 15 మంది పోటీ
- ఇప్పుడు నెలకు పైగా పార్టీల హడావిడి
- ఉత్కంఠ రేపుతున్న నేటి ఉప ఎన్నికలో
- 79.13 పోలింగ్ శాతం

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడి తొలి ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 1959లో తొలి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజా ఎన్నిక వరకు 16 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ఇది రెండో ఉప ఎన్నిక. నాడు-నేడు ఉప ఎన్నికలు జరిగిన తీరు విశ్లేషిస్తే ఎంతో తేడా కనిపిస్తుంది. అప్పట్లో ఎవరు పోటీ చేశారో చాలా మంది ఓటర్లకు తెలియదు. అందుకే పోలింగ్ తక్కువగా ఉండింది. ప్రస్తుత ఉప ఎన్నిక రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠత రేపింది. నియోజకవర్గ పరిధిలోనైతే నెల రోజులకు పైగా హడావిడి చేశారు.

నంద్యాల నియోజకవర్గం 75,680 ఓట్లతో ఏర్పడింది. 1952 తొలి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన ఎం.సుబ్బారెడ్డి 22,704 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి జి.రామిరెడ్డిపై 2,490 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఆ తర్వాత 1955లో రెండోసారి ఎన్నికలు జరిగాయి. 1959లో ఉప ఎన్నిక జరిగింది. ఆ తర్వాత 58 ఏళ్ల తర్వాత 2017లో రెండో ఉప ఎన్నిక జరిగింది.

తొలి ఉప ఎన్నిక విజేత జీవీ రెడ్డి

1959లో నంద్యాలలో జరిగిన తొలి ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా జీవీ రెడ్డి పోటీ చేశారు. ప్రత్యర్థిగా స్వతంత్ర అభ్యర్థి పీఏ రెడ్డి బరిలో దిగారు. మొత్తం ఓటర్లు 61,588. 22,434 మంది ఓటు వేశారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవీరెడ్డికి 12,809 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి పీఏ రెడ్డికి 9,237 ఓట్లు వచ్చాయి. 3,572 ఓట్ల మెజారిటీతో జవీ రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. 1952 నుంచి 2014 వరకు జరిగిన నంద్యాల శాసన సభకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఇప్పటి వరకు ఒకే ఒక సారి స్థానిక సిట్టింగ్ శాసన సభ్యుడి మరణంతో ఉప ఎన్నిక జరిగింది. 1955లో స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిచిన గోపవరం రామిరెడ్డి మరణంతో 1959లో ఉప ఎన్నిక జరిగింది. అప్పటి ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పి.ఆంధోనిరెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గోపవరం వెంకటరెడ్డి 3572 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన భూమా నాగిరెడ్డి హఠాత్మరణంతో రెండో ఉప ఎన్నిక జరిగింది.

భిన్నంగా రెండో ఉప ఎన్నిక

తొలి ఉపఎన్నికకు భిన్నంగా రెండో ఉప ఎన్నిక జరిగింది. అధికార టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి ఇప్పుడు జరిగిన రెండో ఉప ఎన్నికలో ప్రధాన పోటీలో నిలిచారు. వీరితో పాటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్‌ఖాదర్, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాసి పుల్లయ్య, మరో 11 మంది కూడా పోటీలో ఉన్నారు. 23న పోలింగ్ ముగిసింది. గెలుపే ధ్యేయంగా రెండు ప్రధాన పార్టీలు నెల రోజులకు పైగా నియోజకవర్గంలో చేసిన హడావిడి, ప్రచార హంగామా అంతా ఇంత కాదు. అంతటితో ఆగలేదు. ఓటుకు రేటు కట్టి రూ.1,000 నుంచి రూ.2 వేల వరకు పంపిణీ చేశారు. చివరి క్షణంలో ఓటుకు రూ.5 వేలు కూడా ఇచ్చారు. ఉమ్మడి కుటుంబాల్లో గంపగుత్తగా ఓట్లు పడ్డాయి. అంటే రూ.లక్షల్లో చేతులు మారాయన్న మాట. దీంతోనే తెల్లారేసరికల్లా పోలింగ్ కేంద్రాలు ఓటెత్తాయి. 2,18,858 ఓటర్లకు గాను 1,73,189 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 79.13 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే ఇది ఒక రికార్డు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం యంత్రాల్లో నిక్షిప్తమై ఉంది. తొలి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. రెండో ఉప ఎన్నికలో విజేత ఎవరో ఇంకా తేలాల్సి ఉంది. ఫలితాలకు మరో 28-30 గంటలు ఆగాల్సిందే.

రెండు ఉప ఎన్నికల మధ్య తేడా ఏమిటి?

అప్పట్లో పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి ఓట్లు వేయించుకునేవి కాదు. పత్రికా, మీడియా చాలా తక్కువ కాబట్టి రాజకీయ విషయాలు చాలా తక్కువ మందికి తెలుసు. అయితే తెలిసినవాళ్లు చైతన్యవంతంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. స్వేచ్ఛాయుతవాతావరణంలో, తమ అవగాహన మేరకు అభ్యర్థిని ఎంచుకున్నారు. అభ్యర్థులు తమ రాజకీయ విధానాలు చెప్పుకొని ఓటో అడిగారేకాని ఓటుకు డబ్బు ఇవ్వలేదని, ఇంత హడావిడి చేయలేదని ఆ తరం వాళ్లు అంటున్నారు. పోలింగ్ శాతం తక్కువ ఉన్నా వాళ్లంతా రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు. దానికి తగిన రాజకీయ వాతావరణం ఉండింది. ఇప్పుడు జరిగిన రెండో ఉప ఎన్నికలో అలా కాదు. ఏకంగా 79.19 శాతం పోలింగ్ జరిగింది. సార్వత్రిక ఓటింగ్ విధానం అమలులోకి వచ్చాక సుమారు పదేళ్లకల్లా ఓటర్లను అభ్యర్థులు ప్రభావితం చేయడం ఆరంభమైంది. అది క్రమంగా కల్లు, సారా పోయించి, డబ్బులిచ్చి ఓట్లు వేయించుకోవడం మొదలైంది. నంద్యాల రెండో ఉప ఎన్నిక నాటికి వీటి పాత్ర తారా స్థాయికి పెరిగాయి. ఓటర్ల రాజకీయ ప్రమేయం ఏమీ లేకుండా ఓటు ధర పెరిగింది. ఒక్కో ఓటు ధర రూ. వెయ్యి నుంచి రూ. 5 వేల దాకా పెరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి ఓటు ధర పెంచి డబ్బులు పెంచాయని సమాచారం. దీని వల్ల పోలింగ్‌నాడు తెల్లారే సరికల్లా వేలాదిగా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వచ్చారు. 79.19 శాతం పోలైంది. బరిలో నిలిచిన అభ్యర్థులు, వారిని పోటీకి పెట్టిన పార్టీలు సైతం గెలుపే ధ్యేయంగా ఎన్నికల నిబంధనలను తుంగలో కలిపేశారు. ప్రజాస్వామ్యం అపహాస్యమైంది. 2014లో వైసీపీ అభ్యర్థిగా గెలిచిన భూమా నాగిరెడ్డి 2016లో పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. భూమా నాగిరెడ్డి హఠాత్మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. సాంప్రదాయానికి విలువను ఇచ్చి చనిపోయిన ఎమ్మెల్యే కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసినా పోటీ లేకుండా ఎన్నిక ఏకగ్రీవం జరిగే విధానం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. అయితే భూమా నాగిరెడ్డి కుటుంబం నుంచి భూమా బ్రహ్మానందరెడ్డికి టీడీపీ టికెట్ ఇవ్వడం, సాంకేతికంగా ఆ సీటు వైసీపీదేనని పేర్కొంటూ ప్రతిపక్ష పార్టీ తన అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డిని నిలబెట్టింది. ఇరు పార్టీలు నంద్యాల ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో దేశ వ్యాప్తంగా అందరి చూపు నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై కేంద్రీకృతమైంది.

ఉప ఎన్నికల్లో నాడు.. నేడు పోలైన ఓట్లు, శాతం వివరాలు..

వివరాలు	1959	2017
మొత్తం ఓట్లు	61,588	2,18,858
పోలైన ఓట్లు	22,434	1,73,189
శాతం	36.42	79.19

రేపు కౌంటింగ్.. సర్వత్రా ఉత్కంఠ

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్‌ను సోమవారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 23న జరిగిన పోలింగ్‌లో 79.13 శాతం ఓట్లు వేశారు. నంద్యాల అర్బన్‌లో 1,42,628 ఓట్లకు గాను 1,05,484 ఓట్లు పోలై 73.96 శాతం, నంద్యాల రూరల్‌లో 47,386 ఓట్లకు గాను 41,512 ఓట్లు పోలై 87.60 శాతం, గోస్పాడు మండలంలో 28,844 ఓట్లకు గాను 26,193 ఓట్లు పోలై 90.81 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 255 పోలింగ్ కేంద్రాల్లో 2,18,858 ఓట్లకు గాను 1,73,189 ఓట్లు పోలై 79.13 పోలింగ్ శాతం నమోదైంది. ఈనెల 28న పాలిటెక్నికల్ కళాశాలలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో భారీగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవరేజ్ కోసం వస్తుండటంతో వారి కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

గెలుపోటములపై సర్వత్రా ఉత్కంఠ

నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది. నంద్యాల గతంలో జరిగిన ఉప ఎన్నికలో సిట్టింగ్ శాసన సభ్యుడు చనిపోగా వారి కుటుంబానికి చెందిన వ్యక్తే పోటీ చేశారు. గోపవరం రామిరెడ్డి చనిపోతే వారి దాయాది గోపవరం వెంకటరెడ్డి పోటీ చేసి గెలిచారు. ప్రస్తుత ఉప ఎన్నికలో భూమా నాగిరెడ్డి చనిపోతే, ఆయన అన్న కుమారుడు భూమా బ్రహ్మానందరెడ్డి వారి కుటుంబం నుంచి బరిలోకి దిగారు. అప్పటి ఎన్నికలో చనిపోయిన ఎమ్మెల్యే కుటుంబంలోని వ్యక్తే గెలిచారని, ప్రస్తుతం కూడా భూమా నాగిరెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తే గెలవడం ఖాయమని, రూ.1500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు కలిసి వస్తాయని టీడీపీ వర్గాలు ధీమాతో ఉన్నాయి. అయితే ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న వ్యతిరేకత, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తమకు లాభిస్తుందని, ఎన్నికల్లో తమకు లాభిస్తుందన్న ధీమాతో వైసీపీ వర్గాలు ఉన్నాయి.

మక్కాలో కర్నూలు హజ్ యాత్రికుడి మృతి

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

హజ్ యాత్ర చేయడానికి కుటుంబ సమేతంగా వచ్చిన కర్నూలు జిల్లా కేంద్రంలోని చిన్న మార్కెట్ ప్రాంతానికి చెందిన కె. మోహమ్మద్ షరీఫ్ అనే యువకుడు సౌదీలో అడుగిడిగిన కొద్ది గంటలకే మరణించడంతో ప్రస్తుతం మక్కాలో ఉన్న వందలాది మంది కర్నూలు జిల్లా హజ్ యాత్రికులలో విషాదం నెలకొంది.

కర్నూలు నగరంలో టెంట్ హౌజ్ వ్యాపారం చేసే షరీఫ్ తన తల్లిదండ్రులు, భార్యతో కలిసి మంగళవారం హైద్రాబాద్ నుంచి సౌదీకు చేరుకొన్నాడు, మక్కాకు వెళ్లిన కొద్ది గంటలలోపు గుండెపోటు రావడంతో మరణించాడు. బుధవారం తెల్లవారు జామున అతనికి మక్కాలో అంత్యక్రియలు నిర్వహించారు. కర్నూలు జిల్లా నుంచి 580 మంది, కడప నుంచి 374, చిత్తూరు జిల్లా నుంచి 267 మంది యాత్రికులు హజ్ యాత్రకు సౌదీకు వచ్చారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.



లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృడంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11- 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹ 1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= {}^{10}P_4 = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
$= 150000 \times 5 + 450000 \times 7 = ₹ 39,00,000$
Total investment made by Lucky
$= 625000 \times 7 = ₹ 43,75,000$
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
$= 3900000 : 4375000 : 500000\,a$
$= 156 : 175 : 20a$
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹ 1,08,240$
Profit made by Jawed
$= 108240 - 37440 - 42000$
$= ₹ 28,800$

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బీకాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బీబీఏ/ బీబీఎస్/ బీబీఎం/ బీఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబేషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటొమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బీఇ/ బీటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

ఆంధ్రజ్యోతి
ఆళ్లగడ్డ టౌన్
12
కర్నూలు । ఆదివారం 27 ఆగస్టు 2017
ఆళ్లగడ్డ । రుద్రవరం । చాగలమర్రి । శిరివెళ్ల । ఉయ్యాలవాడ । దొర్నిపాడు

రికార్డులను సరి చేసుకోండి: ఏపీవో

ఉయ్యాలవాడ: ఉపాధిహామీ పనుల రికార్డులను సరి చూసుకోవాలని ఉపాధి ఏపీవో గణేష్‌బాబు ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. శనివారం ఉపాధి సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ త్వరలో స్టేటింగ్ వస్తుందని, అందువల్ల పనుల రికార్డులను సరి చేసుకోవాలని సూచించారు. ఉపాధి పనులు చేపట్టిన చోట నేమ్ బోర్డులు, నిధుల పట్టిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ మధుసూదన్‌రావు, పీరా, రమణ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు పూజలు


అల్లూరులో..


యర్రగుంట్లలో..


చాగలమర్రిలో వినాయకుడికి పూజలు


దొర్నిపాడులో..


బి.నాగిరెడ్డిపల్లెలో..

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలో గ్రామాల్లోని ప్రజలు శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పండుగ రోజున వీధుల్లో ప్రతిష్ఠించిన గణనాథలకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గణనాథులకు ప్రత్యేకంగా అలంకరణ చేసి, వేదపండితులచే పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పట్టణంలో వివిధ వీధులలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను గణేష్ ఉత్సవ కమిటీ నాయకుడు టీఎంసీ వేణుగోపాల్ ఏర్పాట్లను ఘనంగా చేపట్టారు.

దొర్నిపాడులో..

మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో కొలువుదీరిన వినాయక స్వామికి రెండు రోజులు అర్చకుల ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. వినాయక చవితి మొదటి పండుగ కావటంతో మండలంలో ప్రజలు పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసి విశేష పూజలు చేపడుతున్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

చాగలమర్రిలో..

మండలంలో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వినాయక విగ్రహాలను అయ్యప్ప ఆలయం నుంచి ట్రాక్టర్లపై పురవీధుల గుండా గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని 21 ప్రదేశాలలో వినాయకులను కొలువుదీరింప చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. రజక సంఘ నాయకులు నిర్వహించిన చెక్కభజన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుత్తి నరసింహుడు, ఆయా వినాయకుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

మండలంలోని నరసాపురం, బి.నాగిరెడ్డిపల్లె గ్రామాల్లో గణనాథులను రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శనివారం నిమజ్జనానికి మేళతాళాల మధ్య తరలించారు. వర్షం కురవటంతో గ్రామాల సమీపంలోని వాగుల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎస్‌ఐ హనుమంతయ్య మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు సుద్దమల్ల, హరివరం గ్రామాల్లో వినాయకులకు నిమజ్జనం చేశారు.

శిరివెళ్లలో..

మండలంలోని శిరివెళ్ల, యర్రగుంట్ల తదితర అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు వృద్ధి చెందాలని పూజలు చేశారు.

మత మార్పిడిలను ప్రోత్సహిస్తే చర్యలు

● డిప్యూటీ డీఈవో అరవిందమ్మ


విచారణ చేస్తున్న డిప్యూటీ టీఈవో

శిరివెళ్ల: ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యం, ఉపాధ్యాయులు మత మార్పిడిలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల డివిజన్ డిప్యూటీ డీఈవో అరవిందమ్మ హెచ్చరించారు. మండలంలోని యర్రగుంట్లలోని విమల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఒక రకమైన ఫీజులు, మిగిలిన విద్యార్థులకు ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆమె శనివార పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఫీజులపై విచారించారు. తరగతి గదిలో, ప్రార్థన సమయంలో ఏమైనా మత బోధనలకు పాల్పడుతున్నారన్న అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆదివారాలు, సెలవు రోజుల్లో పాఠశాల హాస్టల్‌లో ఉన్న ఇతర మతస్థులను కూడా చర్చికి తీసుకెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని డిప్యూటీ డీఈవో తెలిపారు. విద్యార్థులకు బలవంతంగా మత బోధనలు చేయటం, చర్చిలకు తీసుకెళ్లటం చేస్తే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలపై వచ్చిన ఫిర్యాదులపై నివేదికను రూపొందించి కలెక్టర్, డీఈవోకు అందజేస్తామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో శిరివెళ్ల మండల విద్యాధికారి మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

'రక్తదానం చేయండి'

ఆళ్లగడ్డ: అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నంద్యాల ప్రభుత్వ వైద్యశాల బ్లడ్‌బ్యాంకు యూనిట్ వైద్యుడు సుధాకర్ అన్నారు. పట్టణంలోని స్వామి వివేకానంద యువగణ సేవా సమితి అధ్యక్షుడు అజయ్‌కుమార్, రఫి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని యాదవ వీధిలో కొలువైన వినాయకుడి మండపంలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని గారకృష్ణ సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు మురళీదాస్ ప్రభు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, గణేశ్ ఉత్సవ కేంద్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు టీఎంసీ వేణుగోపాల్, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు త్రినేత్ర మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ నాగేశ్వరరావు, స్వామివివేకానంద యువగణ సేవా సమితి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రవి ఆచారి, వెంకటేష్, శివ, నాయుడు, శ్రీనివాస్ ఆచారి, మహేష్, మీరావలి, ప్రసాద్ పాల్గొన్నారు.

'వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి'

రుద్రవరం: మండలంలోని కొండమాయపల్లె, మందలూరు, బీరవోలు గ్రామాల్లో అక్టోబర్ 2వ తేది నాటికి వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీడీవో నీరజ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ కొండమాయపల్లె, మందలూరు, బీరవోలు గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో నీరజ సూచించారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

కూలిన ధ్వజ స్తంభం


వర్షం ధాటికి ఆలయం దుస్థితి

శిరివెళ్ల: సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధ్వజస్తంభం శుక్రవారం ఉదయం కూలి పోయింది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అటవీ ప్రాంతంలోని ఆలయ పైభాగం నుంచి వచ్చిన నీటితో ధ్వజస్తంభం కుప్పకూలి లోయలోకి పడిపోయింది. వర్షపు నీరు ఆలయం పైభాగం నుంచి పోటెత్తుతుండటంతో ఆలయానికి కూడా ప్రమాదం పొంచి ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

మధర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

ఆళ్లగడ్డ: మధర్‌థెరిస్సా సేవలు చిరస్మరణీయమని ఏవీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ అన్నారు. మధర్‌థెరిస్సా జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఆమె చిత్రపటానికి శనివారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మధర్‌థెరిస్సా గొప్ప ఆదర్శమూర్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2016 లో పదోతరగతి పూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థులకు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలో చదివిన శివచంద్ర 9.5 పాయింట్లు, సాయి మౌనిక 9.2 పాయింట్లు, సుస్మిత 9.2 పాయింట్లు, వై.నాగలక్ష్మి 7.0 పాయింట్లు ఎస్టీ కోటాలో ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి 2016లో ప్రభుత్వం నుంచి రూ.20 వేలు నగదు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్, ఉపాధ్యాయులు శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

ఆళ్లగడ్డ: పట్టణంలోని స్ఫూర్తి మదర్‌హోమ్‌లోని అనాథ పిల్లలకు గంగుల ప్రభాకర్ రెడ్డి కుమార్తె గంగుల కల్యాణి దుస్తులను పంపిణీ చేశారు. ఆమె తన తమ్ముడు గంగుల గిరి తిమ్మారెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని తిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి అనంతరం అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

దొర్నిపాడు: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి కోరారు. దొర్నిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు శివలింగారెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాసులు, నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు రూ.30 కోట్లు: డీఈ


మాట్లాడుతున్న విద్యుత్ డీఈ ఓబుళరెడ్డి

చాగలమర్రి: నంద్యాల డివిజన్ పరిధిలో విద్యుత్ బకాయిలు రూ.30 కోట్ల దాకా ఉన్నట్లు విద్యుత్ డీఈ ఓబుళరెడ్డి తెలిపారు. శనివారం చాగలమర్రి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ ఏఈ మద్దిలేటి అధ్యక్షతన విద్యుత్ లైన్‌మన్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డీఈ మాట్లాడుతూ విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ బకాయిలు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో రూ.2 కోట్లు విద్యుత్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ బకాయిలు రూ.3 కోట్లు, వ్యవసాయ విద్యుత్ బకాయిలు రూ.50 లక్షలు, పంచాయతీ విద్యుత్ బకాయిలు రూ.20 కోట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎల్ఈడీ బల్బులు అందజేశామని తెలిపారు. సోలార్ పథకం కింద 220 కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ఐఏఎస్ విద్యుత్ మోటార్ల ఏర్పాటుకు 4 వేల కనెక్షన్‌లు మంజూరయ్యాయని, రైతులు ముందుకు వస్తే ఐఏఎస్ మోటార్లు అందిస్తామని తెలిపారు.

విజేతలకు బహుమతుల అందజేత

ఆళ్లగడ్డ: పట్టణంలోని రజక సంఘ నాయకుడు రమణ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఒంటెద్దుబండి పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని మల్లేవేముల సుబ్బరాయుడుకు 10 తులాల వెండి, రెండో బహుమతిని రుద్రవరం గోపికి 5 తులాల వెండి, మూడవ బహుమతిని ఆళ్లగడ్డ చెందిన పామన్నకు రూ.1,016 అందించారు.

1 నుంచి బాలామృతం: ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఉయ్యాలవాడ: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సెప్టెంబర్ 1 నుంచి బాలమృతం ప్యాకెట్లు అందిస్తామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. శనివారం రూపనగుడి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించటం అలవాటు చేయాలని, పౌష్టికాహారంపై తల్లులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	అర్జున్‌రెడ్డి
శ్రీరామ మినీ:	మాయన్మార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	30
బంగాళాదుంప	25
చౌళకాయలు	30
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం


కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

రుద్రవరం: మండలంలోని తువ్వపల్లె కొండపై ఉన్న ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు బహుమతి ప్రదానం


విద్యార్థికి బహుమతి పంపిణీ

చాగలమర్రి: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో పేద ఆర్యవైశ్య విద్యార్థులకు నగదు, బహుమతులను ఆర్యవైశ్య సంఘ నాయకులు శనివారం అందజేశారు. పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సాయిధీరజ్, బిల్వేష్ అనే విద్యార్థులకు దాత జనార్దన బహుమతులను అందజేశారు. ఇంటర్మీడియట్‌లో అధిక మార్కులు సాధించిన మదల్లపల్లె అస్రితకు దాత వేణుగోపాల్‌రావు, డిగ్రీ విద్యార్థి శివాంజలికి దాత మదల్లపల్లె సత్యనారాయణ, ఇంజనీరింగ్ విద్యార్థి తొమ్మంద్రు గురులహరికి దాత లక్ష్మీనారాయణ, సీఏలో ప్రతిభ కనబరిచిన నాగ చరణ్‌కుమార్‌కు దాత రామసుబ్రహ్మణ్యం నగదు, బహుమతులను అందజేసితమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు నాగేంద్రకుమార్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు వినయ్‌కుమార్, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

భారీ వర్షం

- నీట మునిగిన పంటలు
- ఆందోళనలో రైతులు
- సబ్ డివిజన్‌లో 8 సెం.మీ. నమోద


చాగలమర్రిలో కూలిన వందేళ్ల చెట్టు


ఆళ్లగడ్డ మండలంలో మినుము పంటలో వర్షపు నీరు


ఉయ్యాలవాడలో వరి పంట మునక


ఆళ్లగడ్డలో పత్తి పంలో నీరు నిల్వ


రుద్రవరం మండలంలో
జలమయమైన పసుపు పంట

ఆళ్లగడ్డ: వ్యవసాయ సబ్ డివిజన్‌లో రెండు రోజుల పాటు వర్షం కురిసింది. దీంతో సబ్ డివిజన్‌లో 8 సెంమీ వర్షపాతం నమోదైంది. గత నెలలో కురవని వర్షాలు ఈ నెలలో సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు కురిశాయి. సబ్ డివిజన్‌లోని రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన మినుము, పత్తి, తదితర పంటలు నీటి మునిగాయి. వర్షాలు సాధారణ వర్షపాతానికంటే ఎక్కువ నమోదు కావడంతో రైతులు జొన్న పంట సాగు చేసుకోవడానికి రైతులు సమాయత్తం అవుతున్నారు.

దొర్నిపాడులో..

మండలంలోని ఆయా గ్రామాల్లో రెండు రోజుల వర్షాలు బాగా కురుస్తున్నాయి. దొర్నిపాడు బాలికల వసతి గృహంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో బాలికల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చాగలమర్రిలో..

మండలంలో రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. శెట్టివీడు, మూడురాళ్లపల్లె, ముత్యాలపాడు గ్రామాల వద్దగల వంకలు పొంగి ప్రవహించటంతో రాకపోకలు స్తంభించి పోయాయి. పెద్దబోదనం వక్కిలేరు జలకళ సంతరించుకుంది. చాగలమర్రి నుంచి ప్రొద్దుటూరుకు వెళ్లి రహదారిలో వంక రోడ్డుపై ప్రవహించటంతో ఆర్టీసీబస్సుల రాకపోకలు నిలిచి పోయాయి. శెట్టివీడు గ్రామంలో విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగింది. రెండు రోజుల పాటు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ముత్యాలపాడులో

నల్లమల అటవీలో, రుద్రవరం మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు, పొంగి ప్రవహించాయి. శనివారం సైతం నల్లమల తీరంలో భారీ వర్షం కురిసింది. ఎల్లావత్తుల, చిన్నకంబలూరు మధ్య కోడిపిల్లవాగు పొంగి ప్రవహించటంతో రాక పోకలు నిలిచిపోయాయి. పేరూరు గ్రామ సమీపంలో ఉన్న వక్కిలేరు నది పొంగి ప్రవహించటంతో రాకపోకలు నిలిచి పోయాయి. డి.కొట్టాల పెద్ద చెరువు, కోటకొండ కోలన్న చెరువులకు 30 శాతం వర్షపు నీరు చేరింది. రుద్రవరం పెద్దరాజు చెరువుకు 10 శాతం వర్షపు నీరు చేరింది.

ఉయ్యాలవాడలో..

మండల పరిధిలో శుక్రవారం, శనివారం 9.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. చెరువులు నిండి పొంగి పొర్లుతున్నాయి. రూపనగుడి ఎర్రవాగు ఉప్పెనలా పంట పొలాలను ముంచేస్తోంది. వరి పంటలు పూర్తిగా వర్షపు నీటితో మునిగి పోయాయి.

శిరివెళ్లలో..

మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు, రైతులకు ఊరట లభిస్తోంది ఖరీఫ్ ప్రారంభమై నెలలు గడుస్తున్న ఆశించిన మేర వర్షాలు కురవక పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రస్తుతం కురిసిన వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతులు అత్యధికంగా వరి పంటను సాగు చేస్తారు. కొంత మంది రైతులు ఇప్పటికే బోరు, బావుల కింద వరి నాట్లు వేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కర్నూలుకు చేరిన ఎల్లెల్సీ నీరు

కర్నూలు(అగ్రికల్చర్): వారం క్రితం తుంగభద్ర జలాశయం నుంచి ఎల్లెల్సీకి వదిలన నీళ్ళు శుక్రవారం కర్నూలు ఎస్ఎస్ ట్యాంకుకు చేరాయి. టీబీ డ్యాం నుంచి 500 క్యూసెక్కులు విడుదల చేస్తే కోడుమూరు సమీపంలోని కేసీ కాలువకు 160 క్యూసెక్కుల నీళ్ళు వస్తున్నాయని ఇందులో 100 క్యూసెక్కులు గాజులదిన్నె జలాశయంలో నిల్వ చేస్తున్నారని, 60 క్యూసెక్కులు కర్నూలు ఎస్ఎస్ ట్యాంకుకు వదులుతున్నామని ఎస్ఈ చంద్రశేఖర్ తెలిపారు. నీటిని మరో 10 రోజులు విడుదల చేయాలని ఎస్ఈ తుంగభద్ర బోర్డు అధికారులను కోరారు.

రుణ మాఫీ చేసి సీజనల్ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- సెప్టెంబర్ 16 నుంచి రైతు విముక్తి యాత్రలు
- అఖిలభారత రైతుకూలీ సంఘం



సమావేశంలో పాల్గొన్న రైతు కూలీ సంఘాల నాయకులు

శ్రీశైలం: రాష్ట్రంలో రైతుల రుణాలు మాఫీ చేసి, సీజనల్ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం డిమాండ్ చేసింది. శనివారం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో తొమ్మిది జిల్లాల రైతు కూలీ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు, రైతు కూలీల సమస్యలపై చర్చించారు. వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న ఉదాసీన వైఖరిని ఎండగట్టారు. సమస్యల పరిష్కారానికి పలు అంశాలను తీర్మానించారు. రుణమాఫీ, గిట్టుబాటుధర కల్పించాలని సెప్టెంబర్ 16 నుంచి దేశవ్యాప్తంగా రైతు విముక్తి యాత్రలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ యాత్రల్లో రైతుకూలీలు సైతం భాగస్వాములు కావాలని కోరారు. దేశంలోని అయిదు మార్గాల్లో అన్ని రాష్ట్రాల గుండా సాగే ఈ యాత్ర చివరకు ఢిల్లీ చేరుకుంటుందని చెప్పారు. సెప్టెంబర్ 16నుంచి 23వ తేదీ దాకా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మీదుగా కర్ణాటకకు కొనసాగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా కార్యదర్శి ఆశీర్వాదం ఆయా జిల్లాల రైతుకూలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

కర్నూలు - ఆంధ్రజ్యోతి: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ సూచించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. జిల్లాలో నంద్యాల, కర్నూలు, ఆదోని, ఆళ్లగడ్డ, తదితర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచిస్తుంది. ఈ పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని వీఆర్‌వో, తహసీల్దార్, ఎంపీడీవోలు, ఆర్డీవోలకు ఆయన సూచించారు. కుందూ నది తదితర నదుల పరివాహకంలోని లోతట్టుప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వరద వచ్చే సూచన కనిపిస్తే తక్షణమే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, ఎక్కడైనా వరద సూచనలు కనిపిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.

రూ.5లక్షల విలువైన వజ్రం లభ్యం

తుగ్గలి: మండలంలోని జొన్నగిరి గ్రామంలో ఓ వ్యవసాయ కూలీకి వజ్రం దొరికింది. రూ.5లక్షలకు స్థానిక వ్యాపారి దీన్ని కొన్నాడు. జొన్నగిరిలో అడపాదడపా కురిసిన వర్షాలకు వ్యవసాయ కూలీ పొలం పనుల నిమిత్తం వెళ్లాడు. వేరుశనగ పంటలో కలుపు తీస్తుండగా వజ్రం కనిపించింది. దీన్ని స్థానిక వ్యాపారి వద్దకు తీసికెళ్లాడు. వ్యాపారి దాన్ని రూ.5లక్షలకు కొన్నాడు. ఈ కష్ట కాలంలో వజ్రం లభ్యం కావడంతో అతని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

కర్నూలువ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	37	3460	3925
ఆముదం	8	4182	4182
ఉల్లి	7197	790	1906

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	262	3369	5633
వేరుశనగ	464	2616	4969
ఆముదం	7	6167	4222

గణపతి నవరాత్రులకు అంకురార్పణ

శ్రీశైలం: శ్రీగిరిపై వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి నవరాత్రోత్సవాలకు అంకురార్పణ చేశారు. మల్లన్న సన్నిధిలో శుక్రవారం ఉదయం గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సాక్షిగణపతి ఆలయం వద్ద నవరాత్రి ఉత్సవ పూజలు ప్రారంభించారు. తదుపరి ప్రధాన ఆలయ ప్రాంగణంలో ఈవో భరత్‌గుప్తా దంపతులు, ప్రధాన అర్చకులు పీఠం మల్లయ్యస్వామి, ఆస్థాన పండితులు పూర్ణానందులతోపాటు ఇతర అర్చక, వేదపండిత గణం సంప్రదాయబద్ధంగా యాగశాల ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8.10 గంటలకు అర్చకులు, వేదపండితులు అధికారులు యాగశాల ప్రవేశం చేసి వేద స్వస్తి, శివసంకల్పం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, కంకణపూజ, రుత్విగ్వరణం, కంకణధారణ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి పంచలోహ గణపతిమూర్తికి ప్రత్యేక పూజలు జరిపారు. వేదపండితులకు ఈవో దీక్షావస్త్రాలు అందజేశారు. తిరిగి సాయంత్రం అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, ఉపాంగ హవనాలు, గణపతి హోమాద క్రతువులు జరిపారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు 9 రోజులపాటు గణపతికి ప్రత్యేక పూజలు చేస్తారు.



ఆలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు

కొలువుదీరిన మట్టి వినాయకుడు...

ఉభయ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై అందమైన మట్టి(మృత్తికా) వినాయకుడు కొలువుదీరాడు. దేవస్థానం నెలకొల్పిన మట్టి వినాయకుడికి ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ఈవో భరత్‌గుప్తా, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ నిరుద్యోగులకు డ్రైవింగ్, డీజిల్ మెకానిక్‌కు ఉచితంగా శిక్షణ

కర్నూలు(కలెక్టరేట్): మైనార్టీ నిరుద్యోగులకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు మహమ్మద్ అంజాద్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్‌టీసీ జోనల్ కాలేజీలో హెవీ/లైట్ మోటార్ వెహికల్ నడపడంలో శిక్షణ, డీజిల్ మెకానిక్‌కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. హెవీ మోటార్ వెహికల్ శిక్షణకు 22 నుంచి 33 సంవత్సరాల మధ్య వయసు ఉండి పది పాసై ఎల్ఎంఎల్ లైసెన్స్, బ్యాడ్జి ఉన్న అభ్యర్థులు అర్హులని, వీరికి 40 రోజులు శిక్షణ ఇస్తారని, లైట్ మోటార్ వెహికిల్ శిక్షణకు 18 నుంచి 33 సంవత్సరాల మధ్య వయసు పది పాసైన అభ్యర్థులు అర్హులని, వీరికి 25 రోజులు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

డీజిల్ మెకానిక్ శిక్షణకు 18 నుంచి 33 సంవత్సరాల మధ్య వయసు ఉండి పది పాస్/ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని, వీరికి 4 నెలలు శిక్షణ ఇస్తారని తెలిపారు.

'పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి'

కర్నూలు(కలెక్టరేట్): 2017-18 విద్యా సంవత్సరానికి పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా .రాంప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాని, ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. అర్హులు దరఖాస్తులను సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలోపు కర్నూలు వైద్యకళాశాలలో అందజేయాలన్నారు. పేరు నమోదుకు రూ.100 చెల్లించాలని దరఖాస్తు ఫారాలు కర్నూలు వైద్య కళాశాలలోను లభిస్తాయన్నారు. కోర్సుల్లో ప్రవేశానికి కర్నూలు వైద్య కళాశాలలో మొదటి విడత కౌన్సిలింగ్ సెప్టెంబర్ 15న, రెండో విడత కౌన్సిలింగ్ 22 న జరుగుతుందని పేర్కొన్నారు. పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులు స్వీకరించమని తెలిపారు.

బ్రాహ్మణ వింతతువులు, వృద్ధులకు పింఛన్ పెంపు

కర్నూలు(సి.క్యాంప్): భర్త నుంచి విడిగా ఉంటూ ఎటువంటి ఆధారం లేక ఒంటరిగా జీవిస్తున్న మహిళ కు, వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఇప్పటి వరకు రూ. 1000 పింఛన్ ఇస్తున్నారు. వీరికి ప్రభుత్వం అదనంగా మరో రూ. 2000 ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రా హ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్యకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలా ఖరులోపు విడాకుల పత్రం, ఆధార్ నెంబర్, కుల ధ్రువీకరణ పత్రంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ సంఘం జి ల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

మరిన్ని వివరాలకు నగరంలోని బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో కాని 98486 26166ను సంప్రదించాలని కోరారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అర్జున్ రెడ్డి, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, వివేగం, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** వీఐపీ -2, వివేగం, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, ఎ జెంటిల్‌మన్, ప్రతీకారం **విక్టరీ:** డీజే

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'
- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్ల ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	g	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE


ఉయ్యాలవాడ మండలంలో
చెరువు నిండి అలుగుపై నుంచి పారుతున్ననీరు


శెట్టివీడు వంకపై ప్రవహిస్తున్న వరద నీరు దృశ్యం


చింతల చెరువులో నీట మునిగిన వరి పంట


చాగలమర్రిలో నీట మునిగిన మల్లెపూల తోటలు


ఆదోనిలోని ఎల్‌బీ స్ట్రీట్‌లో మోకాళ్లోతు నీరు చేరిన దృశ్యం


వరద నీటితో నిండుగా పారుతున్న పాలేరు వంక


వేదవతి పొంగి పొర్లడంతో
పుట్టిలో ప్రయాణం

భారీ వర్షం

జిల్లాలో శుక్ర, శనివారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంటలు నీటమనిగాయి. ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు పూర్తవుతున్నా ఓ భారీ వర్షం లేదు. దీంతో అడపాదడపా కురిసిన వర్షాలకు వేసిన పంటలు ఎండు ముఖం పట్టాయి. శనివారం వర్షం కురవడంతో పంటలకు ప్రాణం పోసినట్లయింది.

అవుకులో 20 సెం.మీ..చాగలమర్రిలో 15 సెం.మీల వర్షం ● పొంగిపొర్లిన వాగులు, వంకలు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. నంద్యాల ప్రాంతంలోని కందూ పరవళ్లు తొక్కుతోంది. శుక్రవారం 24.6 మి.మీ., శనివారం 12.5 మి.మీ. వర్షం నమోదైంది. నల్లమల పరిధిలోని మండలాల్లో అత్యధిక వర్షం పడింది. శుక్రవారం అవుకులో 20 సెం.మీ, చాగల మర్రిలో 15 సెం.మీ. వర్షం కురిసింది. శనివారం ఆదోని డివిజన్‌లోని హొళగొందలో 41 మి.మీ., హాల హర్విలో 31.8 మి.మీ. ఆదోనిలో 22.8 మి.మీ., ఆలూరులో 20 మి.మీ., ఆస్పరిలో 22 మి.మీ. వర్షం నమోదైంది. ఆగస్టులో 135 మి.మీ. వర్షం నమోదు కావాలి. ఇప్పటికి 123.4 మి.మీ. వర్షం కురిసింది. జిల్లాలో వారం నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు స్వల్పకాలిక పంటలకు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్ సాగు విస్తీర్ణం 5.36 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటి దాకా 4.53 లక్షల హెక్టార్లలో పంటలు వేశారు. దీంతో జిల్లాలో అక్కడక్కడా పంటలు మునిగిపోయి రైతులు నష్టపోయారు.

● చాగలమర్రి మండలంలో పెద్దబోదనం వక్కిలేరు జలకళ సంతరించుకుంది. చాగలమర్రి-ప్రొద్దుటూరు రహదారిలో వంక రోడ్డుపై ప్రవహించటంతో ఆర్టీసీబస్సుల రాకపోకలు నిలిచి పోయాయి. శెట్టివీడులో విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ కూలడంతో రెండు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. ముత్యాలపాడులో రెండు మట్టిమిద్దెలు కుప్పకూలాయి. పలు గ్రామాల్లో మినుము, మిరప, వరి, మొక్కజొన్న, పసుపు, పత్తి పంటలు నీట మునిగాయి.

● రుద్రవరం మండలంలోని నల్లమల తీరంలో భారీ వర్షం కురిసింది. ఎల్లావత్తుల, చిన్నకంబలూరు గ్రామాల మధ్య కోడిపిల్లవాగు, పేరూరు సమీపంలో వక్కిలేరు పొంగి ప్రవహించటంతో రాకపోకలు నిలిచి పోయాయి. డి.కొట్టాల పెద్ద చెరువు, కోటకొండ కోలన్న చెరువులకు వర్షపు నీరు చేరింది.

● ఉయ్యాలవాడ మండలంలో రూపనగుడి ఎర్రవాగు పంట పొలాలను ముంచేసింది. వరి పూర్తిగా మునిగి పోయింది. వాగులు, వంకలు ఏకమై కుందూనది ప్రవహిస్తోంది. అయితే ఈ వర్షం పత్తి, మిరప, కంది, మొక్కజొన్న తదితర పంటలకు అనుకూలంగా మారింది.

● చాగలమర్రి మండలంలో రెండు నెలలుగా నీరు లేక ఒట్టిపోయిన రాజోలి ఆనకట్ట పొంగి ప్రవహించింది. 3 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. ఆనకట్ట పక్కన కుందూనదికి 2 గేట్లను ఎత్తి కడప జిల్లావైపు నీరు విడుదల చేశామన్నారు.

● మహానంది మండలంలోని నల్లమలలో పాలేరు వంకతో పాటు సన్యాసి వంక, దోరి వంక, పిల్లకావలువ, ఇంజుమాని వంకలు, రాళ్ల వంక ప్రవహించాయి. వరి, పసుపు, అరటి, మొక్కజొన్న, మినుము పంటలు నీట మునిగాయి. తమ్మడపల్లె చెరువు, బొల్లవరం చెరువు, గోపవరం చెరువు, నందిపల్లె చెరువు, పుట్టుపల్లె గొల్లవాని కుంట చెరువులు సగం నిండాయి. దీంతో వరి సాగుకు అనుకూలంగా మారింది.

● ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పట్టణంలో వర్షానికి లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. సోగనూరు జీఆర్పీ రిజర్వాయర్‌లోకి వంకల నుంచి వర్షపు నీరు చేరుతోంది. జీడీపీ ప్రాజెక్టులోకి సైతం నీరొస్తోంది.

● హాలహర్వి మండలంలో వేదవతి నిండుకుండలా ప్రవహించింది. నాలుగేళ్లుగా వర్షాలు లేక రబీలో పంటలు సాగు చేసుకోలేక అల్లాడిన రైతులకు ఈ వర్షం ఊరటనిచ్చింది.

● ఆదోని పట్టణంలో భారీ వర్షం కురిసింది. వీధులన్నీ జలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎల్‌బీ స్ట్రీట్‌లో మురుగు నీరు రహదారిపైకి చేరింది.

● కర్నూలులో శుక్రవారం రాత్రి, శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల వీధులు జలమయమయ్యాయి.


అహోబిలంలో కొండలపై నుంచి వస్తున్న వర్షపునీరు


దొర్నిపాడు బాలికల వసతి గృహంలో నిలిచిన వర్షపు నీరు



ఎలుక వాహనుడికి.. అశ్వరథం.. (రాంభొట్ల దేవాలయంలో..)


నిలువెల్ల తియ్యందనం.. (ఆళ్లగడ్డలో చెరుకు గడలతో)


బాహుబలి రథాన్ని లాగుతూ.. (ఆదోని)


అమ్మా, నాన్నతో అరుదెంచిన వేళ..(కర్నూలులోని మించిన్‌బజార్‌లో)


పంచముఖ గణపతి.. పాహిమాం.. (కర్నూలులో..)


కుమ్మరి వీధిలో.. (కర్నూలు)


రాజకీయ గణపతి.. (ఆదోనిలో..)

కొలువు దీరిన గణనాథులు

గణనాథుడి నవరాత్రోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా విభిన్న రూపాల్లో బొజ్జ గణపతి భక్తులను అనుగ్రహిస్తున్నారు. చవితి రోజు ఉండ్రాళ్లు, కుడుములను, ఫలాలను, చెరకు గడలను నైవేద్యంగా స్వీకరించాడు. ఉదయం, సాయంకాలం పూజలకు భక్తులు భారీగా హాజరవుతున్నారు.

మట్టి విగ్రహాలు ఈ ఏడాది ఎక్కువగా కనిపిస్తున్నాయి.


కర్నూలు ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో..


నిలువెల్లా చెరుకులే.. (ఎమ్మిగనూరులో)


గణేష్ తిలక్ (నంద్యాలలో)


మద్దికెరలో బాహుబలి అలంకరణ

కర్నూలు ఉద్యోగనగర్‌లో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో




నగరంలోని కుమ్మరి వీధిలో..


బాలాజీనగర్‌లో..


పత్తికొండలో..


ముజఫర్ నగర్ రెండో వీధిలో..



నగరంలో పూజలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు టీజీ


కౌతాళంలో


పూజలు చేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, అధికారులు


విద్యాగణపతి..(కర్నూలులో ఎస్పీ)


పర్యావరణ గణపతి.. కర్నూలులోని బ్రాహ్మణ వీధిలో


మద్దికెరలో

'ప్రార్థనా మందిరాల వద్ద పరిశుభ్రత పాటించాలి'

ఆదోని టౌన్: వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా హిందూ ముస్లింల ప్రార్థనా మందిరాల వద్ద పరిశుభ్రతను పాటించాలని టీడీపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ తిమ్మప్ప, కౌన్సిలర్ వైజీ బాలాజీ కోరారు. శనివారం మున్సిపల్ ఇంజినీర్ విశ్వనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పండుగల సందర్భంగా అన్ని ప్రాంతాలలో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేయాలని కోరారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద వీధి దీపాలు వెలగకపోవడంతో ఆవైపు ఉన్న కాలనీలవాసులు నానావస్థలు పడుతున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొలువుదీరిన లంబోదరుడు

గణనాథుడి నామస్మరణంతో మార్మోగిన పట్టణం

ఘనంగా వినాయక చవితి



నాగదేవతల అవతారంలో పూజలందుకుంటున్న బొజ్జగణపయ్య



అంబేద్కర్‌నగర్‌లో కొలువుదీరిన మహా గణనాథుడు



గోవు కడుపులో విఘ్నేశ్వరుడు

ఆదోని: పట్టణంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం వీధివీధినా బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. ఏ సందు చూసినా వినాయకులు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఐదు రోజులు భక్తుల పూజలందుకొని మంగళవారం తుంగభద్రమ్మ ఒడిలో (ఎల్లెల్సీ కాల్వ) నిమజ్జనం కానున్నాయి. హౌసింగ్ బోర్డు (ఎంఐజీ) కాలనీలో హరిద్ర వినాయక మిత్ర మండలి నాయకులు మారుతి, వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఆర్డీవో ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లో వెలసిన లంబోదరుడికి టీడీపీ యువ నాయకులు సిద్ధార్థనాయుడు, మారుతి, త్రీటౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ విజయ్, లక్ష్మీనారాయణ పూజలు నిర్వహించారు. ఎల్‌బీ స్ట్రీట్‌లో వెలసిన నటరాజ అవతారంలో వినాయకుడు, సట్టబజార్‌లో మత్స్యావతారంలో గణనాయకుడు, రాంజల రోడ్డులోని పార్కు దగ్గర ఏర్పాటు చేసిన అనంతపద్మనాభ స్వామి ఆకారంలో ఉన్న వినాయకుడు, నేషనల్ స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన సిద్ధిప్రియ వినాయక మిత్ర మండలి సభ్యులు బీటీ ప్రభాకర్‌నాయుడు, మంజు, వెంకోబ, రవి, గణేశ్ ఆధ్వర్యంలో సింహాల రూపంలో ఉన్న బొజ్జగణపయ్యకు కాలనీవాసులు అక్కడికి చేరుకొని పూజలు నిర్వహించారు. వడ్డేగేరిలోని వినాయకుడు, 7వ వార్డులోని కృష్ణుడు ఆకారంలో ఉన్న లంబోధరుడికి యశోదమ్మ జలాభిషేకం చేస్తున్నది అందరిని ఆకర్శించాయి. 4వ వార్డులోని బుద్దుడు అవతారంలో ఉన్న గణనాథుడు, సరస్వతి అవతారంలో ఉన్న వినాయకుడు, దండుగేరిలోని భారీ వినాయకుడు, గణేష్ సర్కిల్‌లోని భారీ బొజ్జగణపయ్యలు పూజలు అందుకున్నారు. అనంతరం మండపాల దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కౌడల్‌పేటలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కోటి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అవతారంలో ఉన్న వినాయకుడు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



హౌసింగ్ బోర్డు కాలనీలో లంబోదరుడు



దండుగేరిలో గణనాథుడు



సింహావతారంలో గణపయ్య











వడ్డేగేరిలో అన్నదానం నిర్వహిస్తున్న మండలి సభ్యులు, బుద్ధుడు అవతారంలో వినాయకుడు, సరస్వతి మాతను ఎత్తుకొని పూజలందుకుంటున్న వినాయకుడు, వెంకటేశ్వర గణనాథుడు, కాంత్రినగర్‌లో వెలసిన మహా గణనాథుడు

108లో ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన మహిళ

ఆలూరు రూరల్: మొళగవల్లి గ్రామానికి చెందిన పద్మావతి అనే మహిళ శుక్రవారం ఉదయం 108లో ఇద్దరు మగబిడ్డలకు జన్మనిచ్చింది. పద్మావతికి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఆదోనికి వెళ్తుండగా ఆస్పరి సమీపంలో ఇద్దరు మగపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని 108 ఈఎంపీ షఫీ, పైలెట్ నూర్‌బాషా విలేఖరులకు తెలిపారు.



ఇద్దరు మగపిల్లలు

'కుమార్‌గౌడ్ మృతి కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌కు తీరనిలోటు'

ఆదోని(అగ్రికల్చర్): పత్తి వ్యాపారి, పారిశ్రామికవేత్త కుమార్‌గౌడ్ మృతి కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌కు తీరనిలోటని కాటన్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొంక వెంకటరమణ, వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం అసోసియేషన్ కార్యాలయంలో కుమార్‌గౌడ్ మృతికి సంతాప సభ ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుమార్‌గౌడ్ అసోసియేషన్‌కు చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భద్రినారాయణప్ప, సోమశేఖర్ గౌడ్, లక్ష్మణరావు, సూగూరప్ప, ఎగ్గాటి ప్రతాప్, బసవరాజు, అమరేష్‌గౌడ్, బిల్‌పిన్ పీషా పాల్గొన్నారు.

కుమార్‌గౌడ్ మృతి పట్ల సంతాపం

ఆస్పరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి పట్ల టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శనివారం సంతాపం తెలిపారు. కుమార్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌కుమార్, మారేష్, మహేష్, టీడీపీ నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

'జలచౌర్యానికి పాల్పడితే చర్యలు'

హాలహర్వి: జిల్లాలో తాగునీటి కోసం వదిలిన ఎల్లెల్సీ కాల్వ నీటిని జలచౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లెల్సీ ఏఈ హుసేన్‌సాబ్, ఎస్‌ఐ కృష్ణమూర్తి అన్నారు. శనివారం వారు ఎల్లెల్సీ కాల్వపై గస్తీ నిర్వహణలో భాగంగా మాట్లాడారు. రైతులు అక్రమంగా మోటార్ల ద్వారా, గాలిపైపుల ద్వారా పంటల సాగుకు నీటిని మళ్లిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టీబీపీ బోర్డు అధికారులు సాగునీటి పట్ల నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. అందువల్ల రైతులు జలదోపిడీకి పాల్పడకూడదని పేర్కొన్నారు.

ఘనంగా వినాయక చవితి

బొజ్జ గణపయ్యలకు పూజలు చేసిన భక్తులు





ఆలూరులోని కోట వీధిలో పూజలు చేస్తున్న చిన్నారులు, స్టేట్ బ్యాంక్ వద్ద వెలసిన గణపయ్య, కటికవీధిలో కొలువుదీరిన గణనాథుడు

ఆలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. మండపాల వద్ద గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఆలూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట, మెయిన్‌బజార్‌లో, ఎస్‌బీఐ కాలనీ, కటికవీధి, హింద్రిప్రేమ్ మండలి, సాయిబాబా ఆలయం వద్ద భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని మొళగవల్లి, హత్తిబెళగల్, కురువల్లి, కమ్మరచేడు, మణేకుర్తి, హుళేబీడు, తుంబళబీడ, ముద్దనగేరి, అరికెర, కురుకుంద, మూసానపల్లి గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

హొళగుంద మండలంలో వాడవాడలా వినాయక విగ్రహాలను భక్తులు ప్రతిష్ఠించారు. దేవమ్మవ్వ దేవాలయం, దక్షిణమూర్తి, భోగేశ్వర, నీలకంఠేశ్వర, సిద్ధప్పతాత మఠం వద్ద, బస్టాండులో, పేటబసవేశ్వర, అయోధ్యనగర్, బీసీ, ఎస్సీ కాలనీలలో విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు.

చిప్పగిరిలో..

మండలంలో చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని దౌల్తాపురం, ఏరూరు, ఖాజీపురం, నగరడోన, నంచర్ల, చిప్పగిరి గ్రామాల్లో భారీ గణనాథులను కొలువుదీర్చి ప్రత్యేక పూజలను విశేషంగా నిర్వహించారు. యువకులు, పిల్లలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

హాలహర్విలో..

మండలంలో గణనాథుడి విగ్రహాలు వాడవాడలా వెలిసాయి. భక్తులు చవితి సందర్భంగా విగ్రహాలకు విద్యుదీపాల అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధికో వినాయకుని విగ్రహాలతో గ్రామాల్లో వీధులన్నీ కనువిందుగా మారాయి. గత ఏడాదికన్నా ఈ ఏడాది అధిక విగ్రహాలతో చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఆస్పరిలో..

మండలంలో చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆస్పరిలో 12 చోట్ల, కైరుప్పల గ్రామంలోని వీరభద్రస్వామి రథశాల వద్ద భారీ వినాయకుడి విగ్రహాలను కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించిన అనంతరం ఆదివారం నిమజ్జనంతో వేడుకలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.





హొళగుందలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం, హాలహర్వి మండలం బాపురంలో నాగ పడకల వినాయకుడు, ఆస్పరి మండలం కైరుప్పలలో కొలువుదీరిన వినాయకుడు

'కుమార్‌గౌడ్ సంతాప సభకు తరలిరండి'

ఆలూరు: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి టీడీపీకి తీరనిలోటని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామనాథ్ యాదవ్ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఆలూరు పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో కుమార్‌గౌడ్ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం నుంచి అన్ని మండలాల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేవంలో టీడీపీ నాయకులు కురువ జయరామ్, నర్సప్ప, వైస్ సర్పంచ్ శివప్రసాద్‌శెట్టి, ఎంపీటీసీ భాస్కర్, జిల్లా నాయకుడు నారాయణ, కొమ్ము రామాంజనేయులు పాల్గొన్నారు.

గదులు ప్రారంభం

ఆలూరు రూరల్: మండలంలోని ఎల్లార్తి గ్రామంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆదోని మంగళ కులదైవచారం ఆధ్వర్యంలో రూ.10లక్షలతో నిర్మించిన వసతి గదులను శనివారం ఎల్లార్తి దర్గా నిర్వాహకుడు మల్లికార్జున ప్రారంభించారు. నాయీబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆదోని నాయీబ్రాహ్మణ సంఘం కార్యదర్శి ఈరన్న, కోశాధికారి కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో నర్సప్ప, రవి పాల్గొన్నారు.

'రైతులకు పంటల ఇన్సురెన్స్ చెల్లించాలి'

ఆలూరు రూరల్: వాతావరణ బీమా కట్టిన రైతులకు ఇన్సురెన్స్‌ను వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా రైతులు పంటలు పండక ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు ఇన్సురెన్స్ చేసుకున్నా ఇన్సురెన్స్ మాత్రం రైతులకు అందడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి మునిస్వామి, రైతు సంఘం కార్యదర్శి జగదీష్, శాంతకుమార్ పాల్గొన్నారు.

ఆదోనిలో భారీ వర్షం

ఆదోని: పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో వీధులన్నీ జలమయం కావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎల్‌బీ స్ట్రీట్‌లో మురుగు నీరు రహదారిపై చేరాయి. డీఎస్పీ బంగ్లా రోడ్డులో మురుగు నీరు వెళ్లేందుకు కాల్వలు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్డుపైకి చేరాయి. రైతుబజార్‌లోకి వర్షపునీరు చొచ్చుకొచ్చాయి. పురవీధులన్నీ జలమయమయ్యాయి.

హాలహర్విలో..

హాలహర్వి: మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. గ్రామాల వీధులన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. వెలవెలబోతున్న వేదవతి నిండుకుండలా ప్రవహించింది. గత నాలుగేళ్లుగా వర్షాలు లేక రబీలో పంటలు సాగు చేసుకోలేక కరువుతో అల్లాడిపోతున్న రైతులకు కురిసిన ఈ వర్షం కాస్త ఊరటనిచ్చింది. ఇలాంటివి రెండు వర్షాలు కురిస్తే ఈ ఏడాది రబీలో జొన్న, శనగ, పొద్దుతిరుగుడు పంటలు సాగు చేసుకోవచ్చని రైతన్నలు ఆశాభావం వ్యక్తపరిచారు.

హొళగుందలో..

హొళగుంద(ఆలూరు రూరల్): హొళగుంద మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లో సైతం వీధులన్నీ జలమయమయ్యాయి. శనివారం కురిసిన వర్షానికి పొలాలు పదునయ్యాయి.



నిట్రవట్టిలో జలమయమైన వీధులు

'వాల్మీకి యువకులకు రుణాలు అందించండి'

ఆలూరు: వాల్మీకి కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూతనందించాలని ఆలూరు వాల్మీకి సంఘం నాయకులు ఆనంద రాజు, మల్లేష్, శేకన్న, గంగప్ప రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బీటీ నాయుడును శనివారం కలిసి విన్నవించారు. అలాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కోరారు.



బీటీ నాయకుడును సన్మానిస్తున్న ఆలూరు వాల్మీకి సంఘ నాయకులు

విద్యార్థులకు బహుమతి ప్రదానం

ఆస్పరి: మండలంలో 2016-17 పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన జడ్పీ, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బహుమతి ప్రదానం చేశారు. రిటైర్డ్ తహసీల్దార్ రోషన్‌ఆలి, ఎంపీడీవో సలీంబాషా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు శ్రీనివాసులు బహుమతి ప్రదానం చేశారు.



'ప్రార్థనా మందిరాల వద్ద పరిశుభ్రత పాటించాలి'

ఆదోని టౌన్: వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా హిందూ ముస్లింల ప్రార్థనా మందిరాల వద్ద పరిశుభ్రతను పాటించాలని టీడీపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ తిమ్మప్ప, కౌన్సిలర్ వైజీ బాలాజీ కోరారు. శనివారం మున్సిపల్ ఇంజినీర్ విశ్వనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పండుగల సందర్భంగా అన్ని ప్రాంతాలలో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేయాలని కోరారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద వీధి దీపాలు వెలగకపోవడంతో ఆవైపు ఉన్న కాలనీలవాసులు నానావస్థలు పడుతున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొలువుదీరిన లంబోదరుడు

గణనాథుడి నామస్మరణంతో మార్మోగిన పట్టణం

ఘనంగా వినాయక చవితి



అంబేద్కర్‌నగర్‌లో కొలువుదీరిన మహా గణనాథుడు



నాగదేవతల అవతారంలో పూజలందుకుంటున్న బొజ్జగణపయ్య



దండుగేరిలో గణనాథుడు



గోవు కడుపులో విఘ్నేశ్వరుడు



హౌసింగ్ బోర్డు కాలనీలో లంబోదరుడు



సింహావతారంలో గణపయ్య

ఆదోని: పట్టణంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం వీధివీధినా బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. ఏ సందు చూసినా వినాయకులు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఐదు రోజులు భక్తుల పూజలందుకొని మంగళవారం తుంగభద్రమ్మ ఒడిలో (ఎల్లెల్సీ కాల్వ) నిమజ్జనం కానున్నాయి. హౌసింగ్ బోర్డు (ఎంఐజీ) కాలనీలో హరిద్ర వినాయక మిత్ర మండలి నాయకులు మారుతి, వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఆర్డీవో ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లో వెలసిన లంబోదరుడికి టీడీపీ యువ నాయకులు సిద్ధార్థనాయుడు, మారుతి, త్రీటౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ విజయ్, లక్ష్మీనారాయణ పూజలు నిర్వహించారు. ఎల్‌బీ స్ట్రీట్‌లో వెలసిన నటరాజ అవతారంలో వినాయకుడు, సట్టబజార్‌లో మత్స్యావతారంలో గణనాయకుడు, రాంజల రోడ్డులోని పార్కు దగ్గర ఏర్పాటు చేసిన అనంతపద్మనాభ స్వామి ఆకారంలో ఉన్న వినాయకుడు, నేషనల్ స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన సిద్ధిప్రియ వినాయక మిత్ర మండలి సభ్యులు బీటీ ప్రభాకర్‌నాయుడు, మంజు, వెంకోబ, రవి, గణేశ్ ఆధ్వర్యంలో సింహాల రూపంలో ఉన్న బొజ్జగణపయ్యకు కాలనీవాసులు అక్కడికి చేరుకొని పూజలు నిర్వహించారు. వడ్డేగేరిలోని వినాయకుడు, 7వ వార్డులోని కృష్ణుడు ఆకారంలో ఉన్న లంబోధరుడికి యశోదమ్మ జలాభిషేకం చేస్తున్నది అందరిని ఆకర్శించాయి. 4వ వార్డులోని బుద్దుడు అవతారంలో ఉన్న గణనాథుడు, సరస్వతి అవతారంలో ఉన్న వినాయకుడు, దండుగేరిలోని భారీ వినాయకుడు, గణేష్ సర్కిల్‌లోని భారీ బొజ్జగణపయ్యలు పూజలు అందుకున్నారు. అనంతరం మండపాల దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కౌడల్‌పేటలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కోటి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అవతారంలో ఉన్న వినాయకుడు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







వడ్డేగేరిలో అన్నదానం నిర్వహిస్తున్న మండలి సభ్యులు, బుద్ధుడు అవతారంలో వినాయకుడు, సరస్వతి మాతను ఎత్తుకొని పూజలందుకుంటున్న వినాయకుడు, వెంకటేశ్వర గణనాథుడు, కాంత్రినగర్‌లో వెలసిన మహా గణనాథుడు

108లో ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన మహిళ

ఆలూరు రూరల్: మొళగవల్లి గ్రామానికి చెందిన పద్మావతి అనే మహిళ శుక్రవారం ఉదయం 108లో ఇద్దరు మగబిడ్డలకు జన్మనిచ్చింది. పద్మావతికి పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఆదోనికి వెళ్తుండగా ఆస్పరి సమీపంలో ఇద్దరు మగపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని 108 ఈఎంపీ షఫీ, పైలెట్ నూర్‌బాషా విలేఖరులకు తెలిపారు.



ఇద్దరు మగపిల్లలు

'కుమార్‌గౌడ్ మృతి కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌కు తీరనిలోటు'

ఆదోని(అగ్రికల్చర్): పత్తి వ్యాపారి, పారిశ్రామికవేత్త కుమార్‌గౌడ్ మృతి కాటన్ మర్చెంట్ అసోసియేషన్‌కు తీరనిలోటని కాటన్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొంక వెంకటరమణ, వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం అసోసియేషన్ కార్యాలయంలో కుమార్‌గౌడ్ మృతికి సంతాప సభ ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుమార్‌గౌడ్ అసోసియేషన్‌కు చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భద్రినారాయణప్ప, సోమశేఖర్ గౌడ్, లక్ష్మణరావు, సూగూరప్ప, ఎగ్గాటి ప్రతాప్, బసవరాజు, అమరేష్‌గౌడ్, బిల్‌పిన్ పీషా పాల్గొన్నారు.

కుమార్‌గౌడ్ మృతి పట్ల సంతాపం

ఆస్పరి: రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ మృతి పట్ల టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శనివారం సంతాపం తెలిపారు. కుమార్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌కుమార్, మారేష్, మహేష్, టీడీపీ నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

మల్లన్న సేవలో గుంటూరు జిల్లా దివ్యదర్శనం భక్తులు

శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని గుంటూరు జిల్లా రొంపిచెర్ల మండలానికి చెందిన దివ్యదర్శన భక్తులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సదరు భక్తులు భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మ వార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శన భక్తులు ఆలయ ప్రధాన గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయదేవాలయ సందర్శన అనంతరం భక్తబృందానికి వేదపండితులు ఆశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, విభూతి, కుంకుమ, కైలాస కంకణాలు అందజేసి సత్కరించారు.

సున్నిపెంటలో విజృంభిస్తున్న డెంగ్యూ

● ఇద్దరికి నిర్ధారణ

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలో డెంగ్యూ విజృంభిస్తుంది. పట్టణంలో అపరిశుభ్రత నెలకొంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పట్టణంలో ఇద్దరికీ డెంగ్యూ వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. సున్నిపెంటలో వారానికి ఒకసారి తాగునీరు సరఫరా అవుతుంది. ఈ నీటిని నిల్వ చేసుకొని తాగుతున్నారు. అయితే నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడం, మూతలు పెట్టకపోవడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గత వారం రోజుల క్రితం కుమారస్వామి వీధికి చెందిన 12సంవత్సరాల బాలుడుకి జ్వరం రావడంతో తల్లిదండ్రులు వైద్యశాలలో చేర్పించారు. మూడు రోజుల పాటు చికిత్సలు అందించి చివరకు జిల్లా వైద్యశాలకు తీసుకెళ్లాని వైద్యులు సూచించారు. జిల్లా వైద్యశాలలో రక్తపరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరంగా తెలింది. దీంతో అక్కడే ఉండి వైద్యచికిత్సలు నిర్వహించుకుంటున్నారు. అ లాగే లేబర్‌కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద నివాసం ఉన్న ఓ చిన్నారి గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు చే యించుకుంటున్నారు. దోమల నివారణలో అధికారులు విఫల మయ్యారు. ఇప్పటికైనా అధికారులు పట్టణంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీశైలంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతి



శ్రీశైలం: శ్రీశైలంలో 60ఏళ్ల గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. 18వ తేదీ న క్షేత్రపరిధిలోని ల డ్డూ కౌంటర్ల పరిసరాల్లో ఓ వృ ద్ధుడు వెళుతూ మూర్చ వ చ్చి కిందపడడంతో తీవ్ర గాయమైంది. వృద్ధుడిని ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. కేసున మోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.

ఐటీడీఏ సూపరింటెండెంట్ మృతి

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పార్థసారధి(50)గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. పార్థసారధి మృతదేహానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి, ఐటీడీఏలోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది, గిరిజన నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.

శ్రీశైలంలో 782.50అడుగుల నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి 782.50అడుగులుగా జలాశయ నీటినిల్వలు 21.3228టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 31డిగ్రీలు, కనిష్టంగా 21డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 40క్యూసెక్కుల నీరు ఆవిరైంది.

మల్లన్న సేవలో ఎమ్మెల్యే బుడ్డా



శ్రీశైలం: శ్రీశైల మహాపుణ్యక్షేత్రాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన భ్రమ రాం బ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని రుద్రాభిషేకం, కుంకుమా ర్చన పూజలు నిర్వహించు కున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన ఎమ్మెల్యే బుడ్డాకు దేవస్థానం అధికారులు రాజగోపురం వద్ద ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు ముగిశాక అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు సంప్రదా యబద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా అధికారురు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలతో సత్కరించారు. బుడ్డా వెంట మండల టీడీపీ నాయకులు మహ్మద్‌రఫీ, శ్రీనివాసరెడ్డి, జీవులానాయక్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కె.సుబ్బారావు



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కె.సుబ్బారావు

ఇంటర్ విద్యార్థులకు మల్లన్న భోజనం

● శ్రీశైల దేవస్థాన నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ● ప్రారంభించిన కర్నూలు జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కె.సుబ్బారావు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మల్లన్న భోజనం అందిస్తున్నారు. శ్రీశైల దేవస్థాన ఆలయ కార్యనిర్వహణాధికారి డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా సహకారంతో నిత్యాన్నదానం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్నారు. శనివారం కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కె.సుబ్బారావు ప్రారంభించారు. పలువురు విద్యార్థులకు భోజనం వడ్డించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ పీవీ.హరిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కె.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. 400మంది విద్యార్థులకు మహా ప్రసాదం ప్రతిరోజు అందుతుందని తెలిపారు. అలాగే అఖిలభారత రెడ్ల సత్ర సమాఖ్యకు చెందిన తాతిరెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివిన వారు ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారన్నారు. మంచిగా చదువుకుంటే భవిష్యత్తు ఉంటుందన్నారు. మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్స్, గ్లాసులు, వంట పాత్రలు, శ్రీశైలం నుంచి కళాశాలకు అవసరమైన రవాణా చార్జీలకు పలువురు దాతలు సహకరించారని వారందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈసీ సభ్యులు వెంకటేశ్వరరావు, సున్నిపెంట పోస్టు మాస్టర్ సత్యనారాయణ, అడ్వకేట్ రాజశేఖర్, ఎల్లారెడ్డి, సోమశేఖరరెడ్డి, స్థానికులు సోమిశెట్టి మల్లికార్జున, మానేపల్లి సత్యనారాయణ, పసుపుల తాతారావు, వెంకటసుబ్బయ్య, అన్నావేణుగోపాల్, అధ్యాపకులు విజయప్రసాద్, ప్రకాష్, అబూబకార్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో కేసుల

పరిష్కారానికి కృషి చేయండి: జడ్జి

ఆత్మకూరు: వచ్చే నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక న్యాయస్థానంలో పోలీసు, ఎక్సైజ్‌శాఖలతో పాటు న్యాయవాదులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్వరమే న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో న్యాయశాఖ ప్రతిష్టాత్మకంగా లోక్‌అదాత్ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో ఆయా శాఖల్లో పెండింగ్ కేసులతో పాటు ఆస్తితగాదాలు, భూతగాదాలు, అప్పు సంబంధిత వ్యవహారాలు, దివాల పిటిషన్లు, క్రిమినల్ కేసులు, భరణం కేసుల తదితర వాటిని పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంతవరకు రాజీ జరిగే కేసులన్ని పరిష్కరించేలా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజలు కూడా చిన్నచిన్న న్యాయసమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్‌అదాలత్‌లను సద్వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పద్మ, ఎక్సైజ్, పోలీసుశాఖ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్లు జానకీరామ్, కృష్ణయ్య, ఎస్సైలు లోకేష్‌కుమార్, వెంకటసుబ్బయ్య, సుధాకరరెడ్డి, శివశంకర్, ఓబులేసు, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కె.కేశవరెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబు

'గ్రామ సంఘాల పనితీరు మెరుగుపర్చుకోండి'

పాములపాడు: గ్రామైక్య సంఘాల్లో రికార్డుల నిర్వహణపై పనితీరును మెరుగుపర్చుకోవాలని వెలుగు ఐబీ ఏబీఎం ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకు లింకేజీ, సీసీఎల్ రుణాలు, ఓడీ రికవరీపై సమీక్షించారు. పొదుపు సంఘాలు, గ్రామైక్య సంఘాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. వెలుగు ఆధ్వర్యంలో చేపడుతున్న పండ్లతోటల పెంపకం ఊరూర పశుగ్రాస క్షేత్రాలపై సిబ్బందితో చర్చించారు. మిట్టకందాల గ్రామంలో మూడెకరాల్లో మామిడి, ఏడెకరాల్లో బత్తాయి పండ్ల తోటల పెంపకం చేపట్టామని వివరించారు. అనంతరం ఇస్కాల గ్రామంలో పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎంలు శ్రీను, మధుబాబు, ఏసీ పుల్లయ్య, సీసీలు ఉన్నారు.

రక్తదానం చేయండి: ఎస్ఐ

పాములపాడు: రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయండని ఎస్ఐ సుధాకరరెడ్డి అన్నారు. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పాములపాడు గ్రామ యువకులు కురవ రమేష్, మునేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్తదానంతో ఎందరికో ప్రాణదానం చేయవచ్చునని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సందర్భాల్లో రక్తం ఎంతో అవసరమని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించుకుని యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ప్రత్యేకించి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పాములపాడు యువత రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు రమేష్ మాట్లాడుతూ రాంకీ ఫౌండేషన్ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. వేంపెంట, పాములపాడు, కంబాలపల్లి, బానకచర్ల, ఎర్రగూడూరు గ్రామాల యువకులు రక్తదానం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సర్వజన ఆసుపత్రి వైద్యాధికారి సునీల్‌కుమార్, సిబ్బంది అప్పలనాయుడు, సంజమ్మ, రసూల్, సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.



రక్తదానం చేస్తున్నఎస్ఐ సుధాకరరెడ్డి

'అడవిపందుల నుంచి పంటలను రక్షించాలి'

పాములపాడు: అడవిపందుల బారి నుంచి పంటలను కాపాడాలని ఇస్కాల గ్రామానికి చెందిన రైతులు శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట నిరసన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి అడవిపందుల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అయితే అడవిపందులు పంటలపై చేస్తున్న దాడిని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కనీసం నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. ఎకరాకు రూ.15వేలు కౌలుకు తీసుకుని భారీగా పెట్టుబడులు పెట్టి సాగుచేసిన మొక్కజొన్న పంటను అడవిపందులు నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మధు, శంకర్, నాగేశ్వరరావు, రాజులు పాల్గొన్నారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

పాములపాడు: మండలంలో రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు, ఉరుములు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగేంద్రరావు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సహాయకులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం వుందని వాతావరణశాఖ సూచించిందన్నారు.

కొలువుదీరిన గణనాథులు



తోటగేరి, అమ్మవారిశాలలో..



అంబాభవానీ కాలనీలో



అన్నదానం నిర్వహిస్తున్న కిషన్‌సింగ్‌కాలనీవాసులు



భరతనాట్యంతో అలరిస్తున్న చిన్నారులు



తోటగేరిలో ఆకట్టుకున్న ఫొటో ప్రదర్శన

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో అమ్మవారిశాల, శివాలయం, వడ్లపేట, గొల్లపేట, అంబాభవానీ, గాంధీపార్క్, చిట్యాలవీధి, జెండారచ్చకట్ట, కిషన్‌వీధి, అర్బన్‌కాలనీ, నేతాజీనగర్, కప్పలకుంట, వెంగళరెడ్డినగర్, దుద్యాలరోడ్, నందికుంటరోడ్, గరీబ్‌నగర్, ఏకలవ్యానగర్, రంగమహల్‌రోడ్, గౌడ్‌సెంటర్, సాయిబాబా, సత్యసాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో వినాయకులను కొలువుదీరారు. అమ్మవారిశాల, అంబాభవానీ, తోటగేరీ, కప్పలకుంట, గౌడ్‌సెంటర్, అర్బన్‌కాలనీలోని విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే అంబాభవానీ కాలనీలో చిన్నారులు ఏర్పాటు చేసిన బాలవినాయకుడి విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. మండలంలోని కృష్ణాపురం, వెంకటాపురం, కరివేన, నల్లకాల్వ, కురుకుంద, శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, సిద్దాపురం, బాపనంతాపురం, అమలాపురం తదితర గ్రామాల్లో కూడా గణనాథులను నిర్వాహకులు ప్రతిష్టించారు. రెండురోజులపాటు పార్వతి తనయునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మూడోరోజు ఆదివారం ఎర్రగూడూరు ఎస్ఆర్ఎంసీలో నిమజ్జనం చేయనున్నారు.

ఆకట్టుకున్న 25ఏళ్ల వార్షికోత్సవ వేడుకలు :

ఆత్మకూరు పట్టణంలో వినాయక ఉత్సవాలు పునర్ ప్రారంభమై 25ఏళ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని తోటగేరిలో 1993 నుంచి 2017 వరకు ప్రతిఏటా కొలువుతీర్చిన వివిధ రూపాల గణనాథుల ఫొటోతో ఎగ్జిబిషన్ ప్రదర్శన పెట్టారు. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

పాములపాడు: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో 50 గణనాథులు కొలువుతీరారు. ఆదివారం మండంలో నిమజ్జనం చేయనున్నారు. మండలంలోని వేంపెంట, పాములపాడు, భానకచర్ల, రుద్రవరం, జూటూరు, వానాల, మిట్టకందాల, మద్దూరు, ఇస్కాల, చెలిమిల్ల, కంబాలపల్లి, ఎర్రగూడూరు, భానుముక్కల గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.

నిమజ్జనానికి అన్ని ఏర్పాటు పూర్తి:ఎస్ఐ

ఎర్రగూడూరు సమీపంలోని శ్రీశైలం కుడిగట్టు ప్రధానకాల్వలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు పోలీసులు అన్నిఏర్పాట్లను సిద్ధంచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు, పాములపాడు మండలంలోని గణనాథులను ఎస్సార్ఎంసీ కాల్వలో నిమజ్జనం చేసేందుకు మూడు పార్కింగ్ ప్రదేశాలు, లైటింగ్, ఆరు మంది గజ ఈతగాళ్లు, రెండు బోట్లు, 50మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశామని వివరించారు.

ఆత్మకూరురూరల్‌లో: ఆత్మకూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరివేన, వడ్లరామాపురం, కురుకుంద, వెంకటాపురం, సిద్దాపురం, అమలాపురం, శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, సిద్దేపల్లి, ముష్టేపల్లి, నల్లకాల్వ, బాపనంతాపురం తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. రెండు రోజుల పాటు భక్తులు విశేషంగా తరలివచ్చి గణనాథులను దర్శించుకున్నారు. పలు గ్రామాల్లో ప్రతిష్టించి గణనాథులకు ఆదివారం నిమజ్జనం నిర్వహిస్తుండగా మరిన్ని గ్రామాల్లో మంగళవారం నిమజ్జనం చేయనున్నారు.

వెలుగోడులో : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో 45 గణనాధులు కొలువుతీరాయి. పట్టణంలో 27, చుట్టు పక్కల గ్రామాల్లో 18 వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఆదివారం నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకొన్నారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

వెలుగోడు: వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆత్మకూరు సీఐ కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన శాంతియుత కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వినాయక నిమజ్జనాన్ని ప్రజలందరు సంతోషకరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రత్యేకించి హిందూ, ముస్లింలు సోదరభావంతో వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఆయా విగ్రహాల ఎదుట పవిత్రత లోపించకుండా మంటప నిర్వాహకులు చొరవ తీసుకోవాలని చెప్పారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో ఆయా మసీదుల వద్ద డ్రమ్స్‌వాయిద్యాల శబ్దాలు వంటి చేయరాదని సూచించారు. నిర్ణయించిన క్రమసంఖ్య ప్రకారం ఊరేగింపు చేపట్టి పోలీసుశాఖకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అబ్దుల్‌కలాం, కమిటీ నాయకులు బళ్లాని సత్యనారాయణ, సులేమాన్, సిద్దిక్, విగ్రహాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో: వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో శుక్రవారం 23 మట్టిగణనాథులు కొలువుతీరారు. ఆదివారం నిమజ్జనం చేయనున్నారు.

శ్రీశైలంలో... దేవస్థాన స్టాఫ్‌క్వార్టర్స్, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, వర్క్‌షాప్, నందిమండపం, కొత్తపేట, శ్రీగిరికాలనీ, లంబాడీకాలనీ, పొదుపుభవన్ ప్రాంతాల్లో వినాయకుడు కొలువుదీరారు.

సున్నిపెంటలో.. పట్టణంలో నెలకొల్పిన గణపతికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



వేంపెంట గ్రామంలో...



పాములపాడులో పూజలందుకుంటున్న గణనాథులు



సున్నిపెంటలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



శ్రీశైలం గంగాధరమండపం వద్ద..



సున్నిపెంటలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

చౌడేశ్వరీ దేవికి జనరల్ అబ్జర్వర్ పూజలు

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని నందవరం చౌడేశ్వరీ దేవిని నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నిక జనరల్ అబ్జర్వర్ హిమాంశు జ్యోతి దర్శించుకున్నారు. శుక్రవారం ఆయన అమ్మవారి శ్రీచక్రం వద్ద కుంకుమార్చన చేశారు.



పూజలో పాల్గొన్న జ్యోతి

గిరిపుత్రిక కళ్యాణ పథకం అమలేదీ?

● ఇప్పటికీ ఒక్కరు కూడా లబ్ధిపొందని వైనం ● అవగాహన కల్పించడంతో అధికారులు విఫలం

అవుకు:

పేద గిరిజన కుటుంబంలో అమ్మాయి పెళ్లి కి ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం గిరిపుత్రిక కళ్యా ణ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంపై గిరిజనులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యా రు. మండ లంలో ఇప్పటివరకు ఒక్కరు కూడా ఈ పథ కంతో లబ్ధిపొందక పోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

2014లో పథకం అమలుకు శ్రీకారం

అటవీవాసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిపుత్రిక కళ్యాణ పథకాన్ని 2014లో ప్రారంభించారు. మండలంలోని ఇస్త్రానాయక్ తాండ, మన్నేనాయక్ తాండ, మర్రికుంట తాండ, లక్ష్మీపల్లె తాండ, గడ్డమాకులపల్లె, మంగంపేట తాండ, పిక్కెళ్ల పల్లి తాండ, మారేమడుగుల గ్రామాల్లో 1250 గిరిజన కుటుంబాలున్నాయి. జనాభా 4200. 18 సంవత్సరాలు పూర్తయిన గిరిజన యువతికి పెళ్లయితే ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల కింద రూ.50వేల ఆర్థిక సాయం చేస్తుంది.

లబ్ధి పొందేందుకు అర్హతలివి

18 సంవత్సరాలు పూర్తయిన గిరిజన యువతికి 2015 ఏప్రిల్ 1 తేదీ తరువాత పెళ్లై ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలు మించకూడదు. పుట్టిన తేదీ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను మీ సేవా కేంద్రం ద్వారా పొంది ఉండాలి. వధూవరుల ఆధార్‌కార్డులు, పెళ్లి పత్రిక, ఫొటో ఉండాలి. వధువుకు బ్యాంకు ఖాతా ఉండాలి. వీటన్నిటితో మీ సేవా కేంద్రంలో గిరిపుత్రిక కళ్యాణ పథకానికి దరఖాస్తు చేసుకుంటే జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారులు పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తారు.



అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

గిరిపుత్రిక కళ్యాణ పథకంపై గిరిజనులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. పథకం ప్రారంభమై రెండేళ్లవుతున్నా మండలం నుంచి ఒక్క దరఖాస్తు కూడా అధికారులకు అందలేదు. పథకం ప్రారంభమయినప్పటికి నుంచి దాదాపు 100 పెళ్లిళ్లు జరిగాయని తెలుస్తోంది. ఇకనైనా ఈ పథకంపై గిరిజనులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

పథకం ఉన్న విషయమే తెలియదు



పథకం ఉందన్న విషయం ఇప్పటి వరకు తెలియదు. మా తాండలో చాలా మంది గిరిజన యువతులకు పెళ్లిళ్లు జరిగాయి. పెళ్లి సమయంలో చేతిలో డబ్బులు లేక చాలా కుటుంబాలు ఇబ్బంది పడ్డాయి. అధికారులు గ్రామాలకు వచ్చి పథకం గురించి అవగాహన కల్పించాలి.

- హేమ్లానాయక్, ఇస్త్రానాయక్ తాండగ్రామం.

అధికారులు అవగాహన కల్పించాలి



పథకంపై గిరిజనులకు అవగాహన లేక నష్టపోతున్నారు. అధికారులు గిరిజనుల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేయాలి. గిరిజనులకు వర్తించే పథకాలపై అవగాహన కల్పించాలి.

- వెంకటరమణ నాయక్, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బాక్సింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన బాక్సింగ్ క్రీడాకారులతో హరినాథ్ రెడ్డి, తదితరులు

బనగానపల్లె: స్థానిక ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో నెహ్రూ హై స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారని కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి శనివారం తెలిపారు. 9 బంగారు, 12 సిల్వర్, 10 కాంస్యపతకాలు సాధించిన విద్యార్థులు, కోచ్ ఫయాజ్‌ను హెచ్ఎం కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

'కాలుష్య నివారణ అందరి బాధ్యత'

కోవెలకుంట్ల: వాతావరణ కాలుష్య నివారణ అందరి బాధ్యత అని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల, సప్తగిర ఉన్నత పాఠశాల విద్యార్థులు గాంధీసెంటర్ నుంచి కన్యకా పరమేశ్వరి, మార్కెట్, స్టేట్ బ్యాంకు రోడ్డు మీదుగా పంచాయతీ కార్యాలయం వరకు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంట్లోని చెత్తాచెదారాన్ని డస్ట్‌బిన్‌లో వేయాలని, తడి, పొడి చెత్తలను విడివిడిగా ఉంచితే పారిశుధ్య కార్మికులు ఇంటి వద్దకే వచ్చి తీసుకెళ్తారన్నారు. చెత్తను మురికి కాలువలో, రోడ్డు మీద వేయరాదన్నారు. సేకరించిన చెత్తను సాలిడ్ వేస్ట్ కేంద్రాలకు తరలించి వర్మీకంపోస్టుగా తయారు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నూర్జావలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబుసాహెబ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటరామిరెడ్డి, సప్తగిరి నాగేశ్వర రెడ్డి, గురువయ్య, కార్ప్ సంస్థ అధ్యక్షుడు అప్పపోగుల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంటకు చెందిన డిగ్రీ విద్యార్థి పూల మధుసూదన్ (20) విష గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధుసూదన్ కోవెలకుంట్లలోని ఓ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతని మిత్రుడు రమేష్ నాలుగు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మిత్రుడి మరణం జీర్ణించుకోలేని మధుసూదన్ కోవెలకుంట్ల నుంచి తుమ్మపెంటలో తన అన్న ఇంటికి వచ్చి శుక్రవారం రాత్రి పొద్దుపోయాక విష గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, అపస్మారక స్థితిలో ఉన్న మధుసూదన్‌ను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

'అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి'

బనగానపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బొటనీ, ఉర్దూ సబ్జెక్టు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్ తెలిపారు. రిటైర్డ్ అధ్యాపకులు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్లు మూడు రోజులలోపు దరఖాస్తు చేసుకోవాలని, రూ.10వేలు జీతం ఇస్తారని పేర్కొన్నారు.

'ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

సంజామల: రానున్న రెండు, మూడు రోజుల్లో మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు వెంకటేశ్వర్లు శనివారం కోరారు. వర్షాలు కురిసే సమయంలో రైతులు వ్యవసాయ భూములకు వెళ్లరాదని చెప్పారు. భారీ వర్షాలకు పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండరాదని కోరారు.

నట్లకొత్తూరులో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సంజామల: శాంతిరాం సర్వజన వైద్యశాల, శాంతిరాం సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నట్లకొత్తూరులో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మేరీప్రియ, అశ్విని రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 20 మందిని నంద్యాలలోని శాంతిరాం వైద్యశాలకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో క్యాంపు ఆర్గనైజర్లు కిశోర్‌బాబు, రమణ, గ్రామ పెద్దలు ఉప్పలూరు మోహన్‌రెడ్డి, పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు: ఎంఈవో

బనగానపల్లె రూరల్: సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో స్వరూప హెచ్చరించారు. శనివారం ఉదయం మండల పరిధిలోని రామకృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి హాజరు కాకపోవడంతో ఎంఈవో విద్యార్థులతో ప్రార్థన చేయించారు. ఆలస్యంగా వచ్చిన హెచ్ఎం, టీచర్లపై మండిపడ్డారు. హాఫ్‌డే లీవ్ లెటర్ రాయించారు. అనంతరం చెర్వుపల్లె, బీరవోలు పాఠశాలలను తనిఖీ చేశారు.



విద్యార్థులతో ప్రార్థన చేయిస్తున్న ఎంఈవో స్వరూప

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని పలుకూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కె వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. థెరిస్సా సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సుల్తాన్‌బాషా, శివరాం, నాగప్రసాద్, మీనాదేవి, కళ్యాణి పాల్గొన్నారు.



థెరిస్సాకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మధ్యాహ్న భోజన పథకం గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేయాలి: ఎంఈవో

కొలిమిగుండ్ల: ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం పథకం గ్యాస్ కనెక్షన్ల కోసం సమీప గ్యాస్ ఏజెన్సీ వద్ద పాఠశాల పేరు నమోదు చేయించాలని ఎంఈవో శ్రీధర్‌రావు తెలిపారు. శనివారం ఎమ్మార్సీ భవనంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం వండడానికి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేస్తోందన్నారు.

నేటి నుంచి ఆర్టీసీలో కొరియర్, పార్సల్ సర్వీసు: డీఎం

బనగానపల్లె: ఆదివారం నుంచి ఆర్టీసీలో కార్గో, పార్సిల్, కొరియర్ సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శశిభూషణ్ శనివారం తెలిపారు. గతంలో ఏఎన్ఎల్ ద్వారా లగేజీ, కొరియర్ సర్వీసులు జరిగేవని, అయితే కాల పరిమితి ముగియడంతో ఆర్టీసీ సంస్థే లగేజీ, కొరియర్ సర్వీసులు కంప్యూటర్ బిల్లింగ్ ద్వారా చేయనున్నట్లు తెలిపారు. బుక్ చేసిన లగేజీకి ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమర్థవంతగా, వేగవంతగా లగేజీ పార్సిల్, కొరియర్‌లను గమ్యస్థానాలకు చేర్చనున్నట్లు ఆయన తెలిపారు.

వాడవాడలా కొలువైన గణనాథులు



పెండేకంటినగర్‌లో వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న కాలనీ వాసులు

బనగానపల్లె: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పట్టణంలో 50 చోట్ల వినాయక విగ్రహాల ను ఏర్పాటుచేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యఅధ్యక్షుడు మాధవరెడ్డి శనివారం తెలిపారు. పెండేకంటినగర్, తెలుగుపేట, అమ్మవారిశా ల, వెంకటస్వామి ఆలయాల్లో, గాయత్రీ సంఘం, శివాలయంలో బలిజ సంఘం, చింతమానుమఠంలో కొండపేట వాసులు, విద్యుత్ కార్యాలయం వద్ద, నాయీ బ్రాహ్మణ కాలనీ, బోయపేట కూరగాయల మార్కెట్, పెట్రోల్‌బంక్, పోలీసు క్వార్టర్స్, బీసీ కాలనీ, ప్రైవేటు వెహికల్స్ స్టాండు ప్రదేశాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. సోమవారం రాయపాడు సమీపంలోని కుందూనదిలో వీటిని నిమజ్జనం చేయనున్నారు. తెలుగుపేటలోని గణనాథుడికి ఎమ్మెల్యే సతీమణి బీసీ ఇందిరమ్మ, సోదరుడు బీసీ రాజారెడ్డి పూజలు నిర్వహించారు. పెండేకంటి నగర్‌లో నిర్వహించిన వేలంలో లాయర్‌బాబు (నాగేశ్వర రెడ్డి), శేషారెడ్డి రూ.84వేలు పాడి లడ్డు దక్కించుకున్నారు. కార్యక్రమంలో యాగంటి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పక్కీర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, శీనయ్య, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి రామారెడ్డి, వినాయక రెడ్డి, సీహెచ్ నాగిరెడ్డి, మహేశ్వర రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగరాజు, జమ్మిరెడ్డి, బ్రహ్మానందారెడ్డి పాల్గొన్నారు. శ్రీనివాస రైస్‌మిల్ యజమాని శ్రీనివాసులు పట్టణంలో 10 విగ్రహాల ఏర్పాటుకు డబ్బు విరాళంగా ఇచ్చారు.

అవుకు మండలంలో..

అవుకు: మండలంలో వాడవాడలా గణనాథులు కొలువు దీరారు. మండపాలను సుందరంగా అలంకరించి గణనాథులను ఏర్పాటుచేశారు. మండల ఉపాధ్యక్షుడు చల్లా రాజశేఖర రెడ్డి గంగపుత్రుల కాలనీలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం అవుకు రిజర్వాయరులో నిమజ్జనం కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బనగానపల్లె మండలంలో..



నందన చక్రవర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడు

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకులు కొలువు దీరారు. యనకండ్లలో 12 విగ్రహాలు, పలుకూరులో 10, నందవరంలో 7, టంగుటూరులో 4 మొత్తం 54 విగ్రహాలను ఏర్పాటుచేశారు. సాయంత్రం వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు నిర్వహించారు. గ్రామాలో అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ రాకేష్, నందివర్గం ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నందన చక్రవర్తి యూత్ అసోసియేషన్ సభ్యుడు శరత్‌చంద్రారెడ్డి, గణేష్ యాదవ్, రామకృష్ణ, సుధాకర్, శివ పాల్గొన్నారు.

సంజామలలో..



సంజామలలో నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం

సంజామల: మండల కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. కోటవీధి ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువు తీరిన లంబోదరుడిని ఊరేగిస్తూ స్థానిక పాలేరువాగులో నిమజ్జనాన్ని నిర్వహించారు. వేడుకల్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, స్థానిక సహకార సంఘం అధ్యక్షుడు పెండేకంటి కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సంజామల మండలంలో..

సంజామల: మండలంలోని ఆయా గ్రామాల్లో బొజ్జగణపయ్యలు కొలువు దీరారు. మండల వ్యాప్తంగా 38 విగ్రహాల ఏర్పాట్లకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ఆదివారం లంబోదరుడి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.

బేతంచెర్ల మండలంలో..



వాసవీ గణేష్ ఉత్సవ మండలి ఏర్పాటుచేసిన గణనాథుడు

బేతంచెర్ల: వినాయక చవితిని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 59 విగ్రహాలను ఏర్పాటుచేశారు. పట్టణంలో సుమారు 45 గణనాథులను ఏర్పాటు చేశారు. మంటపాల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు ఆధ్వర్యంలో ఎస్ఐలు తిరుపాలు, జీఎండీ బాషా సమక్షంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: స్థానిక కోటవీధి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 అడుగుల గణపయ్యను ప్రతిష్ఠించారు. వినాయకుడికి వైసీపీ నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి, సాయినాథ్ మినరల్స్ అధినేత బయ్యపు రెడ్డి, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నందకిశోర్ రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. బ్రీడ్స్ యూత్ సభ్యులు, కాపు సంఘం సభ్యులు వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మండల పరిధిలో గ్రామగ్రామాన, వీధి, వీధిలో 5-12 అడుగుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు లక్ష్మమ్మ, సూర్యనారాయణ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నంద్యాల రామేశ్వర రెడ్డి, రామేశ్వర రెడ్డి, ఎంపీపీ రామాంజనేయులు, మాజీ ఉప ఎంపీపీ పులిప్రకాష్ రెడ్డి, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, డాక్టర్ కిరణ్‌కుమార్, పూజారులు గోపాలయ్య, రాఘవేంద్రప్రసాద్, నరసింహప్రసాద్, డాక్టర్ మల్లిఖార్జున రెడ్డి, వీఆర్ లక్ష్మీరెడ్డి, వెంకట మల్లారెడ్డి పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో ..

కోవెలకుంట్ల: పట్టణంతో పాటు మండలంలోని 19 గ్రామాల్లో గురువారం వినాయక చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుడి మట్టి విగ్రహాలకు పూజలు చేశారు. పట్ణంలోని ప్రతి వీధిలో, ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను సర్వాంగసుందరంగా ఏర్పాటు చేసి ప్రతిష్ఠించారు. ఆదివారం నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వినాయక విగ్రహాల కమిటీ సభ్యులు తెలిపారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

బనగానపల్లె రూరల్: నందివర్గం స్టేషన్ ఫరిధిలోని ఆయా గ్రామాల్లో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ హనుమంతరెడ్డి సూచించారు. మండల పరిధిలోని పలుకూరులో శుక్రవారం గణేష్ ఉత్సవ కమిటీ, గ్రామస్థులతో గ్రామ సభ నిర్వహించి ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో మొత్తం 34 వినాయక విగ్రహాలు కొలువు దీరినట్లు తెలిపారు.

రాజకీయాల్లో ఉన్నంత వరకు వైసీపీలో కొనసాగుతా

● మాజీ ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: రాజకీయాల్లో ఉన్నంత వరకు వైసీపీలో కొనసాగుతానని బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ కార్యకర్తలతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ తాను టీడీపీలో చేరుతానని, టీడీపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. నంద్యాల ఎన్నికల్లో వైసీపీ తరుపున ప్రచారంలో పాల్గొనవద్దని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ అధినాయకుల నుంచి ఆదేశాలు రావడంతో ప్రచారానికి దూరంగా ఉన్నానని చెప్పారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీవై రామయ్య మాట్లాడుతూ చంద్రబాబు అబద్దాలతో గద్దె నెక్కాడని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో 21 మంది వైసీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారన్నారు. లోకేష్‌కు అడ్డదారి న మంత్రి పదవి ఇచ్చారన్నారు. ప్రతి కార్యకర్త నీతి, నిజాయతీతో కష్టపడి పనిచేయాలని కోరారు.

సమావేశంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ రెడ్డి, బనగానపల్లె మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ శేషిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్దన్ రెడ్డి, సంజామల ఎంపీపీ గౌరు ఓబుళరెడ్డి, వైసీపీ నాయకుల ఫయాజ్, నాగేశ్వర రెడ్డి, అవుకు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, సిద్దంరెడ్డిరామ్మోహన్ రెడ్డి, కోవెలకుంట్ల, సంజామల జడ్పీటీసీలు గాండ్ల పుల్లయ్య, చినబాబు, ఎంపీటీసీ భీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రామేశ్వర రెడ్డి, నరసిరెడ్డి, తులసిరెడ్డి పాల్గొన్నారు.

'40 మంది యువతులకు ఉద్యోగాలు'



ఎంపికైన యువతులతో బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 40 మంది యువతులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. వీరికి తిరుపతి సమీపంలోని శ్రీసిటీ వద్ద గల మొబైల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభించినట్లు బీసీ ఇందిరమ్మ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బీసీ

కోవెలకుంట్ల: టీడీపీ రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డిని శనివారం బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీపీ చెన్నకృష్ణయ్య, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సుంకిరెడ్డి, సంజామల మండల అధ్యక్షుడు మద్దిలేటి రెడ్డి పరామర్శించారు. రామకృష్ణారెడ్డి ఇటీవల రెండు మోకాళ్లకు ఆపరేషన్ చేయించుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీకి సేవలందించాలని ఎమ్మెల్యే బీసీ కోరారు.

'కరువు నష్టపరిహారం చెల్లించాలి'

బనగానపల్లె: 2015, 2016 సంవత్సరాలకు సంబంధించి రైతులకు కరువు నష్టపరిహారం సక్రమంగా అందించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 5 మండలాలను కరవు మండలంగా ప్రకటించాలని, రబీ పంటలకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలని, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని, ఉపాధి కూలీలకు సక్రమంగా కూలీలు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

కాశిరెడ్డినాయన ఆశ్రమంలో అన్నదానం

ప్యాపిలి: ప్యాపిలి కాశిరెడ్డినాయన ఆశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో ఆపల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : వివేకం
రాఘవేంద్ర: విఐపీ-2
శ్రీనివాస : ఫిదా

'మదర్‌థెరిస్సా జీవితం ఆదర్శప్రాయం'


బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

డోన్(రూరల్): మదర్‌థెరిస్సా జీవితం అందరికీ ఆదర్శనీయమని డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఎ.ఇ. నాగరాజు అన్నారు. మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని శనివారం సాయంత్రం వినియోగదారుల రక్షణ సంఘం ఆధ్వర్యంలో సంజోషప్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జెస్సీని మెమోంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహమ్మద్‌రఫి, వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయురాలు తెరెసా, అన్‌మేరీ, ఆగ్నేష్ పాల్గొన్నారు.

●మదర్‌థెరిస్సా జీవితం స్ఫూర్తిదాయకమని ప్రభుత్వాసుపత్రి సూపరిటెండెంట్ శ్రీనివాసులు, డాక్టర్ సుంకన్న అన్నారు. మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఓమెగా టైలరింగ్ అండ్ హ్యాండ్ వర్కింగ్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు గంధంఓబయ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిన్న, హరి, శ్రీను పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ:

పట్టణంలోని సత్యాన్వేషణ గ్రంథాలయంలో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. ముందుగా మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రార్థన సమయం నిర్వహకుడు జాన్‌ప్రభాకర్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధనుంజయుడు, ప్రమోదర్‌కుమార్, ఆజు, రామాంజనేయులు, ఆదామ్, మైముద్ పాల్గొన్నారు.

ప్యాపిలి: ప్యాపిలి సరస్వతి శిశుమందిర్‌లో శనివారం మదర్‌థెరిస్సా జయంతిని వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ఆచార్యులు వాసు, జయంతి, శ్రీను, తేజ, వెంకటేష్, రామాంజనేయులు, స్వాతి, శైలజా, పార్వతి, మౌనిక, రేణుక పాల్గొన్నారు.

'పోషకాహారం తీసుకోవాలి'

వెల్దుర్తి: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ కర్నూలు రూరల్ సీడీపీవో వరలక్ష్మి అన్నారు. శనివారం వెల్దుర్తి పట్టణంలోని పలు అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పోషకాహారం అందిస్తుందన్నారు. దీనిని బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డోన్‌లో భారీగా బెట్టింగ్

- నంద్యాల ఉప ఎన్నికపై రూ.3కోట్లపైనే..

డోన్: కాయ్ రాజా కాయ్. నంద్యాల ఉప ఎన్నికపై బెట్టింగ్‌లే.. బెట్టింగ్‌లు. పందెల జోరు డోన్‌లోనూ తారాస్థాయికి చేరింది. దాదాపు రూ.3కోట్లుపైనే బెట్టింగ్‌లు నడిచినట్లు సమాచారం. రాష్ట్రంలో మూడేళ్ల తర్వాత నంద్యాల ఉప ఎన్నిక జరిగింది. సోమవారం నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో ఉప ఎన్నిక ఫలితంపై తమ పార్టీ గెలుస్తుందంటే.. తమ పార్టీ గెలుస్తుందని బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. డోన్‌లో టీడీపీకి చెందిన ఓ నాయకుడు తమ పార్టీ గెలుస్తుందని, రూ.లక్షకు రూ.లక్షన్నర ఇచ్చే విధంగా బెట్టింగ్ రూ.50లక్షల వరకు పెట్టినట్లు సమాచారం. అదే విధంగా మరో నాయకుడు టీడీపీ గెలుస్తుందని రూ.లక్షకు రూ.2లక్షలు ఇచ్చే విధంగా పాతిక లక్షలు పైనే బెట్టింగ్ పెట్టినట్లు తెలుస్తోంది. పలువురు వైసీపీ నాయకులు కూడా తమ పార్టీ గెలుస్తుందని పెద్ద ఎత్తున బెట్టింగ్‌లో పెట్టినట్లు సమాచారం. మధ్యవర్తుల ద్వారా లోలోన బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఇలా ఇప్పటికే డోన్‌లో రూ.3కోట్ల వరకు బెట్టింగ్ పెట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

కొలువుదీరిన గణనాథులు

డోన్: డోన్ పట్టణంలోని వాడవాడలా గణనాథుడు కొలువుతీరాడు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పట్టణంలో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎంకెఎస్ హోమ్‌టౌన్‌లో మార్కెట్‌యార్డు మురళీకృష్ణగౌడ్, మహేష్‌ఖన్నాల ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా కొండపేటలో గౌతమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇందిరానగర్‌లో వెంకటేశ్వరస్వామి కిరీటంలో ఏర్పాటు చేసిన విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైల్వేస్టేషన్ పక్కన వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పూలమార్కెట్‌లో కొలువుతీరిన గణనాథుడు భక్తులను ఆకట్టుకుంటున్నాడు. చిన్నమల్కాపురం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి డీసీసీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఇందిరానగర్‌లో వినాయకుడి విగ్రహం దగ్గర కోట్రికె ఫణిరాజ్, కేఈ శ్యామ్‌లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా తారకరామనగర్‌లో ఆంజనేయగౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు వినాయకుడి అలంకరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

నేడు నిమజ్జనం:

పట్టణంలో సోమవారం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.సీఐ శ్రీనివాసులు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, సంధు రమణ, వాసు, ఈశ్వర్‌నాయుడు తదితరుల ఆధ్వర్యంలో అబ్బిరెడ్డిపల్లె చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే విధంగా ఏర్పాట్లు చేశారు.

ప్యాపిలి: ప్యాపిలి మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని జలదుర్గం, గుడిపాడు, కలచట్ల, ఏనుగమర్రి, నల్లమేకలపల్లి, హుసేనాపురం, చంద్రపల్లి, పోదొడ్డి తదితర గ్రామాల్లో వాడవాడలా బొజ్జగణపయ్యలు కొలువుతీరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గణేషుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లంబోదరుడికి పూజలు చేశారు.

ప్యాపిలిలో వినాయక నిమజ్జనం:

ప్యాపిలిలో పోలీసులు గణేష్ ఉత్సవాలను నిషేధించారు. ఇళ్లలో కేవలం చిన్న విగ్రహాలను ప్రతిష్టించుకోవడానికి మాత్రమే అనుమతి ఇచ్చారు. అది కూడా ఒక రోజు మాత్రమేనని నిబంధనలు విధించారు. దీంతో శనివారం ఇళ్లలో కొలువుతీర్చిన చిన్న వినాయక విగ్రహాలను పిల్లలు ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వచ్చే ఏడాదైనా పోలీసు అధికారులు వినాయక వేడుకలకు అనుమతి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.


ప్యాపిలిలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం

డోన్(రూరల్): మండలంలోని గ్రామాల్లో కొలువుతీరిన గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నాడు. చిన్నమల్కాపురం, ఉడుములపాడు, కొచ్చెర్వు, కమలాపురం, యు.కొత్తపల్లి, వెంకటాపురం, వెంకటనాయునిపల్లె, గోసానిపల్లె, ఎద్దుపెంట తదితర గ్రామాల్లో కొలువుతీరిన వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. చిన్నమల్కాపురం గ్రామంలోని గొల్లవీధిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.


ఎంకెఎస్ హోమ్‌టౌన్‌లో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం


కొండపేటలో కొలువుదీరిన గణనాథుడు


పూలమార్కెట్‌లో కొలువుతీరిన బొజ్జగణపయ్య


ఇందిరా నగర్‌లో అన్నదాన కార్యక్రమం

పోటీ చేయాలనే కోరుకుంటున్నాం

- ఎమ్మెల్యే బుగ్గన మాటకు కట్టుబడి ఉండాలి
- ప్రజలు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారు
- మూడేళ్లలో ప్రజలకు ఏం చేశావు
- టీడీపీ నాయకుల ధ్వజం

డోన్: డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి మాటకు కట్టుబడి ఉండాలి. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేయాలని కోరుకుంటున్నాం. ప్రజలకు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని డోన్ టీడీపీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని కేఈ స్వగృహంలో ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ టి.ఇ.కేశన్నగౌడ్, మాజీ జడ్పీటీసీ వలసల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తకోట శ్రీను, మాజీ సింగిల్ విండో


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

చైర్మన్ సోమేష్‌యాదవ్ విలేఖరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి మూడేళ్లలో ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. ఏదైనా గ్రామంలో బోరు అడిగితే ప్రభుత్వం లేదని తప్పించుకునే ఎమ్మెల్యే మీలా ఇంతవరకు ఎవరూ లేరన్నారు. నీ అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే హైదరాబాద్ నుంచి నెలకోసారి వచ్చి టీడీపీ అభివృద్ధిని విమర్శించడం అలవాటుగా మారిందన్నారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తిని విమర్శించే అర్హత బుగ్గనకు లేదన్నారు. డిప్యూటీ సీఎం కన్నెర్ర చేస్తే బేతంచెర్ల దాటి డోన్‌కు రాలేవన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించుకోవాలన్నారు. మీ చుట్టూ వడ్డీ వ్యాపారులను, కిరాయి హంతకులను పెట్టుకొని కేఈ కుటుంబాన్ని, టీడీపీని విమర్శించే హక్కు లేదన్నారు. చేతనైతే ప్రజలకు పిట్టకథలు చెప్పడం మాని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీ పీ నాయకులు ఆంజనేయగౌడ్, సుధీష్, తాడూరు వెంకటరమణయ్య, భాష్యం శ్రీధర్‌గౌడ్, కిరణ్‌యాదవ్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, చక్రపాణిగౌడ్, కౌన్సిలర్లు రాజు, పెద్దయ్య, గోపాల్, కన్నపకుంట మధుసూధన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యగౌడ్ పాల్గొన్నారు.

డ్రిప్ లక్ష్యాన్ని సాధించండి: పీడీ

కర్నూలు(అగ్రికల్చర్): పొలాల్లో డ్రిప్ పరికరాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకుందామని ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు అన్నారు. ఏపీఎంఐపీ కార్యాలయంలో డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, ఎంపీఈవోలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది జిల్లాలో 25 వేల హెక్టార్లలో డ్రిప్ పరికరాలను ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి దాకా 17,500 హెక్టార్లకు రైతులు దరఖాస్తు చేశారని పీడీ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేసేం దుకు కంపెనీల ప్రతినిధులు ఎంపీఈవోలు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

గణపతికి నిత్య పూజలు

వాడవాడలా సంబరాలు ● ఆకట్టుకుంటున్న విగ్రహాలు

కర్నూలు(న్యూసిటీ/కలెక్టరేట్/కార్పొరేషన్/ అగ్రికల్చర్/ హాస్పిటల్): నగరంలోని వివిధ ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కూడళ్లు, వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపాలను భక్తులు సందర్శిస్తున్నారు. నిర్వాహకులు అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా పరిషత్‌లో...

జడ్పీ ఉద్యోగులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డిప్యూటి సీఈఓ డి.భాస్కర్‌రెడ్డి, పి.దస్తగిరిబాబు, కుమార్, శ్రీను, కుమారస్వామి, మారుతినారాయణ, మురళీమోహన్‌రెడ్డి, క్రిష్ణోజిరావు, లచ్చన్న, నాగరాజు పాల్గొన్నారు.



కలెక్టర్ దంపతులు, జేసీ దంపతుల పూజలు

బుధవారపేటలో..

48వ వార్డు బుధవారపేటలో మాజీ మేయర్ బంగి అనంతయ్య, కేశవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మయ్య, చౌదరి పీసీ వెంకటేశ్వర్లు, నరేష్, బంగి శివ, రఘునాథ్, మధు, ఆదిశేషు, హరి,జమ్ములయ్య, భాగ్యరాజ్, శశిధర్, రంగ, పాల్గొన్నారు.

కొత్తపేటలో..

అభయ గణపతి సేన ఆధ్వర్యంలో ఏర్పాటు ప్రతిష్ఠించిన వినాయకుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపారాయుడు, విజయరాజు, రోషయ్య, జయకృష్ణ, విజయ్, తరుణ్, నిఖిల్, పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం వద్ద...

ఇండోర్ స్టేడియం వద్ద వరసిద్ధి వినాయక భక్త బృందం ఏర్పాటు చేసిన వినయాకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమటీ సభ్యులు నీలకంఠం, రమణారెడ్డి, మనోహర్(ఫొటో స్టూడియో), క్రిష్ణగౌడ్, మాదన్న, పాండు, విజయ్, భాస్కర్‌రెడ్డి, సూరి, గోవింద్, జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.



మార్వాడీల ఆనందోత్సాహాలు

కలెక్టరేట్‌లో: కలెక్టర్ ఎస్ సత్యనారాయణ దంపతులు, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహంచారు. గణేష్ మహోత్సవ కమిటీ తయారు చేసిన పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జేసీ-2 రామస్వామి, డీఆర్వో గంగాధర గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో ఎస్పీ..

వినాయక చవితి సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఎస్పీ గోపినాథ్ జెట్టి పరిశీలించారు. కొత్తపేట దగ్గర పోలీసు క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకున్ని దర్శించుకొని పూజలు చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన ఘాట్లను పరిశీలించారు. ఎస్పీ వెంట మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్, డీఎస్పీ రమణమూర్తి, సీఐలు కృష్ణయ్య, డేగలప్రభాకర్, నాగరాజరావు, శ్రీనివాసులు, ఆర్ఐలు రంగముని, రామకృష్ణలు ఉన్నారు.



రాంబొట్ల ఆలయంలో టీజీ భరత్ పూజలు

గోసంరక్షణ శాలలో..

ఏ కార్యక్రమం ప్రారంభించినా మొదట వినాయకున్ని పూజించడం హిందూ సంప్రదాయమని జిల్లా గోసంరక్షణ శాల కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు అన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలక మండలి మాజీ సభ్యుడు శ్రీకాంత్ నాయుడు, డాక్టర్ భవాని, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, గోశాల సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా గోసంరక్షణ శాలలో పూజలు

మార్కెట్‌యార్డులో మట్టి గణపతి

కర్నూలు మార్కెట్ కమిటీ యార్డులో మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించామని ప్రధాన కార్యదర్శి కట్టా శేఖర్ తెలిపారు. పర్యావరణ కాలుష్య నివారణకు మట్టి గణపతే శ్రేయష్కరమని తెలిపారు. కమిషన్ ఏజెంట్లు కలిసికట్టుగా రైతుల శ్రేయస్సుకోసం యార్డులో మట్టిగణపతిని ప్రతిష్టించడం శుభపరిణామమని సెక్రటరీ శివరామకృష్ణ శాస్త్రి అన్నారు.



మెడికల్ కాలేజీ హాస్టల్‌లో..

ఆనందంగా జీవించాలి: ఎంపీ టీజీ

వినాయకుని ఆశీస్సులతో అన్ని విఘ్నాలు తొలగి ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ ఆకాంక్షించారు. నగర సమీపంలోని రాయలసీమ ఆల్కాలీస్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన వినాయకునికి టీజీ వెంకటేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం సంకల్బాగ్‌లోని వినాయక విగ్రహాన్ని దర్శించుకొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టీజీ సతీమణి రాజ్యలక్ష్మి, కుమారుడు టీజీ భరత్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలి: టీజీ భరత్:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ కోరారు. రాంబట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శనివారంఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీజీబీ యూత్ ఆధ్వర్యంలో నగరంలో 2 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఎస్వీ పూజలు

నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిప్సన్ కాలనీ, బిర్లాగేట్, సాయిబాబా సంజీవయ్యనగర్, కవాడి వీధి, రాంబట్ల దేవాలయం, నిమిషాంబ గుడి, నాగప్పవీధి ప్రాంతాల్లో విగ్రహాలకు పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి కర్నూలులో మంచినీటి సమస్య తీర్చాలని వినాయకుని పూజించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్

కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్: వినాయకుని ఆరాధనతో ఆనందరం, జ్ఞానం, ఐశ్వర్యం లభిస్తాయని మున్సిపల్ డిప్యూటి కమిషనర్ పాండురంగ అన్నారు. చిత్తారి వీధిలో రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో వినాయకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ్ అధ్యక్షురాలు శకుంతల, కార్పొరేషన్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీహరి, టీపీవో ప్రమీల, మహిళా న్యాయవాదులు సువర్ణకుమారి, మాధవి, దాసెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

18 అడుగుల మట్టి వినాయకుడు

కర్నూలు మెడికల్ కాలేజ్ మెన్‌హాస్టల్‌లో ఇన్‌చార్జ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ రంగనాథ్ ఉత్సవాలను ప్రారంభించారు. 18 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని వైద్య విద్యార్థులు ఏర్పాటు చేశారు. నీటిలో కరిగిపోయే మట్టి విగ్రహానికి డాక్టర్ రంగనాథ్, మాధవి దంపతులు పూజలు నిర్వహించారు.

'ధ్రువ పత్రాలు సత్వరమే ఇవ్వాలి'

కర్నూలు(హాస్పిటల్): భవన నిర్మాణ కార్మికులకు ధ్రువ పత్రాలను వారంలోపు ఇవ్వాలని ఏఐటీయూసీ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కోరారు. నాయకులు మునెప్ప, ప్రభాకర్, చిన్న రహిమాన్, నరసింహులు సూపరింటెండెంట్ ను శనివారం కలిసి సమస్యలను వివరించారు.

'ఉపాధ్యాయుడి కుటుంబాన్ని ఆదుకోండి'



ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉప ఎన్నిక విధులకు వెళ్లి మృతి చెందిన తరిగోపుల జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చక్రపాణి కుటుంబానికి సాయం చేయాలని ఎమ్మెల్యే ఎస్వీమోహన్ రెడ్డికి పీఆర్‌టీయూ వినతిపత్రం సమర్పించింది. జిల్లా అధ్యక్షుడు కరుణానిధిమూర్తి, ప్రధాన కార్యదర్శి భార్గవరామయ్య, అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు ఎమ్మెల్యేని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.

తాగునీటిపై ఆందోళన వద్దు: ఎమ్మెల్యే

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో మంచినీటి సమస్యపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీటి నిల్వలను ఆయన శనివారం పరిశీలించారు. నగర తాగు నీటి అవసరాల కోసం తుంగభద్ర డ్యాం నుంచి ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని, రోజుకు 500 క్యూసెక్కుల ప్రకారం వారం క్రితం విడుదల చేసిన నీరు ఎల్ఎల్‌సీ ద్వారా కోడుమూరు చేరిందని తెలిపారు. అక్కడి నుంచి కేసీ కాలువ ద్వారా ఎస్ఎస్ ట్యాంకుకు చేరుతుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని విన్నవించారు.



మునగాలపాడు ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

31న సర్వసభ్య సమావేశం

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 31న నిర్వహిస్తామని సంఘం సీఈవో షకీలా తెలిపారు. దేవనగర్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మూడేళ్ల ఆర్థిక సంక్షోభంపై జిల్లా విచారణ అధికారి అందజేసిన నివేదికపై చర్చ ఉంటుందని తెలిపారు. సంఘంలో వాట ధనం కలిగి, కనీసం ఒక్క సంవత్సరం సీనియారిటీ కలిగిన మహిళా సభ్యులు మాత్రమే పాస్‌పుస్తకం ఒరిజినల్ తీసుకుని సమావేశానికి హాజరుకావాలని ఆమె సూచించారు.

ఉచిత ఆస్తమా వైద్యశిబిరం

కర్నూలు(హాస్పిటల్): కొత్తపేటలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో డాక్టర్ కుళ్లాయప్ప నేతృత్వంలో 161వ ఉచిత ఆస్తమా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. 13 సంవత్సరాలుగా ఊపిరితిత్తుల జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో బీడీ, సిగరెట్, గుట్కా, ఖైనీ వాడేవారికి సీవోపీడీ, ఎంఫైసిమా జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ వ్యాధులతో ఏటా రూ. 10 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. శిబిరంలో 110 మంది రోగులను పరీక్షించి, వ్యాధిగ్రస్థులకు ఆస్తమా ఇన్‌హేలర్స్ ఉచితంగా పంపిణీ చేశారు. శిబిరంలో శ్రీకాంత్, మౌళి పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ కుళ్లాయప్ప

'లక్ష్యాలను సాధించండి'

కర్నూలు(రాజ్‌విహార్): నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించాలని విద్యుత్ శాఖ డైరెక్టర్ పుల్లారెడ్డి అధికారులను శనివారం ఆదేశించారు. విద్యుత్ భవన్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్టోబరు లోగా డీడీయూజీజేవై, హెచ్‌యూడీఎస్, ఐపీడీఎస్ పనులు పూర్తిచేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. చౌర్యం అరికట్టాలని, బకాయిలను వందశాతం వసూలు చేయాలన్నారు. సమావేశంలో ఎస్‌ఈ భార్గవరాముడు, డీఈలు ఉమాపతి, సాధిక్, ప్రదీప్‌కుమార్, నాగప్ప, శ్రీనివాస్, తిరుపతిరావు పాల్గొన్నారు.

గణనాథుడికి గానసేవ

కర్నూలు (కల్చరల్): బాలాజీ నగర్‌లో బాల వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మంటపం వద్ద శనివారం రాత్రి వినాయకుడికి విశేష పూజలు నిర్వహించారు. పాత నగరంలోని గోదా విష్ణు సహస్రనామ మండలి ఆధ్వర్యంలో విష్ణు సమస్ర నామ పారాయణం, గోవింద భజనలు, గణేశ్, శివపరమాత్మ గీతాలాపనలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ మండలి అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త ఆధ్వర్యంలో 20 మంది భక్తులు ఈ సంయుక్త భజనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు గంగప్ప, ఎల్లాగౌడ్, భాస్కరరెడ్డి, కిషోర్‌కుమార్, రామాంజినేయులు, జ్యోతి, వెంకటేశ్వరమ్మ, సునీత, అనసూయ పాల్గొన్నారు.


ఆదిత్య నగర్‌లో..

ఖాళీ బిందెలతో నివేదన

రోజావీధి గణేశ్ వినాయక ఉత్సవ మంటపం వద్ద శనివారం మహిళలు ఖాళీ బిందెలతో నీటి సమస్యను స్వామికి నివేదించారు. గణపతి స్పందించి వర్షాలు కురిపించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో సుమలత, శేషమ్మ, తరుణి ప్రియ, విశ్వాదిరామ్, ఎం.రామస్వామి, మొహమ్మద్ మియా, మునీర్ బాషా, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నీటి విడుదలపై చర్చిస్తా : ఎమ్మెల్యే

వినాయక నిమజ్జనానికి నీటి సమస్యల లేకుండా కేసీ కెనాల్‌కు నీటి విడుదలకు అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. వినాయక ఘాట్‌లోని వినాయక మందిరంలో గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. కర్ణాటక నుంచి సుంకేసులకు నీటిని విడుదల చేయించుకునేందుకు అధికారులతో మాట్లాడతామని తెలిపారు. కేసీకి నీటిని విడుదల చేయిస్తే ఉత్సవాలు నిర్విఘ్నంగా సాగుతాయని సమితి జిల్లా కార్యాధ్యక్షుడు కపిలేశ్వరయ్య అన్నారు. సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులు కె.కృష్ణన్న, రంగస్వామి, కాళింగి నరసింహ వర్మ, సందడి సుధాకర్, భాస్కర్, మాళిగి భానుప్రకాశ్, వేదప్రకాశ్ సందడి మహేశ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


ఖాళీ బిందెలతో గణేశుడికి నివేదన..


బాలాజీనగర్‌లో విష్ణు సహస్రనామ పారాయణం

సీ.క్యాంప్ రైతు బజార్

శనివారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	34
బెండ	14
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	14
క్యాలీఫ్లవర్	26
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	20
ఆలు	20
ఉల్లి	20
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	38
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

అటవీ అధికారికి నెమలి అప్పగింత

కర్నూలు(కల్చరల్): ఎన్టీఆర్ కాలనీ వద్ద జనవాసాల్లోకి వచ్చిన నెమలిని సోలార్ సిస్టమ్స్ యువ ఇంజినీర్లు సాయిప్రసాద్, రమేశ్‌బాబు, పాండు. అటవీ శాఖ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. కాలనీవద్ద విధుల్లో ఉండగా స్థానికులు గాయపడిన నెమలిని తమ వద్దకు తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. నెమలికి చికిత్స చేయించి, శనివారం ఉదయం కర్నూలులోని అటవీశాఖ కార్యాలయానికి తీసుకువెళ్లి అటవీశాఖ అధికారి రామ్మోహన్‌కు అప్పగించినట్లు వారు తెలిపారు. నగర సమీపంలోని గార్గేయపురంలో సంచరిస్తున్న నెమళ్ల గుంపులో అటవీ శాఖ అధికారులు నెమలిని వదిలేశారు.



పర్యావరణాన్ని పరిరక్షించండి: పీపీఎస్

కర్నూలు(సి.క్యాంప్): పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు పద్మన్న అన్నారు. నగరంలోని పీపీఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత పర్యావరణాన్ని కాపాడటానికి ముందుకు రావాలన్నారు. భూసారం క్షీణించిపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, ప్రమాదకరమైన రసయానాలు వాడటంతో పర్యావరణం విషతుల్యమైందని తెలిపారు. కాలుష్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పీపీఎస్ సభ్యులు బలరాం, డేవిడ్, భీమలింగడు, రామదాసునాయుడు పాల్గొన్నారు.

వాహనాలు వేలం

కర్నూలు: టూటౌన్ పోలీసుస్టేషన్‌లో పలుకేసుల్లో ఉన్న మోటారు వాహనాలకు శనివారం వేలం నిర్వహించారు. డీఎస్పీ రమణమూర్తి, సీఐ డేగలప్రభాకర్, ఆర్టీవో రాణి, సీటీవో శ్రీనివాసులు ఈ వేలం నిర్వహించారు. 15 మోటారు సైకిళ్లను వేలం నిర్వహించగా రూ.52 వేలు ఆదాయం లభించింది.

'కరువు సీమను రక్షించుకుందాం'


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమను పరిరక్షించుకునేందుకు ఉద్యమిద్దామని అఖిల భారత ప్రజాతంత్ర వాదుల సంఘం రాయలసీమ రీజినల్ కమిటీ కన్వీనర్ ఖాజా మోహిద్దిన్, కో-కన్వీనర్‌రామన్న పిలుపునిచ్చారు. బీ క్యాంప్‌లోని బీసీ భవనంలో సెప్టెంబరు 11న నిర్వహించే రాయలసీమ సదస్సు కరపత్రాలను శనివారం వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోనేటి వెంకటేశ్వర్లు, సత్యన్న, బత్తుల లక్ష్మీకాంతయ్య, జేఏసీ నేతలు అరుణ్, రత్నంఏసేపు, పోతన్న, నాగభూషణం, శేషఫణి, సురేంద్ర, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

నేడు బస్సులో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సులో		నాన్ ఏ/సీ బస్సులో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	67	05	239	77
బెంగళూరు	0	0	0	0
చెన్నై	0	0	0	0
విజయవాడ	0	0	234	50

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

రాష్ట్ర పోటీలకు జిల్లా క్రీడాకారులు


క్రీడాకారులతో జిల్లా సెపక్‌తక్రా అధికారులు

కర్నూలు(స్పోర్ట్స్): విజయవాడలో ఈ నెల 28 నుంచి జరిగే 56వ సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్‌లో పాల్గొనే స్త్రీ, పురుష జిల్లా జట్లను సంఘం కార్యదర్శి శ్రీనివాసులు శనివారం ప్రకటించారు.
పురుషులు: సి.అశోక్‌కుమార్, సి.శివకుమార్, రమేష్, అమృత్, మాలిక్‌బాష
మహిళలు: కేఎల్ అపర్ణ, మల్లేశ్వరి, తులసీ

జాబ్‌యార్డ్స్‌లో ఉద్యోగమేళా

కర్నూలు(న్యూసిటీ): నగరంలోని ఎంఆర్‌బీ ట్రేడ్ సెంటర్ జాబ్‌యార్డ్స్ సంస్థలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు నిరుద్యోగులు విశేషంగా హాజరయ్యారు. హైదరాబాదు, బెంగుళూరుకు చెందిన ఎస్ఎల్‌వి, ఎన్ఈబీయూ లాజిక్, ఆమెజాన్, ఐఎంఆర్‌టీ, ఐసీఐసీఐ, యాక్యూట్ సాఫ్టెక్ సొల్యూషన్ సంస్థలు ఉద్యోగాల కోసం మేళాను నిర్వహించాయి. ఈ మేళాలో బీటెక్, సీఎస్ఈ, ఐటీ, ఈఈఈ, ఈసీఈ, ఎంటెక్, సివిల్, ఎంబీఏ, బీబీఎం, ఐటీఐ, డిప్లమాతో పాటు డిగ్రీ చదివిన నిరుద్యోగులు 200 మందికి పైగా హాజరయ్యారు. వీరిలో 56 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జాబ్‌యార్డ్స్ సంస్థ ఎండీ వినయ్ కుమార్ తెలిపారు.



30 నుంచి లావుబాలి ఉరుసు



పోస్టరును విడుదల చేస్తున్న దర్గా పీఠాదిపతులు

కర్నూలు(న్యూసిటీ): ఈ నెల 30వ తేదీ నుంచి మూడు రోజుల పాటు హజ్రత్ సయ్యద్ షా అబ్దుల్ లతీఫ్ లావుబాలి దర్గా 388వ ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని దర్గా షరీఫ్ సయ్యద్ షా ఆరిఫ్ పాషా ఖాద్రి తెలిపారు. పాతబస్తీలోని దర్గా ఆవరణలో ఉరుసుకు పోస్టరును శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలకు దర్గా సజ్జాద్ నషీన్ సయ్యద్‌షా, అబ్దుల్లా హుసేన్, బాదుషా ఖాద్రి, కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. 30న రాత్రి 10 గంటలకు గంధం, జల్సా ఏ షీరతే ఔలియం, 31న రాత్రి 7 గంటలకు ఉరుసు రాత్రి 9 గంటలకు ఉర్దూ ముషాయిరా ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటలకు జరిగే జియారత్ కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లావుబాలి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాద్రి, సిరాజ్ పాషా ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

'నవ సమాజం కోసం ఉద్యమం'



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ డీఎస్పీ జయంచంద్రుడు

కర్నూలు(సి.క్యాంప్): నవ సమాజ నిర్మాణం కోసం సంఘటితంగా ఉద్యమించాలని రిటైర్డ్ డీఎస్పీ జయచంద్రుడు పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక భవన్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక చైతన్య శిక్షణా తరగతుల్లో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 67 సంవత్సరాలు పూర్తికావస్తున్నా నేటికీ అంబేద్కర్ కలలు కన్న సమాజానికి చేరువకాలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల కుట్రలతో అంబేద్కర్ ఆలోచనా విధానం అమలుకు నోచుకోవడం లేదన్నారు. సామాజిక ఉద్యమాలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాలు ముందుకు తీసుకొని వెళ్లాలని సూచించారు. దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్టడానికి పోరాడాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, రాజు, రాజశేఖర్, నరసింహులు, సత్యం, జయరాజు పాల్గొన్నారు.

నేడు గ్యాస్ట్రో ఎంట్రాలజీ రాష్ట్ర సదస్సు



మాట్లాడుతున్న గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు

కర్నూలు(హాస్పిటల్): నగరంలో ఆదివారం జరిగే గ్యాస్ట్రో ఎంట్రాలజీ రాష్ట్ర సదస్సుకు ఏసియన్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సెంటర్ అధినేత పద్మశ్రీ డాక్టర్ నాగేశ్వరరెడ్డి హాజరు అవుతారని సంఘం నాయకులు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొఫెసర్ శంకర్‌శర్మ తెలిపారు. సూరజ్ గ్రాండ్ హోటల్‌లో శనివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సదస్సులో లివర్ జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, అత్యాధునిక చికిత్సలపై వైద్యులు మాట్లాడుతారని వెల్లడించారు. సమావేశంలో గ్యాస్ట్రోఎంట్రాలజిస్టులు డాక్టర్ వెంకట రంగారెడ్డి, డాక్టర్ జి.మోహన్‌రెడ్డి, డాక్టర్ సాయికుమార్ పాల్గొన్నారు.

మదర్ సేవలు ఆదర్శప్రాయం

● 108వ జయంతి వేడుకల్లో వక్తలు
● నగరంలో సేవా కార్యక్రమాలు

కర్నూలు(న్యూసిటీ/ఎడ్యుకేషన్/ సీ క్యాంప్/ కల్లూరు): పేదల పాలిట పెన్నిధి, అభాగ్యుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మానవతా వాది మదర్ థెరిసాను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని క్రైస్తవ సంఘం నాయకుడు కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పులి జాకోబ్ అన్నారు. మదర్ థెరిసా 108వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఎన్ఆర్ పేటలోని థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వరప్రసాద రావు, భాస్కర్, యాకోబ్, తిమ్మప్ప, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళి



నిరాశ్రయుల వసతి గృహంలో దుప్పట్ల పంపిణీ

భాష్యంలో..: డాక్టర్స్ కాలనీల భాష్యం పాఠశాలలో శనివారం మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం మాతా అన్నపూర్ణేశ్వరి, షిర్డిసాయి వృద్ధాశ్రమాల్లో పండ్లు, బిస్కెట్లు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ అనీల్ కుమార్, ఇన్‌చార్జ్ మాధవీలత, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

పేదలకు సేవలందించడంలో మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ పోర్ట్ అధ్యక్షుడు నాగభూషణ్ అన్నారు. రాంబొట్ల దేవాలయం వద్ద మదర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. వృద్ధులకు చీరెలు, విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ సుబ్బారాయుడు, పాండు, రంగారెడ్డి, నాగరాజు, భారతి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో..

కల్లూరు ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే బాషా ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిరాశ్రయ వసతిగృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున, విశ్వనాథ్, ఏసయ్య, సుధాకర్, మధు, తేజ, రాజు, కేతూరు మధు పాల్గొన్నారు.



వృద్ధులకు బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్కే బాషా

వృద్ధులకు సన్మానం

బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు ఘనంగా సన్మానించారు. గణేష్ నగర్‌కు చెందిన మద్దమ్మ(80) శాంతమ్మ(75) జయమ్మ(65)ను సీనియర్ సిటిజన్స్ ఫోరం సలహాదారు సహదేవరెడ్డి, మేనేజర్ రాజేష్ సన్మానించి, నెలకి సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, దేవేందర్, రామాంజనేయులు, వసీం, రాముడు పాల్గొన్నారు.



వృద్ధులను సన్మానిస్తున్న రాజేష్

వసతి గృహంలో దుప్పట్లు పంపిణీ...

రైల్వేస్టేషన్ సమీపంలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు ఫోకస్ కన్‌జూమర్ యునైటెడ్ సర్వీసెస్ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు దుప్పట్లు పంపిణీ చేశారు. మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మోహన్‌రావు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ పీస్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపిరాజు, బాపూజీ, డాక్టర్ చంద్రశేఖర్, వేణుచౌదరి, రాజేష్, రాజేంద్రప్రసాద్, నరసింహ పాల్గొన్నారు.

నేడు స్విమ్మర్స్ ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్): డీఎస్ఏ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం ఉదయం స్త్రీ, పురుషులకు జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా ఈత సంఘం అధ్యక్షుడు గోరంట్ల రమణ తెలిపారు. స్విమ్మర్లు 2002 ముందు జన్మించి ఉండాలన్నారు. ఫ్రీస్టైయిల్, బ్యాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, వ్యక్తిగత మిడ్లెలో 50, 100, 200, 400, 800, 2500 మీటర్ల ఈవెంట్‌లో ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఎంపికైనవారు సెప్టెంబరు 10న విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పాల్గొంటారని కార్యదర్శి సురేష్‌బాబు తెలిపారు. స్విమ్మర్లు ఐదు అంశాలలో పాల్గొనవచ్చని, వివరాలకు 9490197599 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

'విచారణ జరిపించండి'

కర్నూలు(కలెక్టరేట్/ఎడ్యుకేషన్): కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని ప్రీతీబాయి మృతిపై న్యాయ విచారణ జరిగేలా చూడాలని కలెక్టర్ సత్యనారాయణకు ప్రీతీబాయి న్యాయపోరాట కమిటీ సభ్యులు శుక్రవారం ఆయన నివాసంలో వినతిపత్రం సమర్పించారు. ప్రీతిబాయి ఆత్మహత్య చేసుకోలేదని, యాజమాన్యం హత్య చేసిందని కమిటీ నాయకులు ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీబీసీఐడీచే విచారణ జరిపించాలి: ఎస్ఎఫ్ఐ

ప్రీతిబాయి మృతి కేసును సీబీసీఐడీచే విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థిని చనిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యంతో డాక్టర్ కుమ్మక్కై పోస్టుమార్టం రిపోర్టును తారుమారు చేసేందుకు కుట్రపన్నుతున్నారని ఆరోపించారు.



ధర్నా చేస్తున్న న్యాయపోరాట కమిటీ సభ్యులు

సీపీఎస్ రద్దు కోసం శంఖారావం: ఎస్టీయూ

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రభుత్వ ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) రద్దుకై సమరశంఖారాన్ని పూరించినట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న తెలిపారు. ఈ నెల 29న చేపట్టే నిరాహారదీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఎస్టీ యూ నాయకులు సలాంఖాన్ భవనంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట చేపట్టే నిరాహారదీక్షను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 15వేల మంది సీపీఎస్ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2019 ఎన్నికల నాటికి సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దశలవారీగా జాతీయ స్థాయిలో చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా సహాధ్యక్షుడు జనార్దన్, ఆర్థిక కార్యదర్శి ఎస్.గోకారి, వై.వెంకటరాముడు, ఉస్మాన్ బాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న ఎస్టీయూ నాయకులు

కోడుమూరులో భారీ వర్షం

కోడుమూరు(రూరల్): కోడుమూరులో శనివారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన వర్షం రాత్రి వరకూ కొనసాగుతూనే ఉంది. భారీ వర్షానికి రోడ్డుపై ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక సాయంత్రం 5 గంటలకే లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది. మబ్బులు కమ్ముకొని వస్తున్న వర్ష ప్రభావంతో రైతులు తమ పంట పొలాల్లో ఆరబెట్టుకున్న ఉల్లిగడ్డలు తదితర పంటలు కాపాడుకునేందుకు నానా యాతన పడ్డారు. గ్రామాల్లో రహదారులు పొంగిపొర్లి వీధులు చెరువులను తలపించాయి. మొత్తానికి ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇంత వరకు నమోదు కాని వర్షం ఒక్కరోజులోనే కురిసింది.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు


గూడూరులో పూజలు చేస్తున్న భక్తులు


కోడుమూరులో పూజలు చేస్తున్న సర్పంచ్ సీబీ లత

గూడూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథులు వాడవాడలా కొలువుదీరారు. గూడూరు పట్టణంలో కిట్టూ హోటల్ సమీపంలో లక్కీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం అధ్యక్షుడు శేషశ్రీనివాసులు, దేశం నేతలు రేమట వెంకటేశ్వర్లు, నిర్వాహకులు దస్తగిరి, నాగరాజు, బసవరాజు పాల్గొన్నారు. అలాగే తూర్పు బీసీ కాలనీ, బోయ వీధుల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల వద్ద పూజలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకెపోగు బతుకన్నా, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రాజారెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్, సంగాల రామలింగడు, మూలగేరి లక్ష్మన్న పాల్గొన్నారు. అలాగే లింగమయ్య కట్ట మైదానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సింగిల్ విండో ఉపాధ్యక్షుడు తులసీకృష్ణ పూజలు నిర్వహించారు. అలాగే రాజావీధి, పడమర బీసీ కాలనీ, సింగనగేరి కాలనీల్లో కూడా వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఆదివారం నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం వినాయక మండపాల వద్ద అన్నదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కోడుమూరు: వినాయక చవితి పురస్కరించుకొని కోడుమూరు పట్టణంలో వాడవాడల వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఆయా వినాయక కమిటీ సభ్యులు మండపాలను పూలు, అరటి, మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం సర్పంచ్ సీబీలత, సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, సినీ దర్శకులు జి.నాగేశ్వరరెడ్డి వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు భక్త బృంధ సభ్యులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామని సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్‌కుమార్ తెలిపారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు తిప్పే వీరభద్రప్ప బావిలో పూడికతీత పనులు చేయించారు.

కోడుమూరు(రూరల్): వినాయక చవితి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులకు కమిటీ నిర్వహకులు అన్నదానం చేశారు. వెంకటగిరి, గోరంట్ల, లద్దగిరి, ప్యాలకుర్తి, వర్కూరు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆదివారం నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఓర్వకల్లు: మండల పరిధిలోని ఓర్వకల్లు, నన్నూరు, హుసేనాపురం, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, పూడిచర్ల, కన్నమడకల, సోమయాజులపల్లె, శకునాల, తదితర గ్రామాల్లో శనివారం వాడవాడలా గణనాథుని విగ్రహాలకు పూజలు నిర్వహించారు. హుసేనాపురంలో జడ్పీ చైర్మన్ రాజశేఖర్, శకునాలలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, గుట్టపాడులో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఓర్వకల్లులో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

సి.బెళగల్: సి.బెళగల్ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి సందర్భంగా వాడవాడలా గణపయ్యలు కొలువుదీరాడు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద మైక్‌లు, లౌడ్ స్పీకర్లు 9 గంటలకే బంద్ చేయాలని సూచించారు. వినాయక నిమజ్జనం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 6 గంటల్లోపు ముగించాలని తెలిపారు.

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధిలో వాడవాడలా వినాయకులు కొలువుదీరారు. గణేష్ ఉత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఉదయం నుంచే పూజలు, అర్చనలు, నైవేద్యాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. విఠల్ నగర్‌లోని సవారమ్మ భక్త బృందం ఆధ్వర్యంలో భారీ లంబోదరుడు విశేష పూజలందుకుంటున్నాడు. శరీన్‌నగర్‌లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో వినాయకున్ని ప్రతిష్ఠించి అనంతరం పూజలు నిర్వహించారు. కల్లూరులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి: హెచ్ఎం

ఓర్వకల్లు: విద్యాభివృద్ధికి దాతలు సహకరిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ప్రధానోపాధ్యాయుడు మద్దయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శ్రీనివాసులు పీఈటీగా కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె పాఠశాలలో పనిచేస్తూ స్థానిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జి ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పీఈటీ శ్రీనివాసులును అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, జోహేశ్వరుడు, విద్యావతమ్మ, మాధవాచారి, ఎల్లా నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

'పచ్చదనంతోనే ప్రకృతి సౌందర్యం'

ఓర్వకల్లు: ప్రతిపౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటే పచ్చదనంతోనే ప్రకృతి సౌందర్యం లభిస్తుందని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ అధికారులు మొక్కలు నాటారు. పాఠశాల ప్రాంగణంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆశీర్వాదం, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. వృక్షసంపద ఉపయోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి వాటిని పెంచాలన్నారు. మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

కార్యక్రమంలో పీఈటీ విజయకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

కోడుమూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం 2004 నుంచి అమలు పరుస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా సహ ఉపాధ్యక్షుడు టీ.కే.జనార్దన్ డిమాండ్ చేశారు. శనివారం కొండపేట పాఠశాలలో తాలుకా ఎస్టీయూ ఏపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్నే అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు విక్టర్, వెంకటేశ్వర్లు, మహేష్, నరసింహులు, బసన్న, ఎల్ల నాగరాజు, పాండు పాల్గొన్నారు.

'నివేదికలు సిద్ధం చేయండి'

ఓర్వకల్లు: ఉపాధి పనుల నివేదికలు ఈనెల 30లోగా సిద్ధం చేయాలని డ్వామా పీడీ పుల్లారెడ్డి కోరారు. శనివారం ఓర్వకల్లులోని ఉపాధి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీడీ వీరన్న, కోర్సు డైరెక్టర్ నాగ ఎర్రమల, ఏపీవో రామకృష్ణ, సీఏలు, ఎస్ఏలు పాల్గొన్నారు.

'సేవా దృక్పథం అలవర్చుకోవాలి'


మదర్ థెరిస్సాకు పూజలు చేస్తున్న శివశంకర్‌నాయక్

గూడూరు: ప్రతి ఒక్కరూ మదర్ థెరిస్సా సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ కోరారు. శనివారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సెయింట్ థెరిస్సా హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు సుభాకర్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సెయింట్ థెరిస్సా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి విజేత షేకూన్‌బీకి దాత గంగాధర్ రూ. 1516, రెండో విజేత నరసింహులుకు దాత మల్లికార్జున రూ. 1016, మూడో విజేత శోభారాణికి దాత సురేష్ రూ. 816 తహసీల్దార్ శివశంకర్‌నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, సొసైటీ అధ్యక్షుడు సుధాకర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అలాగే మరో ముగ్గురు విద్యార్థులకు దిల్షద్, సోమన్న, కస్తూరికి షీల్డ్, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు రంగయ్య, శివన్న, జయన్న, ఈశ్వరయ్యతోపాటు నాయకులు విఠల్, సంజయ్, లెక్చరర్లు పాల్గొన్నారు.

'తాగు, సాగు నీటి సమస్య పరిష్కరించండి'


విష్ణువర్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు: మండలంలో నెలకొన్న తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలని గూడూరు మండల టీడీపీ నాయకులు కరుణాకర్‌రాజు ఆధ్వర్యంలో కోడూమూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శనివారం గూడూరు మండల టీడీపీ నాయకుడు కరుణాకర్‌రాజు, పార్టీ మండలాధ్యక్షుడు సురేష్, ఎంపీపీ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ, యేసన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పెంచికలపాడు కృష్ణా ఆధ్వర్యంలో విష్ణువర్ధన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. స్పందించిన విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు రూరల్ మండలాల్లో సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

'రెండు టీఎంసీల నీరు విడుదలకు కృషి చేస్తా'

కర్నూలు(రూరల్): కోడుమూరు నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర నది నుంచి 2 టీఎంసీల నీటిని విడుదల చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఎన్‌వీఆర్ హోటల్‌లో నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా సాగు, తాగునీరు ఇచ్చినప్పటికీ ఆ నీరు పడిదెంపాడు దాటి పై గ్రామాలకు అందడంలేదన్నారు. ఈ క్రమంలో సుంకేసుల బ్యారేజీకి నీటిని వదిలితే అన్ని గ్రామాల ప్రజలకు సరఫరా అవుతుందని పార్టీ కన్వీనర్ సభాదృష్టికి తీసుకువచ్చారు. జిల్లాకు రావాల్సిన నీటి వాటాను కర్నూలుకు రాకుండా అనంతపురం జిల్లాకు పంపేందుకు కుట్ర జరుగుతున్నట్లు కన్వీనర్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యుడు ఆకేపోగు ప్రభాకర్, కోడుమూరు, కర్నూలు, గూడూరు, మండలాల పార్టీ కన్వీనర్లు, జడ్పీటీసీలు నాగజ్యోతి, ఎంకే.మాధవీ, ఎంపీపీ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

కర్నూలు(కల్లూరు): బస్తిపాడులోని అంగన్‌వాడీ కేంద్రం-3లో ఈవోఆర్డీ నూర్జహన్ ఆధ్వర్యంలో రూ.5వేలు విలువగల వంట సామగ్రి పంపిణీ చేశారు. శనివారం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ పంచాయతీ నిధులతో వంట పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవోఆర్డీ మాట్లాడుతూ అన్నా అమృతహస్తం అమలవుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే బాలింతలు, గర్భవతులు, చిన్నారుల సౌకర్యార్థం గ్లాసులు, ప్లేట్లు, వంట పాత్రలు, ప్రెజర్ కుక్కర్‌లను అందజేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఓర్వకల్లు: మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎల్లాస్వామి కుటుంబ సభ్యులు శనివారం హుసేనాపురం నుంచి ఉప్పలపాడుకు వెళ్తుండగా మార్గమధ్యలో వర్షానికి ద్విచక్రవాహనం కింద పడటంతో ఎల్లాస్వామి, ఆయన భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఎల్లాస్వామి కుమారుడు వరుణ్ అనే బాలుడికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జింక పిల్ల పోలీసులకు అప్పగింత

కోసిగి: కోసిగి గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ పొలంలో జింక పిల్ల కనిపించింది. వెంటనే ఆ రైతు జింక పిల్లను తీసుకోని శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఆశోక్‌కుమార్‌కు అప్పగించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి రైతు తెచ్చిన జింక పిల్లను అటవి శాఖ అధికారులకు అప్పగిస్తామని ఎస్ఐ ఆశోక్‌కుమార్ తెలిపారు. మండలంలో పొలాల్లో ఏవైనా అడవి జంతువులు కనిపిస్తే చంపవద్దని సూచించారు. తమకు అప్పగిస్తే అటవీ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. వణ్య ప్రాణులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. జింక పిల్లను తెచ్చిన రైతును ఆయన అభినందించారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి


పూజలు చేస్తున్న మఠం పీఠాధిపతి


పెద్దకడబూరు చౌడేశ్వరి కాలనీలో..

- పల్లెల్లో పందిళ్ల సందడి
- పట్టణంలో ఆకర్షణీయంగా విగ్రహాలు
- ఆధ్యాత్మిక భరితంగా ఉత్సవాలు

మంత్రాలయం/కౌతాళం: నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలు జరిగాయి. మంత్రాలయంలో దాదాపు 25 గణనాథులు కొలువు దీరారు. మాధవరం, బూదూరు, సూగూరు, రచ్చు మర్రి, మాలపల్లి, కల్లుదేవకుంట, చిలకలడోణ, బసాపు రం, తుంగభద్ర, గ్రామాల్లో గణపయ్యలు కొలువు దీరారు. మండపాలను విద్యుత్ దీపాలు, పుష్పాలు, ఆరటిగెలలు, టెంకాయ మట్లతో ముస్తాబు చేశారు. రాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు మట్టి గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హా రతులు నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తిక్కారెడ్డి, టీడీపీ నాయకులు పన్నాగ వెంకటేష్, బూదూరు మల్లికారుజ్ఞనరెడ్డి మాధవరంలో మాధవరం రామిరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, రఘునాథ్‌రెడ్డి పూజలు చేశారు.

కౌతాళంలో..

మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను సంబరంగా నిర్వహించారు. కౌతాళంతో పాటు హాల్వి, కామవరం, ఉరుకుంద, చుడి, బాపురం, ఉప్పరహాల్, కుంతనహాల్, ఎరిగేరి, బదినెహాల్ గ్రామాల్లో దాదాపు 350కు పైగా గణపయ్యలను ప్రతిష్ఠించారు. వినాయక చవితిని పురస్కరించుకొని మండపాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన కౌతాళంలో రైతు వినాయక మిత్ర మండలి, బాల వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాధుడు గణపయ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న స్వామి పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్ప, కౌతాళం సింగిల్ విండో అధ్యక్షుడు అడివప్పగౌడు, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ లక్ష్మి, మాజీ ఛైర్మన్ దేశాయి కృష్ణ, మాజీ జెడ్పిటీసీ కృష్ణంరాజులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎస్ఐ సుబ్రమణ్యారెడ్డి బందోబస్తును ఏర్పాటు చేశారు.

కోసిగిలో..

గ్రామాల్లో 70చోట్ల గణనాథులు కొలువు దీరారు. కోసిగిలోని ఆంజనేయ స్వామి దేవాలయం, ఈశ్వర స్వా మి దేవాలయం, తేరుబజార్ వద్ద, వైఎస్ఆర్ సర్కిల్ వద్ద, ఎన్‌టీఆర్ కాలనీ వద్ద, గ్రామ చావిడి, శ్రీ రామ్ నగర్, కింది మారెమ్మ గుడి, చింతలగేని వీధి, పలు చోట్ల కొలువు దీరాడు. గణపతి ఉత్సవాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆశోక్‌కుమార్ హెచ్చరించారు.

పెద్దకడబూరులో..

మండలంలోని గవిగట్టు, బాపులదొడ్డి, చిన్నకడబూరు, ముచ్చుగిరి, నౌలేకల్, హెచ్. మురవణి, పెద్దకడబూరు, తదితర గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వాడవాడలా గణనాథులు కొలువు దీరారు. ఉదయం నుండే గణనాధులకు ఉండ్రాళ్లు, పిండివంటకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథులను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. హాజరైన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. 65కి పైగా వినాయకుడి విగ్రహాలను భక్తులు ఏర్పాటుచే ుకున్నారు.

దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్


దొంగను చూపుతున్న పోలీసులు

మంత్రాలయం(రూరల్): దొంగతనం కేసులో నిందితున్ని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. శనివారం మాట్లాడుతూ జూన్ 15 2015లో మాదవరం గ్రామంలోని ఎరువుల దుకాణంలో దొంగతనం జరిగిందని ఏ-5 ముద్దాయి కర్ణాటక రాష్ట్రం యాదగిరి తాలుకా కన్నేకోలురూ గ్రామానికి చెందిన సంతోష్ అలియాస్ మాల్యాచౌహాన్ అనే వ్యక్తి అన్నారు. ఈ నిందితుడు పలు కేసుల్లో నిందితునిగా ఉంటూ బాంబేసెంట్రల్ జైలులో ఉండగా శనివారం మాదవరం ఎస్ఐ రాజారెడ్డి, సిబ్బంది అరెస్టు చేసి ఎమ్మిగనూరు జుడిషియల్ జడ్జి వాసుదేవ్ ముందు హాజరుపరచగా రిమాండ్ విధించారన్నారు.

ఈరన్న ఆలయానికి బంగారం విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్నకు శనివారం భక్తులు బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన కీర్తి, రాజేంద్రరెడ్డి కుటుంబ సభ్యులు ఆరు గ్రాముల బంగారాన్ని పాలక మండలి ఛైర్మన్ చెన్నబసప్పకు విరాళంగా అందజేశారు. ఇదే ప్రాంతానికి చెందిన శృతి, వంశీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కూడా 5 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందించారు.

'పంటనష్ట పరిహారం ఇవ్వాలి'


మాట్లాడుతున్న సీపీఐ డివిజన్ కార్యదర్శి భాస్కర్ యాదవ్

కోసిగి: ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు పరిహారం మంజూరు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోసిగిలోని రైతులతో మాట్లాడుతూ పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక రైతులు వలసలు వెళ్లారన్నారు. వ్యవసాయాధికారులు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల నూతన రైతు సంఘాన్ని ఎన్నుకున్నారు. అద్యక్షుడిగా బిర్జిగేని గోవిందు, ఉపాధ్యక్షుడిగా మూకప్ప, ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డితోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. గోపాల్, మోహాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

'ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా'



మదర్‌థెరిస్సాకు పూలమాల వేస్తున్న దృశ్యం

కౌతాళం: ప్రపంచ మానవాళికి ఆదర్శమూర్తి మదర్‌థెరిస్సా అని ప్రతిభ హైస్కూల్ కరస్పాడెంట్ దూద్‌బాష అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా 107వ జయంతి సందర్భంగా స్థానిక పాఠశాలలో థెరిస్సా చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. దూద్ బాష మాట్లాడుతూ మానవసేవతో అందరికీ ఆదర్శమాతగా మదర్‌థెరిస్సా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరు ఆమె చూపిన మార్గంలో పయనిస్తూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. హెచ్‌ఎం జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'తుంగభద్ర నదిపై రిజర్వాయర్ నిర్మించాలి'

కౌతాళం: మండలంలో తాగు, సాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చడం కోసం తుంగభద్ర నదిపై రిజర్వాయర్‌ను నిర్మించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి లింగన్న కోరారు. శనివారం మాట్లాడుతూ పంటలు పండక, గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులకు భ్రుతి చెల్లిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఈనెల 29,30వ తేదిలలో రెండు రోజుల పాటు ప్రచార జాతను నిర్వహిస్తున్నామన్నారు. మండల కార్యదర్శి మల్లయ్య, స్థానిక నాయకులు ఉలిగప్ప, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే ఆర్డీటీ ధ్యేయం'


సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోసిగి: నిరుపేదల సంక్షే మమే ఆర్డీటీ సంస్థ ధ్యేయ మని రీజనల్ మేనేజరు పద్మ భూషణరావు పేర్కొన్నారు. శనివారం కోసిగి మండ లం లోని 25 మంది నిరుపేదలకు18 కేజీల బియ్యం, 6 కేజీల గోధుమలు, 6 కేజీల రాగులు, 3 కేజీల వంటనూనె ఎస్ఐ ఆశోక్‌కుమార్ పంపిణీ చేశారు. విద్యలో ముందుకు తీసుకోచ్చేందుకు పూర్తి బాధ్యత తీసుకున్నామన్నారు.

బాలికా విద్యతోనే అభివృద్ధి సాధ్యం: డీఎస్పీ


నగదు అందజేస్తున్న డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు

కౌతాళం: బాలికల విద్యను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆదోని డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు అన్నారు. కౌతాళం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ ఆయా గ్రామాల్లో బడిబయట ఉన్న బాలికలను గుర్తించి స్థానిక కస్తూర్బా విద్యాలయంలో చేర్పించారు. పాఠశాలలో చేరిన మొత్తం పది మంది బాలికలను శనివారం ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావుతో సమావేశమయ్యారు. బాలికల విద్య కోసం రూ. 5వేల ఆర్థిక సాయం ప్రత్యేక అధికారి అంజలీదేవికి అందజేశారు. సీఐ దైవ ప్రసాద్, ఎస్ఐ సుబ్రమణ్యంరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమఠంలో ప్రముఖులు

మంత్రాలయం రూరల్: రాఘవేంద్రస్వామి దర్శనార్థం శనివారం మద్రాస్ హైకోర్టు జడ్జి గురువాడి రమేష్, కర్ణాటక హైకోర్టు సీనియర్ జడ్జి జయంతి పాటిల్ వేర్వేరు సమయాల్లో వచ్చారు. ముందుగా మంచాలమ్మను దర్శిచుకోని, అనంతరం మూల బృందావనాన్ని దర్శించుకోని పూజలు చేశారు. పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు మంత్రాక్షింతలిచ్చి ఆశీర్వదించారు.

నంద్యాలలో టీడీపీ గెలుపు ఖాయం

వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బీటీ నాయుడు


మాట్లాడుతున్న బీటీ నాయుడు

కోసిగి రూరల్: నంద్యాఉప ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమబీ వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బీటీ నాయుడు అన్నారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. గతంలో శిల్పా మంత్రిగా ఉండి కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదని, నంద్యాలలో టీడీపీ ద్వారానే అభివృద్ధి చెందుతోందన్నారు. నంద్యాలలో 13,200ల ఇళ్లను మంజూరు చేశారని, 5,118 కుట్టుమిషన్లు కూడా సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. రోడ్లను వెడెల్పు చేసి నంద్యాల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. త్వరలో వాల్మీకులకు సీఎం శుభవార్త చెబుతాడని, కోసిగిలో వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సర్పంచ్ ముత్తురెడ్డి, వాల్మీకి నాయకులు ఆంజనేయులు, నాగరాజు, అనుమేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్‌పై అవగాహన

మంత్రాలయం రూరల్: మండలంలోని పాఠశాలలకు వంట గ్యాస్‌లు ఏర్పాటుపై హెచ్‌ఎంలకు ఎంఈవో ఈరన్న, గ్యాస్ మేనేజరు బేగం అవగాహన కల్పించారు. శనివారం మాట్లాడుతూ మండలంలోని 46 పాఠశాలలకు మధ్యాహ్న భోజనాన్ని వంటగ్యాస్‌తో తయారు చేయాలని, ప్రధానోపాధ్యాయుల ద్వారా గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్యాస్ వినియోగంపై వంట ఏజెన్సీలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


నివాళులర్పిస్తున్న దృశ్యం

మంత్రాలయం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన కుమార్‌గౌడ్, ప్రకాష్‌రెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు.సెప్టెంబర్ 3 నుంచి ఆక్టోబరు 15వ వరకు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. కౌతాళం మండలం మేళిగనూరు గ్రామం నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. మల్లికార్జునరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఉలిగయ్య, నరవ రమాకాంతరెడ్డి, చెన్నబసప్ప పాల్గొన్నారు.

చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ

నందికొట్కూరు టౌన్: మిడుతూరు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయా గ్రామాల్లో విగ్రహాలు ప్రతిష్ఠించిన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఊరేగింపుగా తరలివెళ్లేప్పుడు రంగులను చల్లి ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదన్నారు. మసీదుల్లో ప్రార్థనలు జరిగే సమయాల్లో మైకులను పెట్టరాదని సూచించారు. నిమజ్జనంలో విగ్రహాలను జాగ్రత్తగా తరలించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

ఘనంగా వినాయక చవితి

వాడవాడలా కొలువుతీరిన గణనాథులు






పట్టణంలో శ్రీకృష్ణుడితో వినాయక విగ్రహం, సాయిబాబాపేటలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు, జూపాడుబంగ్లాలో కొలువు దీరిన వెంకటేశ్వర వినాయకుడు, తంగడంచలో వినాయకుడికి పూజలు చేస్తున్న యువకులు

నందికొట్కూరు రూరల్: మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. మండపాలకు కొబ్బరి మట్టలు, మామిడి ఆకు, అరటి తోరణాలు, విద్యుత్ దీపాలు, కాషాయ రంగుతో అలంకరించారు. పట్టణంలోని రాజావీధిలో వాసవీ కళ్యాణ మండపం వద్ద భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కోట వీధిలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏకదంత వినాయకుడిని ప్రతిష్ఠించారు. సాయిబాబాపేట, సుబ్బారావుపేట, షరాఫ్‌బజార్, సంగయ్యపేట, వడ్డేపేట, హాజీనగర్, మారుతీనగర్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డినగర్‌ల్లో వివిధ రూపాల్లోని వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. మండపాల వద్ద సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పంచముఖి వినాయక ఆలయంలో అభిషేకం, పూజలు, అర్చన చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

జూపాడుబంగ్లాలో..

మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడలా గణనాథుల విగ్రహాలు కొలువుతీరాయి. వినాయకుడికి నైవేద్యాలు, కొబ్బరికాయలు సమర్పించి పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జూపాడుబంగ్లా, తంగడంచ, తాటిపాడు, పారుమంచాల, తూడిచెర్ల, తరిగోపుల, మండ్లెం, తర్తూరు, భాస్కరాపురం, పి.లింగాపురం, పోతులపాడు, 80బన్నూరు గ్రామాల్లో 29 విగ్రహాలు కొలువుతీరాయి.

పగిడ్యాలలో..

మండలంలోని పగిడ్యాల, పాలమర్రి, బీరవోలు, సంకిరేణిపల్లె, గణపురం, లక్ష్మాపురం, ప్రాతకోట, నెహ్రూనగర్, ముచ్చుమర్రి గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేశ్ విగ్రహాలను నెలకొల్పి రాత్రి విగ్రహాల ముందు చెక్క భజన, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలో 41విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ బాలనరసింహులు తెలిపారు.




నెహ్రూనగర్, పగిడ్యాలలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

'ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి'



ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల విధులకు వెళ్లి మృతిచెందిన ఉపాధ్యాయుడు చక్రపాణి కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిని కలిసి శనివారం పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వి.కరుణానిధిమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవరామయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుఎంవీ కృష్ణారెడ్డి వినతిపత్రం అందజేశారు. జూపాడుబంగ్లా మండలం తరిగోపుల జడ్పీ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు చక్రపాణి జిల్లా ఎన్నికల అధికారి నుంచి ఎన్నికల విధులు నిర్వహించాలని ఉత్తర్వులు అందుకున్నారు. చక్రపాణి మధుమేహ వ్యాధితో బాధపడుతున్నానని, ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారన్నారు. అయితే ఎన్నికల అధికారి అనుమతి నిరాకరించడంతో విధులకు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందారన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో ఉపాధ్యాయులు జాకీర్, మజీద్, లక్ష్మీనారాయణ, ఫయాజ్ ఉన్నారు.

చౌడేశ్వరీ దేవాలయంపై హైకోర్టు స్టే

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని చౌడేశ్వరీ దేవాలయంలో హుండీకి ఎండోమెంట్ అధికారులు తాళం వేసి నోటీసులు జారీ చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు హైకోర్టు నుంచి స్టే తీసుకవచ్చినట్లు కమిటీ అధ్యక్షుడు రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం దేవాలయంలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీశైలం వెళ్లే పాదయాత్ర భక్తులకు అన్నదానాలు చేస్తూ, చౌడేశ్వరీదేవి ఉత్సవాలు జరుపుతున్నామన్నారు. ఇటీవలే ఎండోమెంట్ మంత్రిని కలిసి ఆలయాన్ని కమిటీ సభ్యులు అభివృద్ధి చేస్తామని తెలపడంతో ఎండోమెంట్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో కోర్టును ఆశ్రయించామన్నారు. స్టే ఆర్డర్‌ను ఎండోమెంట్ అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, విజయుడు, సెక్రటరీ వేణుగోపాల్, ట్రెజరీ బాలరాజు, సభ్యులు పాల్గొన్నారు.

'సేవా గుణం ఉండాలి'

నందికొట్కూరు టౌన్: సేవా గుణం ఉండాలని సాయిరాం విద్యాసంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి, రామకృష్ణ విద్యాపీఠం కరస్పాండెంట్ జయచంద్ర, పావనిస్కూల్ కరస్పాండెంట్ శశిధర్ అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మదర్‌థెరిస్సాను ఆదర్శవంతురాలుగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం

పోలీసుల సూచనలు పాటించాలి: సీఐ

నందికొట్కూరు టౌన్: మండల పరిధిలోని వినాయక విగ్రహాల కమిటీ సభ్యులతో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటరమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ప్రతిష్ఠించిన సభ్యులు తప్పనిసరిగా పోలీసుల సూచనలు పాటించి సహకరించాలన్నారు. ఊరేగింపుగా వెళ్లుతున్నప్పుడు ప్రజలపై రంగులు చల్లడం, బాణసంచాలు పేల్చడం నిషేధమన్నారు. మద్యం సేవించరాదన్నారు. విగ్రహాల వద్ద మైకులను శబ్దాలను తగ్గించాలన్నారు. ఈ సమావేశానికి వినాయక కమిటీ సభ్యులు, మతపెద్దలు పాల్గొన్నారు.

పగిడ్యాలలో..

గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ముచ్చుమర్రి ఎస్ఐ బాలనరసింహులు సూచించారు. శనివారం ఉత్సవ కమిటీ సభ్యులతో పగిడ్యాలలో సమావేశాన్ని నిర్వహించారు. నిమజ్జనం రోజు మద్యం తాగి ఊరేగింపులో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. నిమజ్జనం చేసే సమయంలో పిల్లలు, వృద్ధులు లేకుండా చూసుకోవాలని కోరారు.

పుష్కరఘాట్‌ను పరిశీలించిన ఉత్సవ కమిటీ

నందికొట్కూరు రూరల్: పట్టణంలో కొలువు దీరిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ముచ్చుమర్రిలోని పుష్కరఘాట్ కొనేరును శనివారం ఉత్సవ కమిటీ ప్రతినిధులు అల్వాల బాలయ్య, శ్రీకాంత్ గౌడు, శ్రీధర్, శ్రీకాంత్ పరిశీలించారు. కేసీ కాలువ, ఎస్ఆర్ఎంసీ కాలువ, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ వద్ద నీరు లేకపోవడంతో నిమజ్జనానికి నీటిగండం ఏర్పడిందన్నారు. మూర్వకొండ వద్ద కృష్ణానది, ముచ్చుమర్రి వద్ద పుష్కరఘాట్ కొనేరులో నిమజ్జనం చేసేందుకు సభ్యులు పరిశీలించారు.



పుష్కరఘాట్‌ను పరిశీలిస్తున్న నిర్వాహకులు

నేటి నుంచి పశువైద్య శిబిరాలు

నంద్యాల రూరల్: నంద్యాల మండలంలో ఆదివారం నుంచి ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యుడు లోకేష్ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పశువుల యజమానులు, రైతులు తమ పశువులకు ఆయా గ్రామాల్లోని పశువైద్య శాలలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో గాలికుంటు, గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించి మందులు ఇస్తారన్నారు. 30 రోజులపాటు జరిగే పశు వైద్య శిబిరాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం మండలంలోని హైస్కూల్ కొట్టాల గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 పశువులకు వైద్యం చేసి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ లోకేష్ తెలిపారు.

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

నంద్యాల (కల్చరల్): నంద్యాల వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాడవాడలా గణపతి విగ్రహాలను శుక్రవారం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా పర్యావరణ రహితంగా సంజీవనగర్ రామాలయంలో నెలకొల్పిన విద్యా ప్రధాన గణపతి, బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో నెలకొల్పిన రత్నాగణపతి, సంజీవనగర్‌లో భవనాశి వాసు ఇంట్లో ప్రతిష్ఠించిన మట్టి గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం సంజీవనగర్ రామాలయంలోని వినాయక చవితి వేడుకలకు ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరిరెడ్డి, డాక్టర్ రవికృష్ణ, ఏవీ సుబ్బారెడ్డి, డాక్టర్ పోచా బ్రహ్మానందరెడ్డి హాజరై మొదట పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎస్ సూరయ్య, దేవరశెట్టి శ్రీనివాసులు, అర్చకులు యడవల్లి కార్తికేయశర్మ, బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో అంజనీకుమార్ ఆచారత్వమున కశెట్టి కృష్ణమూర్తి నారాయణ కుమార్, కశెట్టి చంద్రశేఖర్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 29వ తేదీ గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణేష్



బండిఆత్మకూరు మండలం పెద్దదేవళాపురంలో వినాయకుడికి పూజలు చేస్తున్న చిన్నారులు, భక్తులు

కేంద్ర సమితి తెలిపింది.

వాడవాడలా ఉండ్రాలయ్య

నంద్యాల టౌన్: వాడవాడల్లో ఉండ్రాలయ్య వెలిశాడు. పల్లెల్లో పందిర్ల సందడి నెలకొన్నది. పట్టణాల్లో పందిర్లు ఆకర్షణీయంగా మారాయి. విద్యుత్ అలంకరణతో వినాయక విగ్రహాలు శోభిల్లుతున్నాయి. వినాయక ఉత్సవాలకు భారీగా ఖర్చు పెరిగినప్పటికీ కోలహాలంగా మారాయి. పిల్లలు, పెద్దలు వారికి తగిన విధంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో 300పైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. వినాయకుని విగ్రహాలు మహోత్సవానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఖర్చు భారీగా పెరిగింది.

గడివేముల: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం, సాయంత్రం వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడివేముల మండలంలో 45 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

బండిఆత్మకూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని వాడవాడలా వినాయక విగ్రహాలు కొలువు దీరాయి. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీర్చారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి మండల వ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

రూ.4 కోట్లతో పునీత ఆరోగ్యమాత ఆలయం

రేపు ఆలయ ప్రతిష్ఠ





పునీత ఆరోగ్యమాత ప్రతిమ, నూతన ఆలయం

నంద్యాల: నంద్యాల పట్టణంలోని డేనియల్‌పురం గేటు వద్ద నూతనంగా రూ.4 కోట్ల వ్యయంతో పునీత ఆరోగ్యమాత ఆలయాన్ని నిర్మించారు. విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ బోరెడ్డి మర్రెడ్డి, సహాయక గురువు రెవరెండ్ ఫాదర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రతిష్టోత్సవానికి కర్నూలు మేత్రాసన పీఠాధిపతి పూల ఆంథోని, ఆంధ్ర, తెలంగాణా అతి మేత్రాసన పీఠాధిపతి తుమ్మబాల, విశాఖపట్నం మేత్రాసనులు మల్లవరపు ప్రకాశ్, టీసీబీసీ పీఠాధిపతిచే నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పునీత ఆరోగ్యమాత నూతన ఆలయ ప్రతిష్టోత్సవ కార్యక్రమానికి కుల, వర్ణ, వర్గ బేధాలు లేకుండా ప్రజలందరూ హాజరై ఆరోగ్య మాత దీవెనలు పొందాలని ఫాదర్ బోరెడ్డి మర్రెడ్డి కోరారు.

మిద్దె కూలి మహిళకు గాయాలు

బండిఆత్మకూరు: మండలంలోని సంతజూటూరు గ్రామంలో పరమేశ్వరయ్య అనే వ్యక్తి మట్టిమిద్దె శుక్రవారం ఉదయం కూలిపోయింది. ఆ సమయంలో పరమేశ్వరయ్య భార్య జయంతి ఇంట్లోనే ఉంది. మిద్దె కూలిన ఘటనలో ఆమెకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బంధువులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. సుమారు రూ. 2లక్షల మేర ఆస్థినష్టం సంభవించి ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.



వర్షం దెబ్బతో కూలిన ఇల్లు



శ్రీదేవి తయారు చేసిన కంచి కామాక్షిదేవి, గణపతి విగ్రహాలు

జీవామృత గణపతి

పాణ్యం: ఆవుపేడతో తయారు చేసిన కంచి కామాక్షిదేవి, బాలగణపతి ప్రతిమలు ప్రశంశలు పొందుతోంది. నంద్యాల అనకలపేటకు చెందిన పి.శ్రీదేవి గత కొన్నేళ్లుగా పర్యావరణానికి హాని లేని గణపతి ప్రతిమలను తయారు చేసి నిమజ్జనం చేస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా కంచికామాక్షి, బాల గణపతి, గోమాత ప్రతిమలను ఆవుపేడతో తయారుచేసి పలువురి ప్రశంశలు పొందుతోంది. గత ఏడాది తయారు చేసిన వేదవ్యాస గణపతి ప్రతిమకు ప్రథమ బహుమతి లభించినట్లు ఆమె తెలిపారు.

బాక్సింగ్ పోటీల్లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన శాంతినికేతన్ విద్యార్థులు

నంద్యాల (ఎడ్యుకేషన్): జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారని ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ రమ్యారెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. ఈనెల 24వ తేదీన బనగానపల్లెలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సీనియర్స్ విభాగంలో భరత్‌కుమార్, శ్రీకాంత్ బంగారు పతకాలు, అఖిల్, దీరజ్‌రెడ్డి, లింగేశ్వరరెడ్డి వెండి పతకాలు, ఉసేన్, అరవింద్, మనోహర్, అనీల్ కుమార్‌రెడ్డి, నాగచంద్రశేఖర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, శివకుమార్ కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని చెప్పారు. జూనియర్స్ విభాగంలో పవన్‌కళ్యాణ్, ఫరూక్ ఉసేన్, వినీత్, విజయ్‌నరసింహులు బంగారు పథకాలు సాధించారన్నారు. హరినాథ్‌రెడ్డి, జగదీష్, సంతోష్ వెండి పతకాలు, సుదర్శన్, క్రిష్ణమోహన్‌రెడ్డి, శివకృష్ణ, తరుణ్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వ్యక్తిగత పతకాలతో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన కోచ్ మహేష్‌ను కరస్పాండెంట్ రమ్యారెడ్డి, విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు సుధాకర్ అభినందించారు.



సాక్షిగణపతి ఆలయం వద్ద ప్రారంభ పూజలు



గణపతిహోమం

శ్రీగిరిపై గణపతి నవరాత్రోత్సవాలకు అంకురార్పణ చేశారు. మల్లన్నసన్నిధిలో శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ శ్రీకారం చుట్టిన ఉత్సవ క్రతువులతో గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి.



మృత్తికా గణపతికి ప్రత్యేక పూజలు

రేపు ముగ్గుల పోటీలు

మద్దికెర: వినాయక చవితిని పురస్కరించుకొని పెరవలి గ్రామంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సుధాకర్ తెలిపారు. ప్రథమ స్థానం వచ్చిన వారికి 3 తులాల వెండి, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 2 తులాల వెండి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీలను సాయంత్రం 3గంటల నుంచి నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల మహిళలు పాల్గొనాలని ఆయన కోరారు.

నమో గణనాథా..

● వాడవాడలా కొలువుదీరిన వినాయకుడు ● భక్తుల ప్రత్యేక పూజలు



తుగ్గలిలో..

పత్తికొండటౌన్: విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. వినాయకచవితి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, నరసింహచౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మి, లక్కీరాయల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్, బుల్స్అండ్ ఈగల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు.

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో వినాయకచవితిని పురస్కరించుకొని వాడవాడలా మండపాల్లో వినాయకుడిని ప్రతిష్ఠించారు. మద్దికెర గ్రామంలోని బహుబలి వేషధారణలో ఉన్న వినాయకుడు, వెంకటేశ్వరస్వామి వేషధారణలో ఉన్న వినాయకుడు విగ్రహాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే నాయి బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఆయా మండపాల వద్ద వినాయకులను ఎంతో అందంగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రామ్‌నగర్‌లోని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయా మండపాలకు వెళ్లి వినాయకులకు పూజలు చేశారు.



పత్తికొండలో పూజలు



మద్దికెరలో విద్యార్థినికి వెండి పతకం బహూకరణ

బహుమతి ప్రదానం

నాయిబ్రాహ్మణులు ఎంతో వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా, ఆర్థికంగా, చదువులో కూడా రాణించాలని నాయి బ్రాహ్మణసేవా సంఘం నాయకులు సత్యనారాయణ, సత్యన్న, వెంకటేశ్ అన్నారు. మండల 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఇందు అనే విద్యార్థినికి 10తులాల వెండిని అందజేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వీరేంద్ర, ఎర్రిస్వామి, సోము, నాగభూషణం, రామాంజనేయులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



దేవనకొండలో..

ఘనంగా ఉట్టి సంబరాలు

మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని హరిజన వీధిలో ధర్మరక్ష కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం ఉట్టికొట్టే సంబరాలు జరుపుకున్నారు. గ్రామానికి చెందిన నాగరాజు ఉట్టికొట్టి ప్రతిభ చూపిన యువకులకు 3తులాల వెండిని బహూకరించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, రామాంజనేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

వినాయకచవితిని పురస్కరించుకొని గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని తుగ్గలి, జొన్నగిరి, పగడిరాయి తదితర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాలను ఏర్పాటు చేసి గణనాథుడిని నెలకొల్పారు. భక్తులు స్వామివారికి ప్రీతిప్రాతమైన పదార్థాలను ఉంచి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.

దేవనకొండలో..

వినాయకచవితి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో వాడవాడలా వినాయకులకు పూజలు చేశారు. మండపాల వద్ద ఆటపాటలతో హోరెత్తాయి. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

పంచాయతీ ఈవోను సస్పెండ్ చేయాలి: సీపీఐ

పత్తికొండటౌన్: పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీలో చనిపోయిన వారి పేర్ల మీద నెల నెల పింఛన్ డబ్బులను స్వాహా చేసిన ఈవో కృష్ణకుమార్‌ను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్రకుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. అవినీతిపై విచారణ చేపట్టాలని సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఆర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. వారు మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో సుమారు 2,400మంది వితంతు, వృద్ధాప్య పెన్షన్లు ఉన్నాయన్నారు. చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించకుండా ఈవో కృష్ణకుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది కుమ్మక్కై పింఛన్ పంపిణీ అక్రమాలకు పాల్పడ్డారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రామబ్రహ్మంకు వినతి పత్రం అందించారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నెట్టికంఠయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు తిమ్మయ్య, సీపీఐ మద్దికెర మండల కార్యదర్శి హనుమప్ప, నాయకులు నాగేంద్ర, శంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయింపు

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

పత్తికొండటౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, జాతీయ పర్యావరణ కన్వీనర్ యాంగటేశ్వరప్ప అన్నారు. శనివారం వనం-మనం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో పట్టణంలో చెట్లు నాటుద్దాం .. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగి వారు మాట్లాడుతూ మొక్కలు లేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పచ్చదనం ఆవశ్యకతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వాజిదున్నిసాబీబీ, ఫారెస్టు ఫీల్డ్‌అసిస్టెంట్ సురేష్, హోసూరు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బ్రహ్మయ్య, పాఠశాల సిబ్బంది స్వరూపరాణి, వెంకమ్మ, రుక్మిణమ్మ, జయసుధ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల ర్యాలీ

'చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

పత్తికొండ: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ సూచించారు. న్యాయసేవాదికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం పత్తికొండ సబ్‌జైల్‌లో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, సబ్‌జైలర్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్

తుగ్గలిలో..

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలని, దాని వల్ల నేరశాతం తగ్గుతుందని పత్తికొండ మెజిస్ట్రేట్ మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ అన్నారు. శనివారం మండలంలోని రాంపల్లి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన, న్యాయవాదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశాల్లో గొడవలు పడుతుంటారని, అలా చేయడం వల్ల వారు నష్టపోవడంతో పాటు వారి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అవుతాయన్నారు. ఘర్షణలకు దూరంగా ఉండలని సూచించారు. కార్యక్రమంలో తుగ్గలి ఎస్ఐ కేశవ్‌యాదవ్, న్యాయవాదులు దామోదారాచారి, బాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్‌కు ముందే రికార్డులు పొందుపరచాలి

టీఏ, ఎఫ్ఏలకు సూచించిన ఏపీడీ రాఘవేంద్ర

తుగ్గలి: సెంట్రల్ ఆడిట్ కంటే ముందే రికార్డులను పొందుపరచాలని ఏపీడీ రాఘవేంద్ర సూచించారు. ఏపీవో కార్యాలయంలో శనివారం టీఏ, ఎఫ్ఏలతో మాట్లాడుతూ రెండేళ్ల నుంచి జరుగుతున్న పనుల వివరాలను వరుస క్రమంలో ఫైలింగ్ చేయాలని సూచించారు. రికార్డులను భద్రపరచడంలో అశ్రద్ధ వహించకూడదన్నారు. వచ్చే నెల 5వ తేదీ లోపు ఫైలింగ్ పూర్తి కావాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఏపీడీ రాఘవేంద్ర వారిని ఆదేశించారు.

కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రేపు ముగ్గుల పోటీలు

మద్దికెర: వినాయక చవితిని పురస్కరించుకొని పెరవలి గ్రామంలో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సుధాకర్ తెలిపారు. ప్రథమ స్థానం వచ్చిన వారికి 3 తులాల వెండి, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 2 తులాల వెండి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీలను సాయంత్రం 3గంటల నుంచి నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తిగల మహిళలు పాల్గొనాలని ఆయన కోరారు.

నమో గణనాథా..

● వాడవాడలా కొలువుదీరిన వినాయకుడు ● భక్తుల ప్రత్యేక పూజలు


తుగ్గలిలో..

పత్తికొండటౌన్: విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. వినాయకచవితి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, నరసింహచౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మి, లక్కీరాయల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్, బుల్స్అండ్ ఈగల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు.

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో వినాయకచవితిని పురస్కరించుకొని వాడవాడలా మండపాల్లో వినాయకుడిని ప్రతిష్ఠించారు. మద్దికెర గ్రామంలోని బహుబలి వేషధారణలో ఉన్న వినాయకుడు, వెంకటేశ్వరస్వామి వేషధారణలో ఉన్న వినాయకుడు విగ్రహాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే నాయి బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఆయా మండపాల వద్ద వినాయకులను ఎంతో అందంగా అలంకరించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రామ్‌నగర్‌లోని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయా మండపాలకు వెళ్లి వినాయకులకు పూజలు చేశారు.


పత్తికొండలో పూజలు


మద్దికెరలో విద్యార్థినికి వెండి పతకం బహూకరణ

బహుమతి ప్రదానం

నాయిబ్రాహ్మణులు ఎంతో వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా, ఆర్థికంగా, చదువులో కూడా రాణించాలని నాయి బ్రాహ్మణసేవా సంఘం నాయకులు సత్యనారాయణ, సత్యన్న, వెంకటేశ్ అన్నారు. మండల 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఇందు అనే విద్యార్థినికి 10తులాల వెండిని అందజేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వీరేంద్ర, ఎర్రిస్వామి, సోము, నాగభూషణం, రామాంజనేయులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.


దేవనకొండలో..

ఘనంగా ఉట్టి సంబరాలు

మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని హరిజన వీధిలో ధర్మరక్ష కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం ఉట్టికొట్టే సంబరాలు జరుపుకున్నారు. గ్రామానికి చెందిన నాగరాజు ఉట్టికొట్టి ప్రతిభ చూపిన యువకులకు 3తులాల వెండిని బహూకరించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, రామాంజనేయులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

వినాయకచవితిని పురస్కరించుకొని గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని తుగ్గలి, జొన్నగిరి, పగడిరాయి తదితర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాలను ఏర్పాటు చేసి గణనాథుడిని నెలకొల్పారు. భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన పదార్థాలను ఉంచి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.

దేవనకొండలో..

వినాయకచవితి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో వాడవాడలా వినాయకులకు పూజలు చేశారు. మండపాల వద్ద ఆటపాటలతో హోరెత్తాయి. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

పంచాయతీ ఈవోను సస్పెండ్ చేయాలి: సీపీఐ

పత్తికొండటౌన్: పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీలో చనిపోయిన వారి పేర్ల మీద నెల నెల పింఛన్ డబ్బులను స్వాహా చేసిన ఈవో కృష్ణకుమార్‌ను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు కారన్న, సురేంద్రకుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ డిమాండ్ చేశారు. అవినీతిపై విచారణ చేపట్టాలని సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సీఆర్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. వారు మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో సుమారు 2,400మంది వితంతు, వృద్ధాప్య పెన్షన్లు ఉన్నాయన్నారు. చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించకుండా ఈవో కృష్ణకుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది కుమ్మక్కై పింఛన్ పంపిణీ అక్రమాలకు పాల్పడ్డారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రామబ్రహ్మంకు వినతి పత్రం అందించారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నెట్టికంఠయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు తిమ్మయ్య, సీపీఐ మద్దికెర మండల కార్యదర్శి హనుమప్ప, నాయకులు నాగేంద్ర, శంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయింపు

'చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

పత్తికొండ: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ సూచించారు. న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం పత్తికొండ సబ్‌జైల్‌లో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, సబ్‌జైలర్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్

తుగ్గలిలో..

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలని, దాని వల్ల నేరశాతం తగ్గుతుందని పత్తికొండ మెజిస్ట్రేట్ మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ అన్నారు. శనివారం మండలంలోని రాంపల్లి గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన, న్యాయవాదులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశాల్లో గొడవలు పడుతుంటారని, అలా చేయడం వల్ల వారు నష్టపోవడంతో పాటు వారి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అవుతాయన్నారు. ఘర్షణలకు దూరంగా ఉండలని సూచించారు. కార్యక్రమంలో తుగ్గలి ఎస్ఐ కేశవ్‌యాదవ్, న్యాయవాదులు దామోదారాచారి, బాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

పత్తికొండటౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, జాతీయ పర్యావరణ కన్వీనర్ యాంగటేశ్వరప్ప అన్నారు. శనివారం వనం-మనం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో పట్టణంలో చెట్లు నాటుద్దాం .. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగి వారు మాట్లాడుతూ మొక్కలు లేకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పచ్చదనం ఆవశ్యకతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వాజిదున్నిసాబీబీ, ఫారెస్టు ఫీల్డ్‌అసిస్టెంట్ సురేష్, హోసూరు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బ్రహ్మయ్య, పాఠశాల సిబ్బంది స్వరూపరాణి, వెంకమ్మ, రుక్మిణమ్మ, జయసుధ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల ర్యాలీ

ఆడిట్‌కు ముందే రికార్డులు పొందుపరచాలి

టీఏ, ఎఫ్ఏలకు సూచించిన ఏపీడీ రాఘవేంద్ర

తుగ్గలి: సెంట్రల్ ఆడిట్ కంటే ముందే రికార్డులను పొందుపరచాలని ఏపీడీ రాఘవేంద్ర సూచించారు. ఏపీవో కార్యాలయంలో శనివారం టీఏ, ఎఫ్ఏలతో మాట్లాడుతూ రెండేళ్ల నుంచి జరుగుతున్న పనుల వివరాలను వరుస క్రమంలో ఫైలింగ్ చేయాలని సూచించారు. రికార్డులను భద్రపరచడంలో అశ్రద్ధ వహించకూడదన్నారు. వచ్చే నెల 5వ తేదీ లోపు ఫైలింగ్ పూర్తి కావాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఏపీడీ రాఘవేంద్ర వారిని ఆదేశించారు.

కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జీడీపీకి వరద నీరు

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె ప్రాజెకుటకు వరద నీటితో పాటు ఎల్లెల్సీ నీరు కూడా వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టులో ప్రస్తుతం 0.071టీఎంసీల నీరు ఉన్నట్లు జీడీపీ అధికారులు పేర్కొం టున్నారు. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షం కారణంగా ప్రాజెక్టు 25ఎంసీ ఎఫ్టీల నీరు వచ్చి చేరినట్లు అధికారులు తెలిపారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

ఎమ్మిగనూరు టౌన్: వినాయక నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఎల్లెల్సీ కాలువ వరకు వీధి దీపాలను, కాలువ వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేశారు.

వాడవాడలా విఘ్నేశ్వరుడు

- నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి
- పట్టణ వాసులను ఆకర్షిస్తున్న వినాయక విగ్రహాలు
- తేరుబజారులో చెరుకు గడలతో..
- కొండవీటి ప్రాంతంలో రుద్రాక్ష పూలతో..

ఎమ్మిగనూరు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం విఘ్నేశ్వరునికి ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండ పాల్లో విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రతిష్ఠిం చారు. పట్టణంలోని తేరుబజారు, శివ సర్కిల్, కొండవీటి ప్రాంతం, ఎస్ఎంటీ, ఎంఎస్ నగర్, గాంధీ నగర్, మునెప్ప నగర్, రాఘవేంద్ర కాలనీ, లక్ష్మీపేట, ఎన్‌టీఆర్ కాలనీ, సోగనూరు రోడ్డు, పాత టౌన్ బ్యాంకు, జోగి కాలనీ, శివన్న నగర్, మార్కెట్ యార్డ్, శిల్పా కాలనీ, వెంకటాపురం, మిలటరీ కాలనీ, హెచ్‌బీఎస్ కాలనీ ప్రాంతాల్లో వీధివీధికి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకు న్నారు. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి వినాయ కుడిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి, మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, బీజెపీ నాయకులు వై. దేవేంద్రగౌడు, రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి కెఆర్ రాఘవరెడ్డి, మంత్రాలయం మాజీ ఎంపీపీ సీతారామిరెడ్డిలు, వైసీపీ నాయకులు వై. రుద్రగౌడ్, పురుషోత్తంరెడ్డి వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మండల పరిధిలోని టీఎస్. కూలూరు, సిరాలదొడ్డి, బోడబండ, తిమ్మా పురం, దైవందిన్నె, కందనాతి, కడివెళ్ల, బనవాసి, పరమాన్‌దొడ్డి, నవోదయ గురుకుల కళాశాలల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మానసిక వికలాంగ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయగా, శనివారం వైకాపా నాయకులు వై. రుద్రగౌడు దివ్యాంగుల విద్యార్థులకు బట్టలను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య చౌదరి, టీడీపీ నాయకులు నరసింహులు, రాందాసుగౌడ్, శివన్న, మల్లికా ర్జున, శ్రీనివాసులు, జయన్న, గణేష్, దయా సా గర్, కౌన్సిలర్లు నాగేషప్ప, హరిప్రసాద్‌రెడ్డి, రంగస్వామిగౌడ్, పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు శివసర్కిల్‌లో మహావినాయకుడు



గోనెగండ్లలో..

తేరు బజార్‌లో..

వినాయక చవితి ఉత్సవాలు వచ్చాయంటే ఎమ్మిగనూరులో కొండవీటి ప్రాంతంలోను, తేరుబజారులోను ఏర్పాటు చేసిన విగ్రహాల ను ప్రజలను ఆకర్షించాయి. ఈ ఏడాది కూడా నిర్వాహాకులు తెలుగు రాముడు ఆధ్వర్యంలో రుద్రాక్షల పూలతో ప్రత్యేకంగా రూపొందిం చడంతో పట్టణవాసులను, భక్తులను ఆకర్షి స్తోంది. తేరుబ జార్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం సైతం చూపర్లను ఇట్టే ఆకర్షిస్తోంది. కర్ణాటకలోని బీజాపూర్‌కు చెందిన కళాకా రుడు కెంబావి సహకారంతో విగ్రహాన్ని చెరుకు గడలతో రూపొందించారు.

గోనెగండ్లలో..

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆంజనేయ స్వామి దేవాలయం, రజక వీధిలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి చవితి ప్రారంభించారు. కిందిగేరిలో ఏర్పాటు చేసిన వినాయకునికి గోనెగండ్ల ఎస్ఐ కృష్ణమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని బీసీ కాలనీలో, చేనేత వీధి, సురవళ్ల వంక, శ్రీ కృష్ణదేవా లయం, లక్ష్మీపేటతో పాటు, హెచ్ కైరవాడి, కులుమాల, వేమగోడు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నందవరంలో..

నాగలదిన్నె, ముగతి, పూలచింత, కనకవీడు, టి. సోమలగూడూరు, రాయచోటి, గురుజాల, ఇబ్రహీంపురం కొట్టాల, నదికైరవాడి, హాలహర్వి, తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయ్ మాధవరావు, వైఎస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి, టీబీ డ్యామ్ డైరెక్టరు గడ్డం నారా యణ రెడ్డి, ముగతి సోమశంకర్ రెడ్డి, వీరుపాక్ష రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్లు వెంకటరా మిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు సోమలగూ డూరు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రాముడు, మండల టీడీపీ కన్వీనర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

కాలువ నిండా పిచ్చిమొక్కలు

- ఎల్లెల్సీ నీరు తెచ్చే ఉప కాలువ దుస్థితి..
- మురుగు కాలువను తలపిస్తున్న వైనం..

గోనెగండ్ల: తుంగభద్ర దిగువ కాలువను ఆధునికీ కరించి దిగువ ఆయకట్టుకు సాగునీరందించాలన్న ప్రభుత్వ లక్ష్యం సఫలం కావడంలేదు. గోనెగండ్ల సెక్షన్ పరిధిలోని ఎల్లెల్సీ కాలువ ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. కాలువను ఎప్పటికప్పుడు పరీక్షించి మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గంజహళ్లి, గోనెగండ్ల, కైరవాడి, వేముగోడు గ్రామాల్లో ఎల్లెల్సీ కాలువ, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి కాలువ గట్లు శిథిలావస్థకు చేరాయి. చివరకు ఆదో చిన్న మురికి కాలువలా కనిపిస్తుంది.



పిచ్చిమొక్కలకు నిలయంగా మారిన వేముగోడు కాలువ

ఈ ఖరీఫ్ సీజన్‌లో

గోనెగండ్ల సెక్షన్ పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో డీపీ86 కింద 303 ఎకరాలు, పీడీ కింద 1067, ఎంఎల్ఎస్పీ కింద 1382 ఎకరాల సాగు కావాల్సి ఉంది. కాలువలో పిచ్చిమొక్కలు పెరగడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందడంలేదు. ఈ ఏడాది డ్యామ్‌లో నీరులేని కారణంగా కేవలం తాగునీటికి మాత్రమే విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

రబీ సీజన్‌లో

రబీసీజన్‌లో ప్రతి ఏడాది డీపీ86 కింద 824 ఎకరాలు, పీడీ కింద 2715 ఎకరాలు, ఎంఎల్ ఎస్పీ కింద 3998 ఎకరాలు సాగు కావాల్సి ఉంది. పూడిక పేరుకుపోవడం కారణంగా చివరి ఆయకట్టు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

ప్రభుత్వం కాలువల మరమ్మతుల పేరుతో కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్లు, నాయకుల స్వార్థంతో రైతులకు ఇబ్బందులు తపటం లేదు. గాజులదిన్నె, వేముగోడు, కోడుమూరు ప్రాంతాల్లోని ఎల్లెల్సీ కాలువ పిచ్చిమొక్కలతో నిండిపోయి శిథిలావస్థకు చేరింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.


నీటి పారుదల తగ్గిపోతోంది



ఎల్లెల్సీ ఉప కాలువలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు, గలుగు పెరగడంతో నీటి సామర్థ్యం రోజు రోజుకూ తగ్గిపోతోంది. అధికారులు మరమ్మతులు చేయించాలి

- రవి ప్రకాష్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు

చివరి ఆయకట్టుకు ఇబ్బంది..



పదేళ్లుగా ఎల్లెల్సీ కాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరందడం లేదు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదు.

- ఉరుకుందురెడ్డి, రైతు వేముగోడు

పనులు చేపడుతాం

గాజులదిన్నె, కైరవాడి, వేముగోడు గ్రామాలకు వెళ్లే ఎల్లెల్సీ కాలువ మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 1.70లక్షలు విడుదల చేసింది, త్వరలోనే పనులు చేపడతాం.

- కౌలుట్లయ్య, ఎల్లెల్సీ ఏఈ గోనెగండ్ల

టీఎస్ కూలూరులో వనం.. మనం



మొక్కలను నాటుతున్న దృశ్యం

ఎమ్మిగనూరు: మండలంలోని టీఎస్ కూలూరులో శనివారం వనం-మనం కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ సత్యన్న ఆధ్వర్యంలో విద్యార్థులు, ఫారెస్టు అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, టీఏ నరసింహులు, హెచ్ఎం పాల్గొన్నారు.

జింక అప్పగింత..

గోనెగండ్ల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఐరన్‌బండ గ్రామానికి చెందిన రైతులు జింకను ఎస్ఐ దేవేంద్రకుమార్‌కు అప్పగించారు. ఎస్ఐ కృష్ణమూర్తి జింకను ఫారెస్టు అధికారులకు అప్పగించారు.

యువకుల రక్తదానం

ఎమ్మిగనూరు: పట్టణంలోని మాచాని సోమప్ప నగర్‌లో శనివారం యువకులు రక్తదానం చేశారు. వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. పురుషోత్తం, పట్ట, శివ, ఆంజి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

జీడీపీకి వరద నీరు

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె ప్రాజెకుటకు వరద నీటితో పాటు ఎల్లెల్సీ నీరు కూడా వచ్చి చేరుతుంది. దీంతో ప్రాజెక్టులో ప్రస్తుతం 0.071టీఎంసీల నీరు ఉన్నట్లు జీడీపీ అధికారులు పేర్కొం టున్నారు. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షం కారణంగా ప్రాజెక్టు 25ఎంసీ ఎఫ్‌టీల నీరు వచ్చి చేరినట్లు అధికారులు తెలిపారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

ఎమ్మిగనూరు టౌన్: వినాయక నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఎల్లెల్సీ కాలువ వరకు వీధి దీపాలను, కాలువ వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేశారు.

వాడవాడలా విఘ్నేశ్వరుడు

- నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి
- పట్టణ వాసులను ఆకర్షిస్తున్న వినాయక విగ్రహాలు
- తేరుబజారులో చెరుకు గడలతో..
- కొండవీటి ప్రాంతంలో రుద్రాక్ష పూలతో..

ఎమ్మిగనూరు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం విఘ్నేశ్వరునికి ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని తేరుబజారు, శివ సర్కిల్, కొండవీటి ప్రాంతం, ఎస్ఎంటీ, ఎంఎస్ నగర్, గాంధీ నగర్, మునెప్ప నగర్, రాఘవేంద్ర కాలనీ, లక్ష్మిపేట, ఎన్‌టీఆర్ కాలనీ, సోగనూరు రోడ్డు, పాత టౌన్ బ్యాంకు, జోగి కాలనీ, శివన్న నగర్, మార్కెట్ యార్డ్, శిల్పా కాలనీ, వెంకటాపురం, మిలటరీ కాలనీ, హెచ్‌బీఎస్ కాలనీ ప్రాంతాల్లో వీధివీధికి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి, మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, బీజెపీ నాయకులు వై. దేవేంద్రగౌడు, రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి కెఆర్ రాఘవరెడ్డి, మంత్రాలయం మాజీ ఎంపీపీ సీతారామిరెడ్డిలు, వైసీపీ నాయకులు వై. రుద్రగౌడ్, పురుషోత్తంరెడ్డి వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మండల పరిధిలోని టీఎస్. కూలూరు, సిరాలదొడ్డి, బోడబండ, తిమ్మాపురం, దైవందిన్నె, కందనాతి, కడివెళ్ల, బనవాసి, పరమాన్‌దొడ్డి, నవోదయ గురుకుల కళాశాలల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మానసిక వికలాంగ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయగా, శనివారం వైకాపా నాయకులు వై. రుద్రగౌడు దివ్యాంగుల విద్యార్థులకు బట్టలను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య చౌదరి, టీడీపీ నాయకులు నరసింహులు, రాందాసుగౌడ్, శివన్న, మల్లికార్జున, శ్రీనివాసులు, జయన్న, గణేష్, దయాసా గర్, కౌన్సిలర్లు నాగేషప్ప, హరిప్రసాద్‌రెడ్డి, రంగస్వామిగౌడ్, పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు శివసర్కిల్‌లో మహావినాయకుడు



గోనెగండ్లలో..

తేరు బజార్‌లో..

వినాయక చవితి ఉత్సవాలు వచ్చాయంటే ఎమ్మిగనూరులో కొండవీటి ప్రాంతంలోను, తేరుబజారులోను ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రజలను ఆకర్షించాయి. ఈ ఏడాది కూడా నిర్వాహకులు తెలుగు రాముడు ఆధ్వర్యంలో రుద్రాక్షల పూలతో ప్రత్యేకంగా రూపొందించడంతో పట్టణవాసులను, భక్తులను ఆకర్షిస్తోంది. తేరుబ జార్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం సైతం చూపర్లను ఇట్టే ఆకర్షిస్తోంది. కర్ణాటకలోని బీజాపూర్‌కు చెందిన కళాకారుడు కెంబావి సహకారంతో విగ్రహాన్ని చెరుకు గడలతో రూపొందించారు.

గోనెగండ్లలో..

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆంజనేయ స్వామి దేవాలయం, రజక వీధిలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి చవితి ప్రారంభించారు. కిందిగేరిలో ఏర్పాటు చేసిన వినాయకునికి గోనెగండ్ల ఎస్ఐ కృష్ణమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని బీసీ కాలనీలో, చేనేత వీధి, సురవళ్ల వంక, శ్రీ కృష్ణదేవాలయం, లక్ష్మిపేటతో పాటు, హెచ్ కైరవాడి, కులుమాల, వేమగోడు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నందవరంలో..

నాగలదిన్నె, ముగతి, పూలచింత, కనకవీడు, టి. సోమలగూడూరు, రాయచోటి, గురుజాల, ఇబ్రహీంపురం కొట్టాల, నదికైరవాడి, హాలహార్వి, తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి దేశాయ్ మాధవరావు, వైఎస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి, టీబీ డ్యామ్ డైరెక్టరు గడ్డం నారాయణ రెడ్డి, ముగతి సోమశంకర్ రెడ్డి, వీరుపాక్ష రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్లు వెంకటరామిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రాముడు, మండల టీడీపీ కన్వీనర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

కాలువ నిండా పిచ్చిమొక్కలు

- ఎల్లెల్సీ నీరు తెచ్చే ఉప కాలువ దుస్థితి..
- మురుగు కాలువను తలపిస్తున్న వైనం..

గోనెగండ్ల: తుంగభద్ర దిగువ కాలువను ఆధునికీకరించి దిగువ ఆయకట్టుకు సాగునీరందించాలన్న ప్రభుత్వ లక్ష్యం సఫలం కావడంలేదు. గోనెగండ్ల సెక్షన్ పరిధిలోని ఎల్లెల్సీ కాలువ ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. కాలువను ఎప్పటికప్పుడు పరీక్షించి మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గంజహళ్లి, గోనెగండ్ల, కైరవాడి, వేముగోడు గ్రామాల్లో ఎల్లెల్సీ కాలువ, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి కాలువ గట్లు శిథిలావస్థకు చేరాయి. చివరకు ఆదో చిన్న మురికి కాలువలా కనిపిస్తుంది.



పిచ్చిమొక్కలకు నిలయంగా మారిన వేముగోడు కాలువ

ఈ ఖరీఫ్ సీజన్‌లో

గోనెగండ్ల సెక్షన్ పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో డీపీ86 కింద 303 ఎకరాలు, పీడీ కింద 1067, ఎంఎల్ఎస్పీ కింద 1382 ఎకరాల సాగు కావాల్సి ఉంది. కాలువలో పిచ్చిమొక్కలు పెరగడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందడంలేదు. ఈ ఏడాది డ్యామ్‌లో నీరులేని కారణంగా కేవలం తాగునీటికి మాత్రమే విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

రబీ సీజన్‌లో

రబీసీజన్‌లో ప్రతి ఏడాది డీపీ86 కింద 824 ఎకరాలు, పీడీ కింద 2715 ఎకరాలు, ఎంఎల్ ఎస్పీ కింద 3998 ఎకరాలు సాగు కావాల్సి ఉంది. పూడిక పేరుకుపోవడం కారణంగా చివరి ఆయకట్టు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.

ప్రభుత్వం కాలువల మరమ్మతుల పేరుతో కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్లు, నాయకుల స్వార్థంతో రైతులకు ఇబ్బందులు తపటం లేదు. గాజులదిన్నె, వేముగోడు, కోడుమూరు ప్రాంతాల్లోని ఎల్లెల్సీ కాలువ పిచ్చిమొక్కలతో నిండిపోయి శిథిలావస్థకు చేరింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.


నీటి పారుదల తగ్గిపోతోంది



ఎల్లెల్సీ ఉప కాలువలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు, గలుగు పెరగడంతో నీటి సామర్థ్యం రోజు రోజుకూ తగ్గిపోతోంది. అధికారులు మరమ్మతులు చేయించాలి

- రవి ప్రకాష్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు

చివరి ఆయకట్టుకు ఇబ్బంది..



పదేళ్లుగా ఎల్లెల్సీ కాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరందడం లేదు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదు.

- ఉరుకుందురెడ్డి, రైతు వేముగోడు

పనులు చేపడుతాం

గాజులదిన్నె, కైరవాడి, వేముగోడు గ్రామాలకు వెళ్లే ఎల్లెల్సీ కాలువ మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ. 1.70లక్షలు విడుదల చేసింది, త్వరలోనే పనులు చేపడతాం.

- కౌలుట్లయ్య, ఎల్లెల్సీ ఏఈ గోనెగండ్ల

టీఎస్ కూలూరులో వనం.. మనం



మొక్కలను నాటుతున్న దృశ్యం

ఎమ్మిగనూరు: మండలంలోని టీఎస్ కూలూరులో శనివారం వనం-మనం కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ సత్యన్న ఆధ్వర్యంలో విద్యార్థులు, ఫారెస్టు అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, టీఏ నరసింహులు, హెచ్‌ఎం పాల్గొన్నారు.

జింక అప్పగింత..

గోనెగండ్ల: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఐరన్‌బండ గ్రామానికి చెందిన రైతులు జింకను ఎస్ఐ దేవేంద్రకుమార్‌కు అప్పగించారు. ఎస్ఐ కృష్ణమూర్తి జింకను ఫారెస్టు అధికారులకు అప్పగించారు.

యువకుల రక్తదానం

ఎమ్మిగనూరు: పట్టణంలోని మాచాని సోమప్ప నగర్‌లో శనివారం యువకులు రక్తదానం చేశారు. వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. పురుషోత్తం, పట్ట, శివ, ఆంజి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు